సూర్య 18 వ వసంతంలోకి ...
www.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శనివారం | 26 అక్టోబర్ 2024 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 5

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, ఆశ్వీయుజ మాసం నవమి ఉ.6.20, ఆశ్లేష మ.1.18 వర్జ్యం రా.2.08 నుంచి 3.51 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.7.30 వరకు

## మోడీ నిర్ణయాలు

# అమోఘం

### కెనడాస్ వారెన్ బఫెట్ ప్రేమ్ వాట్సా ప్రశంసలు

- భారత్ లో 7 బిలియన్ల డాలర్ల పెట్టుబడి కలిగి ఉన్న వాట్సా
- పెట్టుబడులను రెట్టింపు చేయడానికి సిద్ధంగా ఉన్నా
- ఫెయిర్‌ఫాక్స్ ఫైనాన్షియల్ హెూల్డింగ్స్ సీఈవో ప్రేమ్ వాట్సా ప్రకటన



6 లో

వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతదేశ ఆర్థిక వ్యవస్థపై ప్రపంచ పెట్టుబడిదారులకు విశ్వాసం పెరుగుతోంది. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీసుకుంటున్న చర్యలపై ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామికవేత్తలు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. ఈ క్రమంలోనే కెనడాస్ వారెన్ బఫెట్‌గా పేరు తెచ్చుకున్న, ఫెయిర్‌ఫాక్స్ ఫైనాన్షియల్ హోల్డింగ్స్ సీఈఓ ప్రేమ్ వాట్సా ప్రధాని మోడీని అభినందించారు. భారతదేశం రెండంకెల ఆర్థిక వృద్ధిని సాధించగల సామర్థ్యంపై తన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

## నేటి నుంచే టీడీపీ

# సభ్యత్వం నమోదు

- రూ.100 సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు రూ.5 లక్షల బీమా
- నామినేటెడ్ పదవుల భర్తీపై ఆ పార్టీ అధినేత సమీక్ష
- కష్టపడ్డ వారికే పదవులు కచ్చితంగా ఇస్తామని వెల్లడి
- ఎమ్మెల్సీ ఎన్నికలపై టీడీపీ ముఖ్య నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- 2029లోనూ గెలుపే లక్ష్యంగా పనిచేయండి



2 లో

ఏపీలో అధికార పార్టీ సందడి చేస్తోంది. ఈ మేరకు గత అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం సభ్యత్వం నమోదుపై దృష్టి సారించింది. ఈ క్రమంలోనే పార్టీ బలోపేతం, నామినేటెడ్ పదవుల భర్తీపై ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉండవల్లి నివాసంలో జరిగిన భేటీలో కీలకమైన చర్చలు చేశారు.

## కశ్మీర్‌లో ఉగ్రవాదదాడులపై కేంద్రం జవాబు చెప్పాలి



6 లో

- శాంతి భద్రతలను నెలకొల్పడంలో ఎన్డీఏ ప్రభుత్వం విఫలం
- ప్రజలు ప్రమాదపు నీడలో జీవిస్తున్నారు
- పిరికిపందల దాడిలో జవాన్ల వీరమరణం బాధాకరం
- ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

## నష్టాల్లో స్టాక్

# మార్కెట్‌లు



5 లో

- అమ్మకాల ఒత్తిడితో నష్టాలతో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ
- నష్టపోయిన టాటా మోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు
- లాభాల బాటలో ఐటీసీ, యాక్సిస్ బ్యాంక్

## ఢిల్లీలో మార్నింగ్ వాక్

# మానేశాం



6 లో

- సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్
- కేంద్రంతో పాటు పంజాబ్, హర్యానా సర్కార్‌లకు సుప్రీంకోర్టు నోటీసులు
- కాలుష్య నియంత్రణ మండలికి అక్షింతలు

## ఏటా రూ.2,684.75

# కోట్ల భారం

- 48 గంటల్లోనే లబ్దిదారుల ఖాతాలోకి నేరుగా రాయితీ సొమ్ము
- మార్చి 31 , జూలై 31, నవంబరు 30 లోపు - మూడు దఫాల్లో
- ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నం.1967
- రాష్ట్ర ఆహారమరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



7 లో

రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ఈ దీపావళి నుండే మూడు ఉచిత గ్యాస్ సిలిండ్లను పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని, సంబందిత మార్గదర్శకాలను, విధి విధానాలను నిర్దేశిస్తూ నేడే ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేస్తున్నట్లు రాష్ట్ర ఆహార మరియు పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## వైఎస్ ఆస్తులకు జగన్

# గార్డియన్ మాత్రమే


- వైఎస్ బతికి ఉన్నంత వరకు ఏ ఆస్తి పంపకం జరగలేదు
- న్యాయంగా రావాల్సిన వాటాలేవీ ఇంత వరకు నాకు రాలేదు
- కంపెనీల్లో వచ్చిన డివిడెంట్ రూ.200 కోట్లు ఇచ్చారేకాని నాపై ప్రేమతో ఇవ్వలేదు
- అమ్మ కూడా జగన్ తీరును వ్యతిరేకించారు
- అమ్మను కూడా అనేక రీతిల్లో అవమానించాడు
- దివంగత వైఎస్ అభిమానులకు షర్మిల బహిరంగ లేఖ



7 లో

ఏపీలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ తన చెల్లి వైఎస్ షర్మిల, తల్లి వైఎస్ విజయమ్మపై జాతీయ కంపెనీల లా ట్రైబ్యునల్ ను ఆశ్రయించిన తర్వాత చోటు చేసుకుంటున్న పరిణామాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. ఇప్పటికే షర్మిల, విజయమ్మపై పిటిషన్ దాఖలు చేసిన జగన్.. అదే సమయంలో తన సాక్షి మీడియా ద్వారా ప్రసారం చేస్తున్న కథనాలు చర్చనీయాంశంగా మారాయి. వీటిపై ఇవాళ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల స్పందిస్తూ దివంగత వైఎస్ అభిమానులకు బహిరంగ లేఖ రాశారు. "ప్రేమతో రూ 200 కోట్లు ఇచ్చాను, నీకు కృతజ్ఞత లేదు - షర్మిలకు జగన్ లేఖ..!!" నాన్న మాటల్లో షర్మిల-వాళ్లందరికీ తెలుసు తల్లి విజయమ్మ, తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గురించి ఓ పుస్తకం రాశారని, అందులో తండ్రి గురించి ప్రత్యేకంగా ఒక మాట రాశారని షర్మిల తెలిపారు.

## అంతా ఇంతే!



ఫోన్ ఇవ్వకండీ అంటే విన్నారు కాదు






# హీరో అల్లు అర్జున్‌కు తాత్కాలిక ఊరట

అమరావతి : ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసులో సినీ నటుడు అల్లు అర్జున్‌కి ఏపీ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించారని నంద్యాల పోలీసులు నమోదు చేసిన కేసు కొట్టేయాలని అల్లు అర్జున్, వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి వేసిన వ్యాజ్యంపై హైకోర్టు విచారణ జరిపింది. ఆ ఎఫ్ఐఆర్ఆ ధారంగా నవంబర్ 6 వరకూ తదుపరి చర్యలన్నీ నిలువుదల చేస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది. నవంబర్ 6న తగిన ఉత్తర్వులిస్తామని హైకోర్టు వెల్లడించింది. ఏపీ హైకోర్టులో సినీనటుడు అల్లు అర్జున్ పిటిషన్ దాఖలు చేశారు. ఎన్నికల సమయంలో నంద్యాలలో తనపై నమోదైన కేసును క్వాష్ చేయాలని పిటిషన్లో ఆయన కోరారు. సెక్షన్ 144, పోలీస్ యాక్ట్ 30 అమల్లో ఉండగా అనుమతి లేకుండా జనసమీకరణ చేపట్టారంటూ అల్లు అర్జున్పై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో అల్లు అర్జున్ హైకోర్టును ఆశ్రయించారు. అసలేం జరిగిదంటే : మే 11న అల్లు అర్జున్ నంద్యాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్రెడ్డి మద్దతుగా నంద్యాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎలాంటి అనుమతులూ తీసుకోకుండా భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో సెక్షన్ 30, 144 అమల్లో ఉన్నప్పటికీ వేల మందితో ర్యాలీ నిర్వహించడం పెను దుమారాన్నే రేపింది. దీనిపై కొందరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నంద్యాల టూటౌన్ పోలీసులు అల్లు అర్జున్ సహా శిల్పా రవిపై కేసు నమోదు చేశారు.

# నేటి నుంచే టీడీపీ సభ్యత్వం నమోదు

**● రూ.100 సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు రూ.5 లక్షల బీమా ● నామినేటెడ్ పదవుల భర్తీపై ఆ పార్టీ అధినేత సమీక్ష ● కష్టపడ్డ వారికే పదవులు కచ్చితంగా ఇస్తామని వెల్లడి ● ఎమ్మెల్సీ ఎన్నికలపై టీడీపీ ముఖ్య నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ ● పాల్గొన్న టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యనేతలు ● 2029లోనూ గెలుపే లక్ష్యంగా పనిచేయండి**

అమరావతి : : ఏపీలో అధికార పార్టీ సందడి చేస్తోంది. ఈ మేరకు గత అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం సభ్యత్వం నమోదుపై దృష్టి సారించింది. ఈ క్రమంలోనే పార్టీ బలోపేతం, నామినేటెడ్ పదవుల భర్తీపై ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉండవల్లి నివాసంలో జరిగిన భేటీలో కీలకమైన చర్చలు చేశారు. ఇందులో భాగంగానే రేపటి నుంచి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు.

రూ.100 రూపాయలతో పార్టీ సభ్యత్వం తీసుకుంటే, రూ. 5 లక్షల మేర బీమా సౌకర్యాన్ని వర్తింపజేయనున్నట్లు తెలుగుదేశం పార్టీ ప్రకటించింది. శనివారం పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని స్వయంగా సీఎం ప్రారంభించనున్నారు.

మరోవైపు ప్రభుత్వంలో కీలకమైన నామినేటెడ్ పదవుల భర్తీపైనా చర్చించారు. రెండో దఫా పదవుల కేటాయింపుల కోసం ఇవాళ ఉదయం నుంచి చంద్రబాబు తుది కసరత్తులను పూర్తి చేశారు. వీలైనంత త్వరగానే రెండో జాబితాను ప్రకటించేందుకు కృషి చేస్తున్నట్లు సమాచారం. తొలి జాబితాలో 21 నామినేటెడ్ పదవులకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. ఈసారి రెట్టింపు సంఖ్యతో జాబితాను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా కూటమి పార్టీలని మిగతా పార్టీలతోనూ చంద్రబాబు సంప్రదింపులు జరుపుతున్నారట. ప్రతిపక్షంలో ఉండగా, పార్టీల కోసం కష్టపడ్డ వారికే పదవులు అనే విధానాన్ని అమలు చేయనున్నారట. ఇందుకోసమే వివిధ మార్గాల ద్వారా పార్టీ నేతలపై వచ్చిన సమాచారాన్ని అధిష్టానం విశ్లేషిస్తోందట. దీంతో విస్తృత కసరత్తులు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

అందరూ కలిసి కట్టుగా పనిచేస్తూ ఆంధ్రప్రదేశ్లో ఎన్డీయే గెలుపును శాశ్వతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతలకు దిశానిర్దేశం చేశారు. 2029లోనూ మళ్లీ ఎన్డీయే గెలుపే లక్ష్యంగా ఇప్పటి నుంచే పని చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలబెట్టాలని సూచించారు. ప్రతి పట్టభద్రుడూ ఓటు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పట్టభద్రుల ఓట్ల నమోదుకు వచ్చే నెల 6వ తేదీ చివరి రోజైనందున, ఆ లోపు ఓటర్ల నమోదును పూర్తి చేయాలని నేతలను ఆదేశించారు. రాష్ట్రాభివృద్ధి కోసం రేయింబవళ్లు కష్టపడి పని చేస్తున్న అంశాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జనసేన, బీజేపీల సమన్వయంతో: ఉమ్మడి తూర్పు గోదావరి-పశ్చిమ గోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యనేతలతో తెలుగుదేశం అధినేత, సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వంలో ఉండి పనులు చేయడం ఎంత ముఖ్యమో, ఆ పనుల సమాచారాన్ని ప్రజలకు చేరవేయడం కూడా అంతే ముఖ్యమని వెల్లడించారు. ఎన్డీయే అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జనసేన, బీజేపీలతో సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు.




తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి పట్టభద్రుల ఎన్నికల అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖర్, గుంటూరు - కృష్ణా జిల్లాల అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ను ఎన్డీయే తరఫున ఇప్పటికే ప్రకటించామని గుర్తు చేశారు. పాలసీలు, పథకాలపై చర్చ జరగాలి: ప్రతి నియోజకవర్గంలో మూడు పార్టీల నేతలతో కో ఆర్డినేషన్ మీటింగ్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మూడు పార్టీలు కలిసి పని చేయడం వల్ల మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో 93 శాతం సీట్లు సాధించామని స్పష్టం చేశారు. కేంద్ర కేబినెట్ అమరావతి రైల్వే లైనుకు ఆమోదం తెలిపిందని గుర్తు చేశారు. 4 వేల 300 కోట్లతో గ్రామాల్లో అభివృద్ధి పనులను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రారంభించారన్నారు. నాలుగు నెలల్లో అమలు చేసిన పథకాలు, తీసుకున్న నిర్ణయాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రజల కోసం తీసుకొచ్చిన పాలసీలు, పథకాలపై చర్చ జరగాలన్నారు.

# పెట్టుబడులకు గమ్యస్థానంగా ఏపీ

**● రాష్ట్రానికి బ్రాండ్ ఇమేజ్‌గా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ● ఆయన రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవ్వడంతో రాష్ట్రంలో ఆస్తుల విలువలు గణనీయంగా పెరిగాయి ● రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించేలా 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో ఆరు నూతన పాలసీలు ● అవకాశం లేకుండా 2029 కల్లా పేదలందరికీ శాశ్వత గృహాలు ● రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి**




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు బ్రాండ్ ఇమేజ్ తో పెట్టుబడులకు గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ మారిందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పేర్కొన్నారు. దాదాపు రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించేలా 20 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశలు కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఆరు నూతన పాలసీల నేపథ్యంలో దేశ, విదేశాలకు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్తలు అంతా ఆంధ్రప్రదేశ్ వైపుకు చూస్తున్నారన్నారు. పరిశ్రమలు, ఎం.ఎస్.ఎం.ఇ. వుడ్, గ్రీన్ ఎనర్జీ, ప్రైవేటు పార్కులు, ఎలక్ట్రానిక్స్ కు సంబందించిన ఆరు నూతన పాలసీలను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించడం జరిగిందన్నారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నాల్గో బ్లాక్ లోని ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో గాడితప్పిపోయిన వ్యవస్థలు అన్నింటినీ ట్రాక్ లో పెడుతూ రాష్ట్రాన్ని అభివృద్దిపదంలో పరుగులు పెట్టించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అహరహం కృషి చేస్తున్నారన్నారు.

ఎంతో దూర దృష్టి ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏపీ అంటే ఎ-అమరావతి, పి-పోలవరం అనే బ్రాండ్తో రాష్ట్రాన్ని అభివృద్ది పథంలో నడువుతున్నారన్నారు. శ్రీ నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన వెంటనే పోలవరానికి కేంద్ర నిధులను ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరు చేయించడంలో ఘన విజయాన్ని సాదించారన్నారు. వచ్చే రెండుమూడేళ్లలో ఈ ప్రాజక్టు పూర్తి అవుతుందనే గట్టి విశ్వాసాన్ని రాష్ట్ర ప్రజల్లో ముఖ్యమంత్రి కల్పించారన్నారు. రాష్ట్ర రాజధాని అయిన అమరావతి ఇప్పటి వరకూ ఒక మిథ్యగా ఉండేదని, అయితే రాష్ట్ర ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అమరావతి అభివృద్ధి పనులు ఎంతో నూతనోత్సాహంతో వేగవంతంగా ముందుకు వెళుతున్నాయన్నారు. రానున్న రెండు మూడేళ్లలో రాష్ట్ర రాజధాని అమరావతి అంతర్జాతీయ ప్రమాణాలతో గొప్ప కేపిటల్ సిటీగా మారుతుందనే భరోసాని, విశ్వాసాన్ని రాష్ట్ర ప్రజల్లో ముఖ్యమంత్రి కల్పించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో రైల్వే, జాతియ రహదారుల అభివృద్ధికై కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు మంజూరు అవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో రైల్వే ప్రాజక్టుల అభివృద్ధికై రూ.9,138 కోట్లు, జాతీయ రహదారుల అభివృద్ధికై రూ.6,280 కోట్లను కేంద్ర రాష్ట్రానికి మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో చేపట్టిన అమరావతి, పోలవరం, రైల్వే, జాతీయ రహదారుల అభివృద్ధి పనుల ఫలితంగా సామాజిక ఆర్థికాభివృద్ధి ఎంతో గొప్పగా జరిగి భవిష్యత్తు ఎంతో ఉజ్వలంగా ఉంటుందనే ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు.

**2029 కల్లా నిరుపేదలు అందరికీ శాశ్వత గృహాలు.**

రాష్ట్రంలో ఏ ఒక్క నిరుపేద కూడా నాకు ఇల్లు లేదనే మాట అనే అవకాశం లేకుండా 2029 కల్లా రాష్ట్రంలోని నిరుపేదలు అందరికీ శాశ్వత గృహాలు నిర్మించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. వారి ఆదేశాలకు అనుగుణంగా గృహ నిర్మాణ కార్యక్రమాలను రాష్ట్రంలో పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-2 మార్గదర్శకాలకు అనుగుణంగా 2025 నుండి 2029 మధ్య కాలంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున శాశ్వత గృహాలను నిర్మించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. పిఎంఏవై-2 క్రింద లబ్దిదారులకు మరింత మేలు కలిగే విధంగా యూనిట్ కాస్టును పెంచాలని, లబ్దిదారులకు ఎటు వంటి గ్యారెంటీ లేకుండా మంజూరు చేసిన గృహాన్నే సెక్యూరిటీగా పెట్టుకుని ఋణాలు బ్యాంకులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్రాన్ని కోరడం జరిగిందన్నారు.

ఒక వైపు అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టడంతో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు కూడా పెద్ద పీటవేస్తూ తమ ప్రభుత్వం ముందుకు వెళుతున్నదన్నారు. సామాజిక భద్రతా పింఛన్లను రూ.3 వేల నుండి 4 వేలకు పెంచడం, ఈ నెల 31 నుండి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ప్రారంభించడం, గత ప్రభుత్వం రైతులకు ఎగ్గొట్టిన ధాన్యం బకాయిలను చెల్లించడం తదితర సంక్షేమ కార్యక్రమాలను తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

అయితే వ్యక్తి గత కక్షలతో చెదురు మదురుగా రాష్ట్రంలో జరిగే దురదృష్ట సంఘటనలను ప్రభుత్వానికి ఆపాదిస్తూ ప్రభుత్వం పై బురద చల్లే విధంగా గత ముఖ్యమంత్రి ప్రయత్నించడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఎటు వంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో లక్షల ఎకరాల వ్యవసాయ, పట్టణ భూములు ఉన్నాయని, గత ప్రభుత్వ హయాంలో వాటి విలువ ఎంతో దిగజారి ఎన్నో లక్షల కోట్లను ప్రజలు నష్టపోయారన్నారు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి దూర దృష్టి కారణంగా మరియు ఆయనపై ఉన్న విశ్వాసం, భరోసా కారణంగా రాష్ట్రంలో ఆస్తుల విలువలు కూడా భారీ స్థాయిలో పెరిగాయన్నారు.

# జగన్ పాలనలో ప్రాజెక్టుల గేట్లు, షట్టర్లకు మరమ్మతులు లేవు

**● ఇరిగేషన్ శాఖను పూర్తిగా నిర్వీర్యం చేశారు ● మూలన పడిన 467 ఎత్తిపోతల పథకాలు ● మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శలు**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జగన్ పాలనలో ఇరిగేషన్ ప్రాజెక్టుల గేట్లు, షట్టర్లు , రోప్స్‌కు గ్రీజు వంటి వాటికి మరమ్మతులు మాట అటుంచి కనీసం గ్రీజు వంటి నిర్వహణ కూడా లేక ఇరిగేషన్ శాఖ నిర్వీర్యం అయిపోయిందని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శలు చేశారు. విజయవాడ ఇరిగేషన్ మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏపీ వ్యాప్తంగా ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టుల సీఈ, ఎస్ఈలతో శుక్రవారం మంత్రి నిమ్మల రామానాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి. సాయిప్రసాద్, ఈఎన్సీ ఎం. వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రాజెక్టులు , రిజర్వాయర్లు, కాలువల అత్యవసర పనుల నిర్వహణకు ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేసిన రూ. 284 కోట్లతో వెంటనే పనులు చేపట్టాలని ఆదేశించారు. ఏపీవ్యాప్తంగా ప్రాజెక్టులలో అత్యవసరంగా చేపట్టాల్సిన పనులకు వెంటనే టెండర్లు పిలిచి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టుల ఆపరేషన్, నిర్వహణ కోసం ప్రతి సంవత్సరం రూ.983 కోట్లు ఖర్చు పెట్టాల్సిఉండగా, వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం రూ.275 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని అధికారులు తెలిపారు.

***ఔట్ సోర్సింగ్ విధానంలో సిబ్బంది :***

ఈ ఏడాదికి అవసరమైన రూ. 983 కోట్లు ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు అంగీకారం తెలిపారని అన్నారు. పంట కాలువలు, డ్రైన్లు, రిజర్వాయర్ల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని అవుట్ సోర్సింగ్ మేనేజ్‌మెంట్ పద్ధతిన తీసుకోవాలని సీఎం సూచించారని అన్నారు. జగన్ ప్రభుత్వ అసమర్థ విధానాలు, నిర్వహణా లోపాల కారణంగా, ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పరిధిలోని మొత్తం 467 లిఫ్ట్ స్కీంలు మూలన పడ్డాయని, ఈ కారణంగా 2.90 లక్షల ఎకరాల సాగు తగ్గిందని అధికారులు వివరించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రంలో మొత్తం లిఫ్ట్




ఇరిగేషన్ కింద ఉన్న 8.11 లక్షల ఎకరాల సాగుకు అవసరమైన 1047 ఎత్తిపోతల పథకాల నిర్వహణ, రిపేర్ల కోసం పదేళ్లకు యాన్యుటీ పద్ధతిన ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు సూచించారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

# నేటి నుండి అధ్యాత్మిక యాత్రకు శ్రీకారం

**● పర్యాటకులకు శుభవార్త ● టిక్కెట్ ధర పెద్దలకు రూ.1000, పిల్లలకు రూ.800 ● 18 మంది సీటింగ్ తో బస్**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వారాంతంలో ప్రముఖ అధ్యాత్మిక దేవాలయాలు, పంచారామ క్షేత్రాలు సందర్శించేలా ఒక రోజు టూర్ ప్యాకేజీ ఏర్పాటు చేశామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. అసెంబ్లీలో శాసనసభ్యుల సూచనల మేరకు ప్రణాళిక సిద్ధం చేశామని చెప్పారు. భక్తులకు అధ్యాత్మిక సాంత్వనను అందించేందుకు 6 పుణ్య క్షేత్రాలతో అధ్యాత్మిక యాత్రను పర్యాటకులకు అందిస్తున్నామని చెప్పారు. కోరుకొండ, అన్నవరం, పిఠాపురం, సామర్లకోట, ద్రాక్షారామం, వాడపల్లి ఆలయాలను కలుపుతూ ప్రతి శనివారం అందుబాటులో బస్సులు.. పర్యాటకుల రద్దీ, డిమాండ్ దృష్ట్యా ఆదివారం కూడా బస్సులు ఏర్పాటు చేసే యోచన ఉందని తెలిపారు. రాజమహేంద్రవరం సరస్వతీ ఘాట్ వద్ద టూరిజం శాఖకు సంబంధించిన ఇన్ఫర్మేషన్ అండ్ రిజర్వేషన్ కౌంటర్ కార్యాలయం వద్ద ఉదయం 6 గం.లకు బస్సులు ప్రారంభం.. రాత్ర 7.30 కి ప్రయాణం ముగిస్తుందని చెప్పారు. పెద్దలకు రూ.1,000, 3-10 ఏళ్ల వయస్సు గల చిన్నారులకు రూ. 800 టికెట్.. ప్రకృతి రమణీయత, అధ్యాత్మిక కలయికగా ఉన్న టూర్ ప్యాకేజీని యాత్రికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18 మంది సీటింగ్ సామర్థ్యంతో బయలుదేరే బస్సు ఆద్యంతం ప్రకృతి రమణీయత దృశ్యాల నడుమ ప్రయాణించేలా ప్రణాళిక రూపొందించామని మంత్రి దుర్గేష్ తెలిపారు. టూరిజం శాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెడుతున్న ఈ అధ్యాత్మిక యాత్ర భక్తులకు మానసికోల్లాసాన్ని కలిగించి అధ్యాత్మిక భావనను పెంచుతుందని భావిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు పర్యాటక శాఖ సన్నాహాలు చేస్తుందని వెల్లడించారు. భక్తుల కోరిక మేరకు 18 మంది సమూహంతో పర్యాటక శాఖను సంప్రదిస్తే ప్రయాణం ఏర్పాటు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. పెద్దలకు రూ.1000, 3-10 ఏళ్లలోపు చిన్నారులకు రూ.800 టూర్ ఛార్జీగా నిర్ణయించామన్నారు. ప్రకృతి



రమణీయత, అధ్యాత్మిక కలయికతో కూడిన టూర్ ప్యాకేజీని యాత్రికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కందుల దుర్గేష్ కోరారు. అధ్యాత్మిక భావంతో పాటు సాంస్కృతిక, చారిత్రాత్మిక ప్రదేశాలకు మరింత వెలుగులు అద్దడమే టూర్ ప్యాకేజీ ముఖ్యోద్దేశమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

## స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్‌ను అందుబాటులోకి తీసుకొస్తాం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కర్నూలులో రాష్ట్ర స్థాయి క్యాన్సర్ హాస్పిటల్ సేవలను త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. కర్నూల్ మెడికల్ కాలేజీ ఆవరణలోని రాష్ట్ర స్థాయి క్యాన్సర్ హాస్పిటల్‌ను జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. పలు విభాగాలు తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వైద్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ 2019 జనవరిలో సీఎం చంద్రబాబు నాయుడు స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారన్నారు. ఇప్పుడు పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు సీఎం చంద్రబాబు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర స్థాయి క్యాన్సర్ హాస్పిటల్లో అత్యున్నతమైన వైద్య సేవలు ప్రజలకు అందేలా అన్ని విధాలా చర్యలు తీసుకుంటామన్నారు. రోగులు వైద్యం కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా ఇక్కడే ఉచితంగా వైద్యం అందించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

## ఇసుకపై సీనరేజ్ ఛార్జి రద్దు



అమరావతి: ఏపీలో ఉచిత ఇసుక పాలసీ- 2024లో సీనరేజ్ ఛార్జిని మాఫీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా జీవోను విడుదల చేశారు. ఉచిత ఇసుక పాలసీపై ఈ నెల 21న జరిగిన సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. దీంతో, ఎటువంటి రుసుం చెల్లించకుండానే నిర్మాణ అవసరాలకు ఇసుకను తీసుకువెళ్లేలా ఆదేశాల్లో పేర్కొంది. నిర్మాణ రంగం వల్ల ఉపాధి ఆదాయం పెరుగుతున్నందున ఉచిత ఇసుక పూర్తిస్థాయిలో అమలుకు చర్యలు చేపట్టిన్నట్లు జీవోలో పేర్కొంది. దీనిలో భాగంగా సీనరేజ్ ఫీజు, మెరిట్ అన్ శాండ్, డీఎంఎఫ్ మాఫీకి చర్యలు చేపట్టినట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. స్థానికంగా ఇసుక లభ్యత రవాణా పెరుగుతుందని ప్రభుత్వం తెలిపింది. ఇసుక బ్లాక్ మార్కెటింగ్‌ను నివారించేలా విజిలెన్స్‌ను సైతం పటిష్టం చేయాలని నిర్ణయించింది. ఇసుక లభ్యతను పెంచేలా ప్రస్తుత ఇసుక పాలసీలో మార్పులు, చేర్పులు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఉచిత ఇసుకపై ఉన్న పన్నులు, స్వయంగా ఇసుక తవ్వకం, తరలింపు, ఇసుక లభ్యం కాని జిల్లాల్లో స్టాక్ యార్డులు ఏర్పాటు చేయాలని సూచించింది.

## యువత నైపుణ్యాలపై సీడాప్ సంస్థలో వర్క్‌షాప్




విజయవాడ, మేజర్ న్యూస్: పరిశ్రమతో రాష్ట్ర యువతను మమేకం చేసే లక్ష్యంతో వారికి శిక్షణ అందించి మెరుగైన ఉపాధితో మంచి జీవితాలను అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ఉపాధి కల్పన మరియు వ్యవస్థాపన అభివృద్ధి సంస్థ (సీడాప్ సంస్థ) కృషి చేస్తుందని సంస్థ చైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి తెలిపారు. ఎనిమిది సెక్టార్ల వారితో ఎన్టీఆర్ పరిపాలనా భవనంలోని సీడ్ యాప్ కార్యాలయంలో శుక్రవారం యువతకు శిక్షణ, ఉపాధి పై వర్క్ షావు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీడాప్ సంస్థ చైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమలకు అవసరమైన శిక్షణ, నైపుణ్యం కల్గిన యువతను అందించేందుకు సీడాప్ సన్నద్ధంగా ఉందన్నారు. ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచేందుకు ఉద్దేశించిన అత్యాధునిక ఆరు విధానాల రూపకల్పనలో సీడ్ యాప్ ఉందన్నారు.. రాష్ట్రంలో పరిశ్రమలను స్థాపించే వారికి స్కిల్డ్ యువతను అందిస్తామన్నారు. దీనివల్ల రాష్ట్రంలోని యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. ప్రస్తుతం, భవిష్యత్ లో పరిశ్రమల డిమాండ్లకు అవసరమైన వారి కోసం నైపుణ్యాభివృద్ధి కార్యకలాపాలను ప్లాన్ చేయడానికి ఇది సరైన సమయమన్నారు. సీడాప్ సీఈఓ ఎంకేవీ శ్రీనువాసులు, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డా. కె. శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ 2005 నుండి వివిధ నైపుణ్యాభివృద్ధి పథకాలను రాష్ట్రంలో అమలు చేయడంలో సీడాప్ సంస్థ విజయవంతమైన ట్రాక్ రికార్డ్‌ను కలిగి ఉందన్నారు. ప్రస్తుతం భారతదేశ ప్రభుత్వ చొరవ తో 'దీన్ దయాళ్ ఉపాధ్యాయ' అమలులో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు.

## షర్మిల లేఖకు ఘాటుగా స్పందించిన వైసీపీ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆస్తుల వ్యవహారంలో తాజాగా ఎన్సీఎల్టీలో దాఖలు చేసిన పిటిషన్ ఆ తర్వాత చోటు చేసుకుంటున్న పరిణామాలు తీవ్ర చర్చనీయాంశమవుతున్నాయి. ఇదే క్రమంలో ఆయన సోదరి వైఎస్ షర్మిల ఇవాళ అభిమానుల్ని ఉద్దేశించి ఓ లేఖ రాశారు. ఇందులో జగన్ తమకు ఆస్తులు ఇవ్వకుండా ఎలా మోసం చేస్తున్నారో, ఎలా కోర్టుకు లాగారన్న అంశాల్ని ప్రస్తావించారు. దీనిపై వైసీపీ ఘాటుగా స్పందించింది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిపై వైయస్ షర్మిల రెడ్డి చేసిన ఆరోపణల్లో ఏ లాజిక్ లేదని వైసీపీ మేధావుల ఫోరం అధ్యక్షుడు వై ఈశ్వరప్రసాద్ రెడ్డి తెలిపారు. అటాచ్‌మెంట్‌లపై హైకోర్టు ఆంక్షలు భూమికి మాత్రమే వర్తిస్తాయని, వాటాల బదిలీకి కాదని ఆమె చెప్పారని, మెజారిటీ షేర్ల బదిలీ భూమితో సహా అన్ని ఆస్తులను బదిలీ చేయడంతో సమానం అన్నారు. ఇది తెలంగాణ హైకోర్టు అటాచ్మెంట్ ఉత్తర్వులకు విరుద్ధమన్నారు. వైఎస్ ఫ్యాన్స్ కు షర్మిల లేఖ-ఆస్తుల వివాదం లోగుట్టు ఇదే-తప్పుగా అర్థం చేసుకోవద్దు..! సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలోనూ షర్మిల కంపెనీల చట్టం ప్రకారం నిర్దేశించిన విధానాలను అనుసరించకుండా మెజారిటీ షేర్లను బదిలీ చేశారని ఆరోపించారు. షేర్ బదిలీ ఫారమ్‌లలో బదిలీదారుల సంతకాలు లేవన్నారు. బదిలీ కోసం షేర్ సర్టిఫికెట్లు ఇవ్వలేదన్నారు. బదిలీదారుల సమ్మతి కూడా పొందలేదన్నారు.

***కీలుబొమ్మగా షర్మిల***

దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ఎదిరించిన వారి చేతిలో వైఎస్ షర్మిలారెడ్డి కీలుబొమ్మగా మారారని ఆయన ఆరోపించారు. 2009 సెప్టెంబరు 2న హెలికాప్టర్ ప్రమాదంలో వైఎస్ మరణాన్ని సంబరంగా చేసుకున్న వాళ్లు వారన్నారు. వైఎస్ షర్మిలకు ఆమె సోదరుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రేమ, ఆప్యాయతతో ఇవ్వాలనుకున్న ఆస్తులు దక్కకపోవచ్చుని, కానీ ఖచ్చితంగా, డాక్టర్ వైఎస్ఆర్ వ్యతిరేకులు తమ ఉద్దేశ్యానికి తగినట్లుగా జరుగుతున్న పరిణామాల పట్ల చాలా సంతోషిస్తున్నారని తెలిపారు. దురదృష్టవశాత్తు వైయస్ జగన్ మోహన్ రెడ్డిని రాజకీయంగా నాశనం చేయాలనే లక్ష్యంతో ఉన్న అదే శక్తుల చేతుల్లో వైయస్ఆర్ అభిమాన పుత్రిక వైయస్ షర్మిల రెడ్డి ఓ పావుగా మారారన్నారు. ఈ దుష్టశక్తుల చర్యల నుండి బయటపడాలని వైఎస్ షర్మిలారెడ్డిని ఆయన కోరారు.



# త్వరలో రుషికొండపై క్లారిటీ

● ప్యాలెస్ ఏ ఉద్దేశంతో నిర్మించారో తెలియదు
● ఏం చేయాలన్న దానిపై కసరత్తు జరుగుతుంది
● మీడియాతో పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్

విశాఖపట్నం : విశాఖలోని రుషికొండ ప్యాలెస్ ఏ ఉద్దేశంతో నిర్మించారో తెలియదని, అంత విలాసవంతమైన భవనాలు ఏ రకంగా ఉపయోగించాలనే అంశంపై పెద్ద కసరత్తే జరుగుతుందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సీఐఐ ఆధ్వర్యంలో విశాఖలో టూరిజం అండ్ ట్రావెల్ సమ్మిట్ 2024కు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మీడియాతో మాట్లాడారు. రుషికొండ భవనాల వినియోగం ఎంత ప్రయోజనకరంగా ఉండాలనే దానిపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని, నెల రోజుల్లోగా వీటి వినియోగంపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఈ భవనాల వ్యవహారంపై అన్ని అంశాలను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. ఒక అవినీతి ప్రభుత్వం అనాలోచితంగా చేసిన నిర్మాణాలకు ఇవి నిలువుటద్దంగా ఉన్నాయని దుర్గేష్ అన్నారు. ఫిలిం పర్యాటకం అనేది చాలా దశాబ్దాల తరబడి కాన్సెప్ట్ అని, దీనిని అందిపుచ్చుకోవడం ఇప్పుడు స్థానికంగా ఉన్న ఔత్సాహిక వేత్తల చొరవను బట్టి ఉంటుందని ఈ కార్యక్రమం కోసం విశాఖకు వచ్చిన నిర్మాత దగ్గుబాటి సురేష్ బాబు అన్నారు. విశాఖ పరిసరాలతోపాటు, అరకు ప్రాంతాల్లో పలు సినిమా షూటింగ్లు జరుగుతున్నాయని, వీటిని ఫిలిం టూరిజం కేంద్రాలుగా ప్రమోట్ చేసుకోగలిగితే ఎంతో ప్రయోజనంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఇప్పుడు సినిమా రూపు కూడా మారిందని, యూట్యూబ్ ద్వారా ఎంతోమంది భారీగా ఆర్జిస్తున్నారని వివరించారు. కొత్త పర్యాటక పాలసీని రూపొందిస్తున్నామని, వివిధ వర్గాల నుంచి తీసుకున్న ఇన్పుట్స్తో టూరిజం పాలసీ కార్యాచరణకు అనుగుణంగా రూపకల్పన చేస్తున్నట్లు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

## బీసీ పథకాలకు
# నిధుల కొరత రానివ్వం

● బీసీ భవనాలు, కాపు భవనాలు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలపై చర్చ ● జగన్ పాలనలో ప్రభుత్వ వాటా చెల్లించలేదు: మంత్రి సవిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: బీసీ అభ్యున్నతికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని, వెనుకబడిన తరగతుల సంక్షేమ పథకాలకు నిధుల కొరత రానివ్వబోమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత స్పష్టంచేశారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ లో ఉన్న తన కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖాధికారులతో శుక్రవారం మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏయే పథకాలు అమలవుతున్నాయి...వాటి పురోగతి ఏ స్థాయిలో ఉందో..? అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులపైనా ఆరా తీశారు. బీసీ భవనాలు, కాపు భవనాల ప్రగతితో పాటు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలపైనా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, బీసీల అభివృద్ధి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్నికల్లో బీసీలకు అభ్యున్నతికి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చనున్నామన్నారు.

**సీడ్స్ పథకంపై అవగాహన...**

బీసీ సంక్షేమ శాఖలో అమలు చేసే పథకాలను నిధులు కొరత రానివ్వబోమని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బీసీ ఏ కులాల్లోని సంచార జాతుల కోసం చేపట్టబోయే పథకాలు గురించి అడిగి తెలుసున్నారు. సీడ్ పథకంతో సంచార జాతులకు ఎంతో మేలుకలుగుతుందన్నారు. ఈ పథకంపై బీసీ ఏలో అవగాహ కల్పించాలన్నారు. బీసీ హాస్టళ్లలో డైట్ బిల్లు కొంత మేర చెల్లించాలని, మిగిలిన బకాయిలను త్వరలోనే చెల్లిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

**26 జిల్లాల్లోనూ డ్సీఎస్సీ కోచింగ్ సెంటర్లు...**

ఉద్యోగాల కల్పనలో బీసీ యువతకు వెన్నుదన్నుగా నిలిచే బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా కోచింగ్ నిర్వహిస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. త్వరలో జరగబోయే డీఎస్సీ పరీక్షకు సంబంధించి, 26 జిల్లా కేంద్రాల్లోనూ బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయలేదని, త్వరితగతిన ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. బీసీ స్డడీ సర్కిళ్ల ద్వారా అన్ని ప్రవేశ పరీక్షలకు కోచింగ్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. నోటిఫికేషన్లు వచ్చినప్పుడు మాత్రమే కోచింగ్ సెంటర్లు నిర్వహించకుండా, దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ఆయా ఉద్యోగాలు, క్యాడర్ ను బట్టి బీసీ యువతకు కోచింగ్ ఇచ్చే ఆలోచన ఉందన్నారు. ఉద్యోగ, ఉపాధి కల్పనలో బీసీ యువతకు సీఎం చంద్రబాబునాయుడు వెన్నుదన్నుగా ఉంటున్నారన్నారు.

**కేంద్ర పథకాలకు నిధుల కొరత ర్రానివ్వం...**

గత జగన్ పాలన రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లించకపోవడం వల్ల ఎన్నో కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోలేకపోయామని మంత్రి సవిత తెలిపారు. రాబోయే 5 ఏళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వమిచ్చే అన్ని పథకాలనూ వినియోగించుకోడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఏయే కేంద్ర ప్రభుత్వాలకు ఎంతమేర రాష్ట్ర వాటా చెల్లించాలో చెబితే, ఇవ్వడానికి సీఎం చంద్రబాబునాయుడు సిద్ధంగా ఉన్నారన్నారు. బీసీలకు మేలు కలిగే పథకాలకు నిధులు కొరత రానివ్వబోమని మంత్రి సవిత స్పష్టంచేశారు. ఈ సమీక్షా సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్, డైరెక్టర్ మల్లికార్జున, గురుకులాల కార్యదర్శి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ తనను తాను కాపాడుకోవడం కోసమే
# కేసులు వేశారు

● తల్లి పేరు మీదున్న షేర్లను షర్మిల బదిలీ చేశారు
● ఏ కంపెనీలోనూ షర్మిల డైరెక్టర్ కాదు : వైవీ సుబ్బారెడ్డి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఎన్సీఎల్టీలో కేసు వేయాల్సిన పరిస్థితి ఎందుకొచ్చిందో వైసీపీ ఎంపీ, ఆయన బాబాయ్ వైవీ సుబ్బారెడ్డి ఇవాళ వెల్లడించారు. సరస్వతి సిమెంట్స్ లో షేర్లు ఈడీ అటాచ్ మెంట్లో ఉండగా, హైకోర్టులో ఈ వ్యవహారం పెండింగ్ లో ఉండగా.. స్టేటస్ కో ఉండగా, న్యాయపరమైన చిక్కులు వస్తాయని తెలిసినా జగన్ కూ, ఇతర కుటుంబ సభ్యులకూ తెలియకుండా విజయమ్మ పేరు మీద షర్మిల షేర్లు బదిలీ చేశారని ఆరోపించారు. జగన్ జైలుకు వెళ్లడానికి కారణం కాంగ్రెస్ పార్టీయేనని గుర్తుచేశారు. టీడీపీ కుట్రలో భాగంగానే షర్మిల భాగమయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. ఆ పరిస్థితి నుంచి జగన్ తనను తాను కాపాడుకోవడం కోసమే ఈ కేసు దాఖలు చేశారన్నారు. ఎల్లోమీడియా ప్రచారం చేస్తున్న విధంగా తల్లి,చెల్లిని కోర్టు కీడ్చాలన్న ఉద్దేశం ఇందులో లేదన్నారు. వైఎస్ చనిపోయిన పదేళ్ల తర్వాత చెల్లెలికి ప్రేమతో, అభిమానంతో ఇవ్వాలనుకున్న ఆస్తుల కోసం ఒప్పందం చేసుకున్నారని వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. ప్రేమ, అభిమానం లేకపోతే పదేళ్ల తర్వాత ఈ ఒప్పందం చేసుకోవాల్సిన అవసరమేముందన్నారు. జగన్ కష్టార్జితం ఈ ఆస్తులను ఆ ఒప్పందంలోనే ఉందన్నారు. అది చూశాకే షర్మిల సంతకం పెట్టారన్నారు. వైఎస్ బతికి ఉన్నప్పుడే కొన్ని ఆస్తులు జగన్, షర్మిలకు పంచారని వైవీ వెల్లడించారు. షర్మిల గతంలో జగన్ తో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఆస్తులు కావాలనుకున్నప్పుడు న్యాయపరమైన సమస్యలు పట్టించుకోకుండా బదిలీ చేయడమే కాకుండా, మీడియాలో మాట్లాడటం వెనుక ఆమె ఉద్దేశం ఏంటని వైవీ ప్రశ్నించారు. వైఎస్ మరణం తర్వాత పదేళ్లలో ఆయా ఆస్తుల్ని అభివృద్ధి చేయడంలో షర్మిల పాత్ర లేదన్నారు. అయినా షర్మిలకు న్యాయంగా వాటా ఉందని భావిస్తే అప్పట్లో ఈడీ, సీబీఐ.. జగన్ పై మాత్రమే ఎందుకు కేసులు పెట్టాయని, ఆమెను ఎందుకు వదిలేశాయని వైవీ సూటిగా ప్రశ్నించారు. కంపెనీల్లో షేర్ హోల్డర్లకు మాత్రమే డివిడెండ్లు ఇస్తారని, కానీ ఇక్కడ జగన్ డైరెక్టర్ గా ఉన్న కంపెనీల్లో ఆయనకు వచ్చిన డివిడెండ్లను షర్మిలకు ఇచ్చారని వైవీ తెలిపారు. నలుగురు పిల్లలకు ఆస్తుల్లో సమాన వాటా ఉందని షర్మిల చెప్పడంపై స్పందిస్తూ.. వైఎస్ బతికుండగా షర్మిలను కానీ, ఆమె భర్తను కానీ ఏ కంపెనీల్లోనూ డైరెక్టర్ గా పెట్టలేదన్నారు. వైఎస్ బతికున్నప్పుడే పెట్టిన కంపెనీల్లో షర్మిలను చేర్చాలని ఆయన చెప్పి ఉంటే జగన్ వాటా ఇచ్చేవారన్నారు. ఈ విషయంలో జగన్ కు అబద్ధాలు చెప్పాల్సిన అవసరం లేదన్నారు.



● ఇద్దరు మృతి-నిలకడగా ఆరుగురి ఆరోగ్య పరిస్థితి
● సీఎం చంద్రబాబు సీరియస్
మంత్రి నారాయణ ఆరా అధికారుల్లో తక్షణ కదలిక

# దాచేపల్లిలో అతిసారా

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: పల్నాడు జిల్లా దాచేపల్లిలో డయేరియా పరిస్థితిపై పురపాలక శాఖ మంత్రి నారాయణ శుక్రవారం ఉదయం సమీక్ష నిర్వహించారు. పల్నాడు కలెక్టర్ సహా ఇతర అధికారులతో మంత్రి మాట్లాడారు. ప్రస్తుతం దాచేపల్లిలో డయేరియా అదుపులోనే ఉందని మంత్రికి కలెక్టర్ వివరించారు. కొత్తగా ఎలాంటి కేసులు నమోదు కాలేదని తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆరుగురి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యాధికారులు వెల్లడించారు. మరోవైపు స్థానిక బోర్లను మూసివేసి ట్యాంకర్ల ద్వారా తాగునీటిని నగర పంచాయతీ అధికారులు సరఫరా చేస్తున్నారు.

**డయేరియా విజృంభణ.. ఇద్దరి మృత్యువాత**

కాగా.. దాచేపల్లిలో నగర పంచాయతీలోని అంజనాపురం కాలనీలో డయేరియా ప్రభావం ఎక్కువగా ఉండటంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. అతిసార తీవ్రతో ఇప్పటికే ఇద్దరు మృతువాత పడగా, 16 మంది వాంతులు, విరేచనాలతో బాధపడుతున్నారు. కలుషిత తాగునీరు తాగడం వల్లే అతిసారం ప్రబలిందని అధికారులు నిర్ధారించారు. తాగునీటి పైపు లైన్లు మురుగు కాలువలో ఉండటం వల్ల నీరు కలుషితమై ఉండవచ్చని భావిస్తున్నారు. డయేరియాతో డిగ్రీ విద్యార్థి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు (21), బండారు చిన వీరయ్య(63) మృతి చెందారు. వీరు ఇద్దరు మృతి చెందడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.

**వైద్యం శిబిరం ఏర్పాటు...**


డీఎంహెచ్వో డాక్టర్ రవి నేతృత్వంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కాలనీలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి డయేరియా లక్షణాలతో బాధపడుతున్న వారిని గుర్తించి చికిత్స అందజేస్తున్నారు. కాలనీలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ శిరి గ్రామాన్ని సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. కలెక్టర్ అరుణ్బాబు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కాలనీలో పరిస్థితిని సమీక్షించారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా దాచేపల్లి పరిస్థితిపై ఆరా తీసిన విషయం తెలిసిందే. డయేరియాతో ఇద్దరు చనిపోయిన విషయంపై కలెక్టర్తో సీఎం చంద్రబాబు మాట్లాడారు. డయేరియాకు కలుషిత నీరు కారణమా.. లేదా ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. దాచేపల్లిలో పరిస్థితిని ముఖ్యమంత్రికి కలెక్టర్ వివరించారు.

**బోర్లను మూ్యసేసి ట్యాంకర్ల ద్వార్శ నీటి సరఫర్శా...**

బోర్లను మూసి వేసి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలంటూ చంద్రబాబు ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు శుక్రవారం తాగునీటి బోర్లను మూసివేసిన నగరపంచాయతీ అధికారులు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. అంజనాపురంలో తారు నీరు కలుషితం కావడం వల్లే డయేరియా వ్యాప్తి చెందినట్లు గుర్తించారు. అంజనాపురం కాలనీ ప్రజలకు తాగు నీరు అందించే బోరు సమీపంలో సెప్టిక్ ట్యాంక్ నీళ్లు, మురికి కాలువల్లోని నీరు చేరటం వల్లే కలుషితమైనట్లు అధికారులు చెబుతున్నారు. గ్రామంలో పారిశుధ్యం నిర్వహణ కూడా అధ్వానంగా ఉంది. మురికి కాలువల్లో చెత్త పేరుకుపోయింది.

# ఆర్థిక వ్యవస్థ మెరుగుకు ఆరు విధానాలు

● సీడ్ యాప్ రూపొందించిన ప్రభుత్వం ● ఆరు సెక్టార్ల సిబ్బందికి వర్క్ షాప్




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: పరిశ్రమతో రాష్ట్ర యువతను మమేకం చేసే లక్ష్యంతో వారికి శిక్షణ అందించి మెరుగైన ఉపాధితో మంచి జీవితాలను అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ఉపాధి కల్పన మరియు వ్యవస్థాపన అభివృద్ధి సంస్థ (సీడ్ యాప్ సంస్థ) కృషి చేస్తుందని సంస్థ చైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి తెలిపారు. ఎనిమిది సెక్టార్ల వారితో ఎన్టీఆర్ పరిపాలనా భవనంలోని సీడ్ యాప్ కార్యాలయంలో శుక్రవారం యువతకు శిక్షణ, ఉపాధి పై వర్క్ షాపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీడ్ యాప్ సంస్థ చైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమలకు అవసరమైన శిక్షణ, నైపుణ్యం కలిగిన యువతను అందించేందుకు సీడ్ యాప్ సన్నద్ధంగా ఉందన్నారు. ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచేందుకు ఉద్దేశించిన అత్యాధునిక ఆరు విధానాల రూపకల్పనలో సీడ్ యాప్ ఉందన్నారు.. రాష్ట్రంలో పరిశ్రమలను స్థాపించే వారికి స్కిల్డ్ యువతను అందిస్తామన్నారు. దీనివల్ల రాష్ట్రంలోని యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు.

ప్రస్తుతం మరియు భవిష్యత్ లో పరిశ్రమల డిమాండ్లకు అవసరమైన వారి కోసం నైపుణ్యాభివృద్ధి కార్యకలాపాలను ప్లాన్ చేయడానికి ఇది సరైన సమయమన్నారు. సీడ్ యాప్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డా. కె. శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ 2005 నుండి వివిధ నైపుణ్యాభివృద్ధి పథకాలను రాష్ట్రంలో అమలు చేయడంలో సీడ్ యాప్ సంస్థ విజయవంతమైన ట్రాక్ రికార్డ్ను కలిగి ఉందన్నారు. ప్రస్తుతం భారతదేశ ప్రభుత్వ చొరవ తో 'దీన్ దయాళ్ ఉపాధ్యాయ' అమలులో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. సెక్టార్ స్కిల్ కౌన్సిల్స్, లెదర్, ఫర్నీచర్ ఫిట్టింగ్స్, ఫుడ్ ఇండస్ట్రీ, కెపాసిటీ స్కిల్ ఇనిషియేటివ్, రత్నాలు ఆభరణాలు, హస్తకళలు, గృహ కార్మికులు, వికలాంగులు మరియు క్రీడల కు సంబంధించిన అధికారులతో వర్క్ షాపు నిర్వహించారు. ఈ వర్క్ షాపులో వివిధ రంగాల్లో శిక్షణా కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. శిక్షణ మరియు ఉత్పత్తి కేంద్రాలుగా ఇన్ఫ్రాస్ట్రక్చర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ను ఏర్పాటు చేయడం కోసం వివరణాత్మక చర్చలు కూడా జరిగాయి. శిక్షణ మరియు నాలెడ్జ్ పార్టనర్షిప్ సహకారం కోసం సీడ్ యాప్ లెదర్, సెక్టార్ స్కిల్ కౌన్సిల్ మరియు ఫర్నీచర్ ఫిట్టింగ్స్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్తో ఒక అవగాహన ఒప్పందం జరిగింది.. ఈ వర్క్ షాపులో సీడ్ యాప్ సంస్థ సిబ్బంది మరియు డీడీయూజీకేవై ప్రాజెక్ట్ ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీల ప్రతినిధులు మరియు ఇతర పరిశ్రమ నిపుణులు పాల్గొన్నారు.

# ధరల స్థిరీకరణకు కమిటీ

**తొలిసారిగా ఏర్పాటు చేసిన సీఎం**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలోనే తొలిసారిగా ధరల స్థిరీకరణకై రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక కమిటీని వేయడం జరిగిందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఆ కమిటీకి చైర్మన్గా ఉంటారని ఆర్థిక, ఆరోగ్య, వ్యవసాయ శాఖల మంత్రులు సభ్యులుగా ఈ కమిటీలో ఉంటారని చెప్పారు. ఈ కమిటీ ఏర్పాటు అయిన తదుపరి కందిపప్పు రేటును రూ.180/- నుండి రూ.160/-కి తదుపరి రూ.150/-తగ్గించే విధంగా హోల్ సేల్ డీలర్లతో మాట్లాడం జరిగిందన్నారు. ఎవరూ ఊహించని విధంగా రేషన్ డిపోల ద్వారా కేజీ కందిపప్పు కేవలం రూ.67/- లకే అందజేయడం జరుగుచున్నదన్నారు. పామాయిల్పై ఉన్న కస్టం డ్యూటీని కేంద్రం 7 శాతం నుండి 27 శాతానికి పెంచిన నేపథ్యంలో రూ.92/-ల ఉన్న దాని ధర దాదాపు రూ.130/- లకు పెరిగిందన్నారు. తమ కమిటీ చొరవతో దాని ధర రూ.110/- లకు తగ్గించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2,300 అవుట్ లెట్స్ ద్వారా ప్రజలకు పంపిణీ చేయడం జరుగుచున్నదన్నారు. అదే విధంగా ఉల్లిపాయి, టొమాటా ధరలను నియంత్రించేందుకు మార్కుఫెడ్ సహకారంతో రాయితీపై తక్కువ ధరలకే అన్ని కేంద్రాల ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. జాతీయ ఆహార భద్రతా చట్టం క్రింద అర్హులైన వారందరికీ 2029 వరకూ ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేసే విధంగా దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అయితే రాష్ట్రంలోనున్న తెల్ల కార్డుల్లో 60 శాతం కార్డులకు మాత్రమే ఈ పథకం వర్తింపు అవుతున్నదని, మిగిలిన 40 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ మరియు కార్యదర్శి వీరపాండ్యన్, రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# ఏపీకి తరలిరండి

● సినీ పరిశ్రమకు మంత్రి పిలుపు ● టూరిజంకు పారిశ్రామిక హోదా ● నెలరోజుల్లో రుషికొండ భవనాలపై నిర్ణయం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఏపిలో పర్యాటక రంగానికి పెద్ద పీటవేస్తామని టూరిజం, సినిమాటోగ్రఫి మంత్రి కందుల దుర్గేష్ చెప్పారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం సహకారం ఇస్తుందన్నారు. విశాఖలో షూటింగ్స్ కోసం సింగిల్ విండో సిస్టం తీసుకొస్తామన్నారు. శుక్రవారం జరిగిన సీఐఐ టూరిజం అండ్ ట్రావెల్స్ సదస్సులో మంత్రి ప్రసంగిస్తూ, టూరిజంకు పారిశ్రామిక హోదా ఇస్తామని సీఎం చంద్రబాబు అన్నారని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రం పర్యాటకంగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రుషికొండ భవనాలను ఏం చేయాలో అన్నదానిపై నెల రోజుల్లో కొలిక్కి వస్తుందన్నారు.


**జనవరిలో బీచ్ ఫెస్టివల్స్ :** ఈసారి బీచ్ పెస్టివల్స్ జనవరిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలోని టూరిజం సంస్థలు ఈ ఫెస్టివల్స్ కు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే సినీ పరిశ్రమ ఎపికి తరలి రావాలని పిలుపు ఇచ్చారు.

**మాకు రెండు ర్శాష్ట్రాలు ముఖ్యం: నిర్శాత సురేష్**

సిని పరిశ్రమ విశాఖకు రావడం కంటే ఇక్కడ లోకల్ టాలెంట్ను పోత్సాహించడం అవసరమని సినీ నిర్మాత దగ్గుబాటి సురేష్ బాబు అన్నారు. సినిమా తీరు ఇప్పుడు పూర్తిగా మారిపోయిందన్నారు. ఎక్కడ నుంచైనా సినిమా తీయవచ్చని తెలిపారు. సోషల్ మీడియా ప్రభావం సినిమా మీద విపరీతంగా ఉందన్నారు. చెన్నై నుంచి హైదరాబాద్కు అతికష్టం మీద తరలివచ్చామని చెప్పారు. ఇప్పుడు తమకు రెండు రాష్ట్రాలు ముఖ్యమని స్పష్టం చేశారు. మనం తీసేది తెలుగు సినిమా కాబట్టి ఎక్కడ తీసిన ఒక్కటే అని .. అక్కడ ఇక్కడ ఉన్నది తెలుగు వాళ్లే అని అన్నారు. సిని టూరిజాన్ని అభివృద్ధి చేయాలన్నారు. మనకు చాల వనరులు ఉన్నప్పటికీ వచ్చే టూరిస్టులు మాత్రం తక్కువన్నారు. ఫ్రెండ్లీ టూరిజాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. కట్టడి లేకుండా టూరిస్టులుకు స్వేచ్ఛ ఇవ్వాలని.. అప్పుడే టూరిజం అభివృద్ధి చెందుతుందని నిర్మాత సురేష్ బాబు అభిప్రాయపడ్డారు.

# కృష్ణానదిలో లాంచీ విహారం

● నవంబర్ 2 నుంచి మళ్లీ మొదలు
● సోమశిల నుంచి శ్రీశైలం వరకు సాగనున్న విహార యాత్ర



హైదరాబాద్ : కృష్ణానదిలో లాంచీలో విహరిస్తూ ప్రకృతి అందాలను తిలకించేందుకు వీలుగా తెలం గాణ పర్యాటక శాఖ వీకెండ్ లో రెండు రోజుల పాటు టూర్ కు ప్రణాళిక రూపొందించింది. నీటి ప్రవా హంతో కళకళ లాడుతున్న కృష్ణానదిలోని శ్రీశైలం బ్యాక్ వాటర్ లో విహారానికి నవంబరు 2వ తేదీ నుంచి టూర్ ప్యాకేజీ చేపట్టనున్నట్లు పర్యాటక శాఖ లాంచీ మేనేజరు శివకృష్ణ చెప్పారు. సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణానికి రాష్ట్ర పర్యాటక శాఖ సన్నాహాలు చేసింది. నాలుగేళ్ల తర్వాత కృష్ణానదిలో లాంచీ విహారాన్ని పర్యాటక శాఖ ప్రారంభించనుంది. భద్రాచలం ప్రాంతంలోని పేరంటాల పల్లి లాంచీ యాత్రను పోలేలా 2018వ సంవత్సరంలో సోమశిల- శ్రీశైలం లాంచీ విహారం ప్రారంభించారు. కరోనా వల్ల ఈ విహార యాత్రకు బ్రేకు పడింది. మళ్లీ నాలుగేళ్ల తర్వాత ఈ విహార యాత్ర ఆరంభం కానుంది. దీంతో హైదరాబాద్ నగర వాసులు ఈ లాంచీ యాత్ర కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

**శ్రీశైలం–సోమశిల లాంచీ ప్రయాణం నవంబర్ 2 నుంచి:** హైదరాబాద్ నగరానికి 190 కిలోమీటర్ల దూరంలోని సోమశిల నుంచి లాంచీ విహార యాత్ర నవంబరు 2వతేదీ నుంచి ప్రారంభం కానుంది. వీకెండ్స్ శని, ఆదివారాల్లో ఈ లాంచీ ప్రయాణం ప్రారంభం అవుతుంది. ఆరుగంటల పాటు సాగే లాంచీ ప్రయాణం పర్యాటకులకు ఆహ్లాదాన్ని అందించనుంది.

**సోమశిల టు శ్రీశైలం :** సోమశిల నుంచి శ్రీశైలంకు 4.00 గంటలకు వెళ్లాక, పర్యాటకులు అక్కడ దేవాలయంలో దర్శనం చేసుకొని రాత్రి బస చేస్తారు. అనంతరం రెండో రోజు ఉదయం 9.00గంటలకు శ్రీశైలంలో లాంచీలో బయలుదేరి సోమశిలకు మధ్యాహ్నం మూడు గంటలకు చేరుకుంటారు. కృష్ణానదిలో 120 కిలోమీటర్ల దూరం లాంచీలో ప్రయాణం సాగనుంది.

**కనువిందు చేస్తున్న ప్రకృతి అందాలు :**

కృష్ణానదిలో ఏసీ లాంచీలో పర్యాటకుల విహారం కనువిందు చేయనుంది. సోమశిల అందాలను చూసి పర్యాటకులు పరవశిస్తున్నారు. లాంచీలో అమరగిరి ద్వీపాన్ని పర్యాటకులు తిలకిస్తారు. అలా లాంచీలో వెళుతూ కల్వకుర్తి లిఫ్ట్, పాలమూరు- రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అందాలను చూస్తూ విహరించవచ్చు. ఆ తర్వాత తీయలతిప్ప ద్వీపం, అంకాలమ్మగుడి, అక్కమ్మదేవి దేవాలయాలను చూస్తూ లాంచీ సాగుతోంది. లాంచీ ప్రయాణంలో పచ్చని చెట్లు, ఎత్తైన కొండలు, గుట్టలతో అలరారుతున్న నల్లమల అటవీ ప్రాంతం అందాలను చూస్తూ పర్యాటకులు పరవశించి పోతున్నారు.

**పర్యాటకుల ఆసక్తి :** సోమశిల–శ్రీశైలం లాంచీ విహార యాత్రలో పాల్గొనేందుకు పర్యాటకులు ఆసక్తి చూపిస్తున్నారు. నవంబరు 2వతేదీన ప్రారంభం కానున్న ఈ యాత్రలో పాల్గొనేందుకు చాలామంది పర్యాటకులు బుకింగ్ చేసుకున్నారని తెలంగాణ పర్యాటక శాఖ లాంచీ మేనేజరు శివకృష్ణ చెప్పారు.

# ఇసుక రీచ్‌లు ఆకస్మిక తనిఖీ

● బోట్స్ మ్యాన్ సొసైటి సభ్యులతో సమస్యలపై చర్చించిన మంత్రి రామానాయుడు ● చెల్లింపుల విషయంలో త్వరిత గతిన చెల్లింపులు కోసం ఆదేశాలు జారీ చెయ్యడం జరుగుతుంది ● నదీ ప్రవాహం తగ్గిన వెంటనే ఓపెన్ రిచ్‌లు అందుబాటులోకి తీసుకుని రావడం జరుగుతుంది ● జిల్లా ఇంఛార్జి మంత్రి రామానాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే ఇసుకను ఉచితంగా ప్రజలకు అందించే విధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తూర్పు గోదావరి జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా ఇన్చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, శాసనసభ్యులు మైనింగ్, ఇరిగేషన్ అధికారులతో కలిసి వాడపల్లి , ఔరంగాబాద్ ఇసుక ర్యాంపులను క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి, బోట్స్ మ్యాన్ సొసైటి సభ్యులతో ముఖాముఖి సంభాషించి, వారి ఇబ్బందులు తెలుసుకుని, అనంతరం విలేఖరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే ఇసుకను ఉచితంగా ప్రజలకు మరింత సరళీకృత విధానంలో వినియోగదారులకి అందించే విధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అందులో భాగంగా నేడు క్షేత్ర స్థాయిలో ఇసుక ర్యాంపులు పరిశీలన నిమిత్తం రావడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఇష్టానుసారం ఇసుక దోపీడీ చేసిందన్నారు. నేషనల్ ట్రిబ్యునల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అభ్యంతరాలు ఉండటం వలన కొన్ని ఇసుక ర్యాంపులను ప్రారంభించ లేకపోయామని, దీనితో ప్రారంభించిన ఇసుక ర్యాంపులు పై నే ఒత్తిడి ఉండటం క్షేత్ర స్థాయి పరిశీలన చేసిన సందర్భంలో గమనించడం జరిగిందని పేర్కొన్నారు. బోట్స్ మ్యాన్ సొసైటి సభ్యులతో తీసుకువచ్చే ఇసుకను ఆన్లైన్ , ఆఫ్ లైన్ విధానంలో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండే విధంగా, సమస్యను పరిష్కరించి వినియోగ దారులకు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇంకా గోదావరిలో అటు కృష్ణానదిలో వరద ప్రభావం ఉందని దీనిని అధిగమించి వినియోగదారులకు పూర్తిస్థాయిలో ఇసుకను అందజేస్తామన్నారు. ఓపెన్ రీచ్ లు కూడా ప్రారంభమైతే వినియోగ దారుల డిమాండ్ తగ్గట్టుగా అందరికీ అందుబాటులో ఇసుక ఉంటుందనే విషయాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. వినియోగ దారులకు డిమాండ్ కు అనుసరించి ఇసుకను అందుబాటులో ఉండేలా రెవెన్యూ , ఇరిగేషన్, మైన్స్ అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని ఆదేశించడం జరిగిందన్నారు.

గత ప్రభుత్వం 30 నుంచి 40 వేల కోట్లు రూపాయలను ఇసుకపై అక్రమ ఆదాయాన్ని సమకూర్చుకుందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక పథకం ద్వారా ప్రజలకు ఉచితంగానే ఇసుకను అందించాలని ప్రభుత్వ నిర్ణయానికి అందరూ సహకరించాలని మంత్రి కోరారు. వినియోగదారులు వారి అవసరాలకు అనుగుణంగా ట్రాక్టర్లు, ఎడ్ల బండ్ల పై ఇసుకను ఉచితంగా తీసుకొని వెళ్లవచ్చు అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే స్పష్టం చేశారని, ఈ విధానానికి అఋగుణంగా క్షేత్ర స్థాయిలో అమలు చేసేందుకు అధికారులు పని చెయ్యాల్సి ఉంటుందనీ, ఆమేరకు చర్యలు తీసుకోవాలనీ ఆదేశించారు. వరద నీరు తగ్గిన తర్వాత మరో వారం, పది రోజుల్లో ఓపెన్ రిచ్ లను పూర్తి స్థాయిలో ఇసుకను అందుబాటులోకి తీసుకుని రావడం జరుగుతుందన్నారు. సముద్ర తీర ప్రాంతంలో 50 కిలోమీటర్ల దూరంలో ఇసుకను త్రవ్వేందుకు అనుమతులు లేదని ఎన్జీటీ వారి ఉత్తర్వులు మేరకు తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు అవసరమైన ఇసుక కొవ్వూరు రాజమండ్రి నుంచి వినియోగదారులకు అందుబాటులో అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఇసుక రీచ్ ను పూర్తిస్థాయిలో ఎన్ని యోగంలోకి తెచ్చే విధంగా ఇలా కలెక్టర్ వారికి, మైన్స్ డిపార్ట్మెంట్ కు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని మంత్రి స్పష్టం చేశారు. జిల్లా ఇన్చార్జ్ మంత్రిగా ప్రజలకు పూర్తి స్థాయిలో ఉచిత ఇసుకను ఆన్లైన్ ఆఫ్ లైన్ విధానంలో అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆ దిశగా ప్రతిరోజు ఇసుక ర్యాంపులను పరిశీలించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు.

గత ప్రభుత్వంలో త్రవ్విన ఇసుకకు సంబంధించి పెండింగ్ లో ఉన్న బిల్లులను ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మేరకు జిల్లా కలెక్టర్ కు, అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బోట్స్ మ్యాన్ సొసైటి లకు అక్టోబర్ 13 నుంచి రావాల్సిన పెండింగ్ బిల్లులను చెల్లింపులు జరుపుతామని ఈ మేరకు అధికారులకి స్పష్టంగా ఆదేశించడం జరిగిందన్నారు. ఇసుకను ఆన్లైన్లో బుక్ చేసుకునే వారు రాకపోతే ఆఫ్ లైన్ లో వచ్చిన వారికి ఇసుకను అందించే అధికారులు సహకరించాలన్నారు. వాడపల్లి ఇసుక ర్యాంపు ద్వారా ప్రతిరోజు 5 వేల టన్నులు బయటికి వెళ్లే పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈ ప్రక్రియను కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. దీని వలన డిమాండ్ తగ్గి సప్లై పెరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. అదేవిధంగా అన్ని రీచ్ లలో ఇసుక లభ్యత ఉంటుందో అంతా మార్కెట్ లోనికి పంపించడం వలన ఇసుక డిమాండ్ తగ్గి సప్లై పెరుగుతుందని తద్వారా బ్లాక్ మార్ట్ మార్కెటింగ్ కూడా నిరోధించవచ్చునని మంత్రి పేర్కొన్నారు.

ఇటీవల కాలంలో కొంతమంది న్యాయవాదుల వ్యవహారశైలి వివాదాస్పదం గా ఉంటుండటం, అన్యాయపు మార్గాన వెళ్ళేవారికి అనుకూలంగా వకల్తా పుచ్చుకుంటుండటం ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి అత్యంత దురదృష్టకరం.ఒక్క మాటలో చెప్పాలంటే ఇలాంటి న్యాయవాదుల వ్యవహారం ఎలా ఉంటుంది అంటే ' న్యాయానికి సంకెళ్లు – అన్యాయానికి బ్రహ్మరథం ' లా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంటుంది. ఎందుకంటే ఈ సమాజంలోని ప్రజలు మన న్యాయ వ్యవస్థపై ఎంతో గౌరవభావం,ఎనలేని నమ్మకం,భరోసాను కలిగి వుంటారు అనే మాట సత్య దూరం కాదు.ఇలాంటి పరిస్థితుల్లో కొందరు న్యాయవాదులు తమ దిగజారుడు,దురాశ వైఖరిని అవలంబిస్తూ న్యాయంగా వెళ్లే వారి నోట్లో మట్టి కొట్టేలా వ్యవహరిస్తూ న్యాయవ్యవస్థకే తీరని కళంకం తెస్తుండటం ఎంతైనా హేయమైన,సిగ్గుచేటైనా విషయం. ఇందువల్ల న్యాయంగా వెళ్ళేవారికి తీరని ద్రోహం జరుగుతున్నది అనే మాటలో ఎంతో యదార్థం ఉంది.ఏ మాత్రం సాక్ష్యాధారాలు లేకున్నా సరే కొందరు న్యాయవాదులు కాసుల కోసం కక్కృతిపడి అన్యాయంగా వెళ్లే వారికి అనుకూలంగా వకల్తా పుచ్చుకుంటూ యావత్తు న్యాయవ్యవస్థకే మచ్చ తెచ్చేలా న్యాయంగా వెళ్లే వారిపై తప్పుడు కేసులు బనాయిస్తూ పైశాచిక ఆనందం పొందుతుండటం ఎంతైనా తీవ్రశోచనీయమైన విషయం.ఇలాంటి న్యాయవాదుల ఆనారోగ్య కర, దుర్మార్గపు వైఖరి మూలాన న్యాయంగా తమకు

## న్యాయవ్యవస్థకు వన్నె తేవాలి

దక్కాల్సిన భూములు, ఇతరాత్ర ఉమ్మడి ఆస్తులు న్యాయపోరాటం చేసే వారికి దక్కకుండా పోతుం డటం అనేది ఈ సమాజంలో న్యాయంగా జీవించే మానవతావాదులం దరికి కూడా ఏ మాత్రం మింగుడు పడని విషయం.ఇది ఇలా ఉంటే కొందరు న్యాయవాదులు అనుసరిస్తున్న ఇలాంటి అనైతిక పోకడల మూలాన యావత్తు న్యాయ వ్యవస్థ పైనే ప్రజలకు నమ్మకం లేకుండా పోయే అపాయకరమైన పరిస్థితులు తలేత్తే అవకాశం పొంచి ఉండటం ఎంతైనా ఆలోచించాల్సిన విషయం.అంతే కాదు న్యాయానికి – ధర్మానికి పెట్టింది పేరు మన న్యాయవ్యవస్థ అని మనమంతా చెప్పుకుంటూ ఉంటాము. అలాంటి న్యాయవ్యవస్థ కళ్ళను పొడిచేలా,కళ్ళు వున్న కళ్ళు లేని కబోదిలా మారుస్తున్న నేటి కొంతమంది న్యాయవాదుల తీరుతెన్నులు,వారి జుగుస్సపరమైన,అధర్మమైన మార్గం మూలాన ఏకంగా న్యాయదేవతే తలవంచుకొని శోకించే పరిస్థితిని ఇలాంటి మోసపూరితమైన,దగాకోరు న్యాయమూర్తులు కల్పిస్తుండటం వారి రాక్షస ధోరణికి,న్యాయానికి సమాధి కట్టి, అన్యాయానికి పెద్ద పీట వేసే వారి నీచ, దౌర్భాగ్య ప్రవృత్తికి ఓ ప్రబల నిదర్శనం కాక మరేమిటి? ఈ విధంగా అన్యాయానికి జై కొడుతూ,న్యాయానికి తూట్లు పొడుస్తూ మానవత్వాన్ని మంటగలిపేలా వ్యవహరిస్తున్న కొందరు న్యాయమూర్తుల ఆటలు సాగకుండా ఉండాలంటే న్యాయం కోరుకునే,న్యాయవ్యవస్థపై గౌరవభావం వున్న ప్రతి ఒక్కరూ ఏకతాటిపై నిలిచి ఇలాంటి వారిపై ఉద్యమబాటలో ముందుకు వెళ్లి,గలమెత్తి మరీ తమ వాణిని ఈ సమాజంలోని యావత్తు ప్రజల ముందు, ప్రజా క్షేత్రంలో వినిపించాలి. అప్పుడే ఈ ప్రజాస్వామ్యంలో న్యాయం మరో పది కాలాల పాటు బతికి బట్టగట్ట గలుగుతుంది అనే మాటలో ఎంతో వాస్తవం ఉంది. ఏదిఏమైనా ఎంతో పవిత్రమైన,ఒక గొప్ప గురుతర బాధ్యతగా వున్న న్యాయవాద వృత్తినే అపవిత్రం చేస్తూ అన్యాయంగా వెళ్లేవారి తరపున వాదించేందుకు వకల్తా పుచ్చుకుంటూ న్యాయంగా వెళ్లే వారిపై చట్టంలోని లొసుగులను ఆధారం చేసుకొని ఏదో దొడ్డి దారిలో వారిపై కేసులు పెట్టిస్తున్న కొంతమంది న్యాయవాదుల తీరుతెన్నులను నిలదిసే ప్రశ్నించే స్థాయిలో మన ప్రజల్లో చైతన్యం వెల్లివిరియాలి. అదేమాదిరి అలాంటి వక్రబుద్ధి గల న్యాయవాదులకు బుద్ధి చెప్పేందుకు,వారికి తగిన గుణపాఠం నేర్పేందుకు యుద్ధప్రాతిపదికన ప్రతి ఒక్క ప్రజానీకం ఉద్రుక్తులు కావాలి,ఒకే మాట,ఒకే బాటగా ముందుకు కదిలి ఇలాంటి దగాకోరు న్యాయవాదుల ఆట కట్టించాలి,వారి భరతం పట్టాలి.ఏమైనా న్యాయానికి గంతలు కడుతూ,అన్యాయానికి రాచ,బంగారు బాట పరుస్తున్న కొంతమంది న్యాయవాదుల దమననీతి,అడ్డదారిలో న్యాయానికి పాతర వేస్తూ,అన్యాయానికి పట్టాభిషేకం చేయాలని చూసే వారి కుసంస్కృతి,దుష్టపన్నాగాలు ఈ ప్రజాస్వామ్యంలో మరెంతోకాలం సాగవు గాక సాగవు.ఖచ్చితంగా ఏదో ఒక రోజు అలాంటి అధర్మపథంలో వెళ్లే న్యాయవాదులకు ప్రజల చేతుల్లో చాలా తీవ్ర స్థాయిలో శృంగభంగం తప్పదు.న్యాయానికి మంచి రోజులు రావాలి,అన్యాయానికి గడ్డు కాలం దాపురించాలి.సత్యమేవ జయతే!

# యువత భవితను తీర్చిదిద్దే 'జాగృతి రైలు యాత్ర'

■ జాతీయ యువజన విధానంతో పలు కార్యక్రమాలు ■ వీటికి స్వచ్ఛంద మరియు కార్పొరేట్ సంస్థల చేయూత ■ యువతకు వ్యవసాయం, విద్య, ఇంధనం, ఆరోగ్యం, తయారీపై అవగాహన ■ పారిశుద్ధ్యం, కళా సాహిత్యం మరియు సంస్కృతి వంటి అంశాలపై శిక్షణ ■ అభివృద్ధి కోసం ఉద్యమంలో చేరేందుకు యువతకు చాన్స్

యేచన్ చంద్ర శేఖర్
8885050822



ప్రపంచ దేశాలలోని మిగతా దేశాలతో పోలిస్తే భారతదేశానికి ఒక ప్రత్యేకత ఉంది. మొత్తం 140 కోట్ల పై చిలుకు జనాభా గల మన దేశంలో 50 శాతం కంటే ఎక్కువ మంది 25 సంవత్సరాల లోపు మరియు 65 శాతం కంటే ఎక్కువ మంది 35 సంవత్సరాల లోపు వయసు గలవారు. జపాన్ మరియు చైనా సగటు పౌరుల వయసు 48 మరియు 37 కాగా సగటు భారతీయుని వయస్సు కేవలం 29 సంవత్సరాలే! ప్రపంచవ్యాప్తంగా అత్యధిక యువశక్తి కలిగిన భారత దేశం శ్రామిక శక్తి పరంగా పోటీ ప్రయోజనాన్ని పొందడమే కాకుండా యువ జనాభా యొక్క వినియోగ శక్తిని వెలికితీసి దానిని దేశాభివృద్ధికి వినియోగించుకునే అవకాశం పొందుతుంది. ఈ అనుకూలాం శంతో పాటు అత్యధిక సంఖ్యలో గల యువతకు నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు మరియు ఆరోగ్య సంరక్షణ అందించడం కూడా కత్తి మీద సాములాంటిదే. ఈ అంశాన్ని నిశితంగా గమనించిన భారత ప్రభుత్వం, జాతీయ యువజన విధానంతో సహా పలు కార్యక్రమాలను చేపట్టి అమలు చేస్తోంది.

ప్రభుత్వంతో పాటు పలు స్వచ్ఛంద మరియు కార్పోరేట్ సంస్థలు కూడా చేయూతనందించడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఈ సందర్భంగా ముంబైకి చెందిన జాగృతి సేవా సంస్థాన్ అనే స్వచ్ఛంద సంస్థ గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ సంస్థ ఆధ్వర్యంలో 2008 నుండి దేశంలో సంవత్సరానికి కేవలం ఒక్కసారి మాత్రమే 15 రోజుల పాటు భారతదేశంలోని 10 నుండి 12 నగరాలను మరియు మొత్తం 8000 కి.మీ. దూరాన్ని చుట్టివచ్చే ఈ రైలులో 500 మంది ప్రయాణిస్తారు. ఈ రైలులో ప్రయాణించే వారిలో ఎక్కువ మంది యువ పారిశ్రామికవేత్తలు కావడం విశేషం. ఈ ప్రత్యేక ప్రయాణం యొక్క ఏకైక ఉద్దేశ్యం దానిలో పాల్గొన్న యువ పారిశ్రామికవేత్తలను ఒకరికొకరిని పరిచయం చేయడం, మరియు మార్గనిర్దేశం చేయడం. ఈ 15 రోజుల ప్రయాణంలో సుమారు 100 మంది గురువులు ఔత్సాహికులైన యువతకు వ్యవసాయం, విద్య, ఇంధనం, ఆరోగ్యం, తయారీ, నీరు మరియు పారిశుద్ధ్యం, కళా సాహిత్యం మరియు సంస్కృతి వంటి అంశాలపై అందుబాటులో ఉన్న అవకాశాలు మరియు పరిష్కారాలను సూచిస్తారు. ఇందుకు గాను ప్రత్యేకించి ద్వితీయ మరియు తృతీయ శ్రేణి నగరాలపై దృష్టి సారిస్తారు. ఈ "జాగృతి రైలు యాత్ర" కార్యక్రమంలో ఇప్పటివరకు 23 దేశాల నుండి 7 వేల పై చిలుకు యువతీ యువకులు పాల్గొని తమ భవితకు బాటలు వేసుకున్నారు. నవంబర్ 16న ముంబై నుండి బయలు దేరి 18న హుబ్లి, 19న బెంగళూరు, 20న మధురై, 21న చెన్నై, 22న విశాఖపట్నం, 23న బెర్హంపూర్ (బరంపురం), 25న నలంద, 26 మరియు 27న దేవోరియా, 28న ఢిల్లీ, 29న తిలోనియా, 30న అహ్మదాబాద్ మీదుగా ప్రయాణిస్తూ తిరిగి డిసెంబర్ 1న ముంబై చేరుకుంటుంది.

**దరఖాస్తు విధానం మరియు ఎంపిక ప్రక్రియ:**
దేశంలోని యువత కేవలం ఉద్యోగార్థులుగానే కాక ఔత్సాహిక వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు మరియు వాణిజ్యవేత్తలుగా ఎదిగి దేశాభ్యున్నతికి తమ తోడ్పాటునందించేలా చేయడం కోసం ఉద్దేశించిన ఈ ప్రత్యేక "జాగృతి రైలు" యాత్రలో పాల్గొనేందుకు ఆసక్తి గల అభ్యర్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు. 21-27 సంవత్సరాల మధ్య వయసుగల వారు అభ్యర్థులు గాను మరియు 28 సంవత్సరాల పైబడి ఎంటర్ప్రైజ్-నేతృత్వంలోని అభివృద్ధి కోసం ఉద్యమంలో చేరడానికి ఆసక్తి కలిగి హిందీ మరియు ఇంగ్లీష్ భాషలలో మంచి ప్రావీణ్యం గల వ్యవస్థాపకులు, ఔత్సాహిక పారిశ్రా మిక వేత్తలు, ఇతర నిపుణులు సమన్వయకర్తలు గాను దరఖాస్తు చేసుకోవచ్చు. కేవలం వంద రూపాయలతో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని, ఎంపికైన పిదప మాత్రమే సంబంధిత పూర్తి యాత్ర రుసుము చెల్లించవలసి ఉంటుంది. ఈ యాత్రకు మొత్తం 75 మందిని సమన్వయ కర్తలను, 425 మందిని ఔత్సాహిక అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

దించబడిన వ్యాస-రకం ప్రశ్నల శ్రేణి ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 30 కంటే ఎక్కువ మంది నిపుణుల ప్యానెల్ ద్వారా మూల్యాంకనం చేపట్టిన అనంతరం ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులను ఖరారు చేస్తారు. అభ్యర్థుల ఎంపికలో పరీక్ష-ఫలితాల కంటే కూడా వ్యక్తిగత సామర్థ్యాలు, నిబద్ధత, స్వయం-ప్రేరణ మరియు విలువలకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. కాగా ఫెసిలిటేటర్స్ దరఖాస్తులను వారి వృత్తిపరమైన అనుభవం, యువతరానికి తమ ప్రభావవంతమైన సంభాషణల ద్వారా ప్రేరణ కల్పించడం, సమన్వయ సామర్థ్యం లాంటి అంశాల ఆధారంగా మూల్యాంకనం చేస్తారు. దరఖాస్తులో పొందుపరచిన అదనపు సమాచారం మరియు అనధికారిక టెలిఫోనిక్ ఇంటర్వ్యూ ద్వారా వీరి ఎంపిక జరుగు తుంది. హిందీ మరియు ఇంగ్లీష్ భాషలలో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేందుకు https://jagritiyatra.com/registration.php మరియు https://www.jagritiyatra.com లింకును ఉపయోగించగలరు. మరేదైనా ఇతర సమాచారం మరియు సందేహ నివృత్తి కొరకు info@jagritiyatra.comకు ఈమెయిల్ ద్వారా సంప్రదించగలరు.
"యువత దేశానికి వెన్నెముక, వారు సాధించలేనిది ఏదీ లేదు" అన్న స్వామి వివేకానంద మాటల స్ఫూర్తితో, విభిన్న దృక్పథం, మెండుగా ఆత్మవిశ్వాసం, జీవితంలో రాణించాలన్న తపన కలిగి, ప్రత్యేకించి అంతగా అబివృద్ధి చెందని ద్వితీయ మరియు తృతీయ శ్రేణి నగరాలలో నివసిస్తున్న యువతీయువకులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని తమకు తాము స్వయం ఉపాధి కల్పించుకోవడంతో పాటు సమాజంలోని ఇతర యువతీయువకులకు ఉపాధి అవకాశాలను అందించి ప్రేరణగా నిలిచినప్పుడు "జాగృతి రైలు యాత్ర" లక్ష్యం చేకూరినట్లు భావించవచ్చు.

# కులగణనతోనే సామాజిక న్యాయం

■ జనగణనలో కులగణన రాజ్యాంగ అనివార్యత ■ కులగణన కోసం ఆరంభమైన దేశ వ్యాప్త ఉద్యమం ■ రాజకీయ పార్టీలు ధంద్వ వైఖరి ఇబ్బందికరం ■ సుప్రీమ్ కోర్టు సూచనలు అమలు అత్యవసరం

నేదునూరి కనకయ్య
9440245771




జనగణన ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుకు దిక్సూచిగా పనిచేస్తుంది. ప్రజాస్వామ్య దేశాల్లో సామాన్యుని సాధికారిత యువజన సాధికారిత 'మహిళా సాధికారిత సాధనకు జనగణన సమాచారాన్ని సమకూరుస్తుంది. భారత దేశంలో ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి బృహత్తర జనగణన నిర్వహిస్తారు. 2021లో జరుగవలసిన జనగణన పదే పదే వాయిదా పడుతుంది. కోవిడ్ కారణంగా భారత్ లో జనగణన వాయిదా పడినప్పటికి. అమెరికా' చైనా' బ్రిటన్ 'బంగ్లాదేశ్ నేపాల్ దేశాలు మహమ్మారికి వెరువకుండ జనగణన కార్యక్రమాన్ని పూర్తి చేసి అభివృద్ధి ప్రణాళికలను అమలు చేస్తూ ముందుకు వెళుతున్నాయి. భారత దేశములో జనగణన చేపట్టాలన్న స్వచ్ఛంధ సంస్థల పౌర సమాజం చేస్తున్న ఆందోళన ఒత్తిడిని ప్రభుత్వం పెడచెవిన పెట్టడం శోచనీయం.

**మేము ఎంతో మా వాటా అంత :** మేము ఎంతో మా వాటా అంత అన్న నినాదంతో బి' సి వర్గాలు చేస్తున్న పోరాటాలు దేశ వ్యాప్తంగా రాజ్యాదికారంలో బలహీన వర్గాల వాటా కోసం ఉద్యమాలు ఉదృతంగా సాగుతున్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగిసే దాకా వెనకబడిన వర్గాల కుల గణన వాయిదా వేయాలని ప్రభుత్వం భావించడమే జనగణనలో అసాధారణ జాప్యానికి కారణమనే వాదనలు సామాజిక రాజకీయ వేత్తలు వ్యక్తం చేస్తున్నారు.

78 సంవత్సరాల స్వాతంత్ర భారత్ లో జరిగిన అభివృద్ధి ఫలాలు ప్రజా సంక్షేమ ఫలాలు అన్ని వర్గాలకు సరైన విధంగా ఆశించిన స్థాయిలో సకూరలేదనే అంశాలు బయటపడతాయనే ఆందోళన జనగణన వాయిదాకు కారణం కావచ్చును అనే వాదనలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం జనగణన కార్యక్రమాన్ని వాయిదా వేయడం వల్ల దేశంలో పేదరికం' నిరుద్యోగం ఆర్థిక అసమానతలు 'వలసలు ' ఆకలి చావులు' లింగవివక్ష 'బాలకార్మికులు' గ్రామీణ పట్టణ వ్యత్యాసాలు ' విద్య వైద్య సౌకర్యాలు 'అవస్థాపన సౌకర్యాలు' ప్రాంతీయ అసమానతల వ్యాప్తిని తీవ్రతను అంచనా వేయలేక పోవడం వల్ల అభివృద్ధి మందగిస్తుంది.

జనగణన సమాచారం ఆధారంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ నిధులు ఇతర వనరుల కేటాయింపు నియోజక వర్గాల హొద్దుల నిర్ణయం ఎస్సీ 'ఎస్టీ' బీసీ మహిళలకు' రాజకీయ ప్రాతినిధ్యం అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన ఆర్థిక.వికేంద్రీకరణ స్థానిక సంస్థల సాధికారిత సహజవనరుల 'వినియోగం వనరుల కేటాయింపు' పంపిణీ ఏవిధంగా జరుగుతుంది అనే సమాచారం తెలుస్తుంది. గ్రామ' పట్టణ' మున్సిపల్ వార్డ్ స్థాయిలో విద్య' వైద్య తాగు' నీరు రవాణా 'రోడ్లు మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమాచారం జనగణన ద్వారా తెలుసుకోగలరు. 1990 సంవత్సరంలో భారత్ లో లింగ నిష్పత్తి దెబ్బతింటుందని జనగణన ద్వారానే తెలిసింది. గర్భములో పెరిగేది ఆడ పిల్ల అని తెలియగానే బ్రూణ హత్యాలకు పాల్పడటం వల్ల స్త్రీ' పురుష నిష్పత్తిలో అసమానతలు చోటుచేసుకున్నాయి . ప్రభుత్వం ఆడ శిశువుల హననాన్ని నిషేధించింది. భేటీ బచావో భేటీ పడావో వంటి కార్యక్రమాలకు దేశంలో ఆర్థికంగా ' పారిశ్రామికంగా వెనుకబడిన జిల్లాల గుర్తింపు స్వచ్ఛ భారత్ కార్యక్రమాలకు జనగణన ప్రేరణగా నిలిచింది. జాతీయ స్థాయిలో ప్రభుత్వ పంపిణీ వ్యవస్థకు పేదలకు ఉచిత ఆహార పంపిణీ' గ్యాస్ కనెక్షన్ 'ఆహార భద్రత చట్టానికి జనగణన వల్ల వచ్చిన సమాచారం చాలా ఉపయోగపడ్డది.

కుల గణన ఒక ప్రజాస్వామిక అవసరం .కులగణతో సామాజిక న్యాయం పంపిణీ న్యాయం సిద్ధిస్తుంది. భారత్ దేశ జనగణన బ్రిటిష్ వారు పన్నుల వసూలు కొరకు 1866 లో చేశారు. బ్రిటిష్ వారు 1931 వరకు కులాల వారి జనగణన పద్ధతిని కొనసాగించారు జనాభాలో కుల గణన చివరిసారి బ్రిటిష్ వాళ్ళ హయంలోనే జరిగింది. నేటి వరకు భారత ప్రభుత్వం దగ్గర బ్రిటిష్ వారు చేసిన కుల గణన సమాచారమే అందుబాటులో వుండంవెనక బడిన కులాల అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి వున్న నిర్లక్ష్యానికి నిదర్శనం. దేశం లోని వివిధ రకాల సామాజిక కులాల సంక్షేమ కోసం అమలవుతున్న పథకాలు రాజ్యాంగ నిర్మాణ అనంతరం అమలు అవుతున్న రిజర్వేషన్స్ గత 90 యేళ్ల నాటి కులాల డాటా ( సమాచారం) నే ప్రాతిపదికకావడం శోచనీయం.హరిజన గిరిజనులకు వారి జనాభా ఆధారంగా రిజర్వేషన్స్ అమలు చేయాలన్న రాజ్యాంగ నియమావళి మాత్రమే అమల్లో ఉంది. ,1931 నాటి జనగణన ప్రకారం బి'సి కులాల జనాభా62 శాతం ఉన్నట్లు మండల్ కమిషన్ తేల్చింది.

జనగణన ద్వార దేశ మానవ వనరుల అభివృద్ధి సామాజిక 'ఆర్థిక 'రాజకీయ 'సాంస్కృతిక పరిస్థితులు మానవాభివృద్ధి కి వనరులకు మధ్య సమతుల్యత . ఏర్పడే అవకాశం ఉంది.

దేశ వ్యాప్తంగా జనగణనలో కుల గణన చేయాలన్న డిమాండ్ ఊపదుకుంది. కుల గణన చేపట్టటానికి జనగణన అంశాలలో కుల గణన అంశాన్ని అధనంగా చేర్చితే సరిపోతుంది.అనేక పార్టీలు సామాజిక కుల సంఘాలు కుల ఆధారిత జనగణన కొరకు ఒత్తిడి చేశాయి. 2011 జనాభా లెక్కల సందర్భములో బలంగా చేసిన డిమాండ్ ను 2018 లో కులగణనకొరకు ప్రభుత్వం ఒప్పుకుంది. కేంద్ర ప్రభుత్వం సుప్రీమ్ కోర్ట్ కు కులగణన సమాచారాన్ని ఇవ్వలేమని పాలన పరమైన చిక్కులు సంక్లిష్టత ఉందని కుల గణన సమాచారాన్ని బయటకు చెప్పడం సున్నిత అంశమని అనాసక్తి వ్యక్తం చేసింది. కులగణన ద్వారా దేశములో కులతత్వం పెరుగుతుందని కుల వ్యవస్థ సుస్థిరతకు దోహద పడుతుందనే బావన కలుగుతుందని సాకులు చెబుతుంది.కేంద్ర ప్రభుత్వ వైఖరి బి ,'సి వర్గాలకు ఆశనిపాతంగా పరిణమించింది.

సార్వత్రిక ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ఆయా నియోజక వర్గాల్లో కులం ఆధారంగా జనాభా కుల ఓటర్ల ఆధారంగా అభ్యర్థులకు టికెట్లు కేటాయిస్తున్నారు. అప్పుడు కులతత్వం అడ్డు రాధా? కులగణనచేస్తేనే కుల వ్యవస్థ బలపడుతుందా? రాజకీయ పార్టీలు అవలంభిచే దంద్వ వైఖరి సరైంది కాదు.కులాల ఆధారంగా జనాభా లెక్కలు జరిగితే రిజర్వేషన్ పరిధి 50 శాతం పైగా పెంచాలన్న డిమాండ్ ఉద్రుత మౌతుంది .విద్య వైద్య రాజకీయ రంగాల్లో మరింత ప్రాతినిధ్యం పెంచాలన్న డిమాండ్ పెరుగుతుందన్న అక్కసు ప్రభుత్వానికి వుంది. అక్స్ ఫామ్ నివేదిక 2020 ప్రకారం దేశ జనాభాలో 10 శాతం దగ్గర74.3శాతం సంపద40 శాతం జనాభా దగ్గర22.9 శాతం మరో 50 శాతం జనాభాకు కేవలం2.8 శాతం సంపద వుందని పేర్కొంది. 2018 సావిత్రి భాయి పూలే జె 'ఎన్ యు' దళిత స్టడీస్ సంస్థ జరిపిన అధ్యయనంలో సంపద యాజమాన్యం అసమానతలు సామాజిక పరమైన అంశాలు అధ్యయనంలో ఇలాంటి వాస్తవాలు బయటపడ్డాయి.

సుప్రీమ్ కోర్ట్ పలు సందర్భాల్లో కొత్తగా రిజర్వేషన్స్ ఇవ్వాలంటే విశ్వసనీయమైన గణాంకాలు వుండాలని ఇది రాజ్యాంగ అనివార్యం అని ప్రభుత్వానికి సూచించింది. కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ' సెన్సెస్ కమిషనర్ కేంద్ర గణాంక కార్యాలయం జాతీయ గణాంక కమీషన్ల సమన్వయంతో జనగణనలో బాగంగా కులగణన చేపట్టడానికి కార్యాచరణ ప్రణాళికను అమలు చెయ్యాలి. ప్రభుత్వం ఆధునిక డిజిటల్ టెక్నాలజీ కృత్రిమ మేదాను ఉపయోగించి కులాల వారి డాటా సమాచారాన్ని సేకరించాలి. జాతీయ గణాంక కమీషన్కు చట్టబద్ధత స్వతంత్ర ప్రతిపత్తి కలిపించాలి. జనగణన కులగణను నిర్దిష్ట కాల వ్యవధిలో నిర్వహించే విధంగా చట్టం చెయ్యాలి.జనగణనలో కుల గణన రాజ్యాంగ అనివార్యత ఏ ఏకులాలు ఎంత మేరకు లబ్ధి పొందాయి. వాటి సామాజిక ఆర్థిక స్థితి గతులు ఏమిటి? ఆయా వ్యవస్థల్లో వారి ప్రాతినిధ్య ఎలా వుంది? రాజ్యాంగంలో వారికి ఇచ్చిన హక్కులు ఏ మేరకు నెరవేరాయి! ఉల్లంఘించబడ్డాయా? సమీక్షించాలి .జనగణన లో కులగణన చేయడం వల్ల రాజ్యాంగ లక్ష్యాలైన స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం సామాజిక ఆర్థిక పంపిణీ న్యాయం సిద్ధించి ్యం .వర్ధిల్లుతుంది సకాలములో జనగణన నిర్వహించి
సమాచారాన్ని సేకరించకపోతే పేదలకు సంక్షేమ పథకాల ఫలాలు ఎండ మావులయ్యే ప్రమాదం వుంది.

# మాయదారి బెట్టింగుల బారిన యువత

■ నిద్రాణావస్థ లో ని తల్లిదండ్రులు మేల్కొనాలి ■ తమ పిల్లలపై ప్రత్యేక నిఘా పెట్టాలి ■ తమ ఉజ్వల భవిష్యత్ ను చేజేతులారా పాడుచేసుకుంటున్నారు ■ బెట్టింగుకు పాల్పడిన యువత ఆత్మహత్య లు ■ వ్యసనం తో అమూల్యమైన జీవితం ఓ నరకకూపం



- బుగ్గన మధుసూదనరెడ్డి
9000369660

ఈ మధ్యకాలంలో జరిగిన ఒక దురదృష్టకరమైన సంఘటన ప్రతి ఒక్కరిని తీవ్రంగా కలిచివేసేలా,గుండెల్ని పిండి చేసేలా ఉంది.అదేమంటే ఓక యువకుడు వాళ్ళ నాన్న పొలం అమ్మగా వచ్చిన డబ్బులు తమ ఇంట్లో ఉన్నాయని తెలుసుకొని వాటిని ఎవరికీ తెలియకుండా తస్కరించి ఆ డబ్బులన్నీ తీసుకోని పోయి అన్ లైన్ లో బెట్టింగ్ ఆడి ఆ మొత్తం డబ్బును కర్పూర హారతిలా కరిగించి మరీ పోగొట్టాడు.ఈ దిగ్భ్రాంతికరమైన విషయాన్నీ తెలుసుకున్న ఆ కుటుంబం చాలా తీవ్ర స్థాయిలో ఆవేదన చెంది ఏమి చేయాలో పాలుపోక, చేసేదేమిలేని అగమ్యగొచర పరిస్థితుల్లో ఆ యావత్తు కుటుంబం బెట్టింగుకు పాల్పడిన ఆ యువకుడితో సహ ఆత్మహత్యకు పాల్పడి తమ అమూల్యమైన ప్రాణాలను ఉన్న ఫలంగా అనంత వాయువుల్లో కలిపేసుకోవడం అనేది మానవత్వం వున్న ప్రతి ఒక్కరి హృదయాలను తీవ్రంగా గాయపరిచేలా ఉంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.ఈ ఒక్క పెను విషాదకర సంఘటనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా కూడా అనేక చోట్ల ఇలాంటి అన్ లైన్ బెట్టింగ్ మాయాజాలం బారినపడి నేటి యువత తమ ఉజ్వల భవిష్యత్ ను చేజేతులారా తీవ్రంగా నాశనం చేసుకోవడంతో పాటు వారి కుటుంబాన్ని,వారి పరువు,ప్రతిష్టలను, మానం, మర్యాదలను సైతం బజారున పడేస్తున్నారు అనే మాట అక్షర సత్యం. అయితే ఈ సమాజంలో ఇలాంటి సంకట,క్లిష్ట పరిస్థితులు రోజు రోజుకు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోతుండటం మూలాన,ఇప్పటికయినా నేటి యువతరం తల్లిదండ్రులు తక్షణమే తమ నిద్రాణావస్థ నుండి మేల్కొని తమ పిల్లల జీవన శైలిపై నిత్యం ఒక ప్రత్యేక నిఘా పెట్టాల్సిన గురుతర బాధ్యత వారి భుజస్కందాలపై ఎంతైనా వుంది.లేకపోతే నేటి యువత ఇలాగే అటు అన్ లైన్ లో బెట్టింగు ఆడటానికి పూర్తిగా అలవాటు పడిపోయి తమ విలువైన చదువును ఆటకెక్కించడంతో పాటు, ఇటు తమ తల్లిదండ్రులకు తీవ్ర ఆవేదనను,ఎనలేని వ్యథను మిగిల్చే దారుణ,దౌర్భాగ్య పరిస్థితులను కల్పించడం తథ్యం. ఎందుకంటే ' మనకు వచ్చిన ఏదేని రోగాన్ని పట్టించుకోకుండా కాలాయాపన చేస్తే అది ఏ స్థాయిలో కాస్త ముదిరి పాకాన పడి చివరకు అది మన నిండు ప్రాణాలకు ఎలా ముప్పు తెచ్చిపెడుతుందో ' ఆ తరహాలో తమ పిల్లలు తెలిసో తెలియకో అన్ లైన్ లో బెట్టింగులకు పాల్పడి ఉంటే తక్షణమే వారిని ఆ బెట్టింగ్ మాయాజాలం నుంచి బయటపడవేసే చర్యలకు ప్రతి యువత తల్లిదండ్రులు నడుం బిగించాలి. అలాకాకుండా ఏ మాత్రం అశ్రద్ధ వహించిన అది మొదటికే మోసంగా పరిణమించి, తద్వారా వారు ఆ వ్యసనం బారిన పడి తమ అమూల్యమైన జీవితాన్ని ఓ నరకకూపంగా చేసుకోవడం తథ్యం.కాబట్టి నేటి యువత తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో నిత్యం ఎంతో అప్రమత్తంగా వ్యవహరిస్తూ వారి ప్రతి కదలికను క్షుణ్ణంగా పరిశీలిస్తూ ముమ్ముందుకు వెళ్ళాలే తప్ప, పొరపాటున తమ పిల్లలు ఈ అన్ లైన్ బెట్టింగులకు బలి అయిపోతున్నారు అనే విషయాన్నీ కనిపెట్టలేకపోతే మాత్రం తమ పిల్లలను ఈ బెట్టింగు మాయదారి జూదం నుంచి కాపాడుకోలేని దయనీయ,దౌర్భాగ్య పరిస్థితిని వారు కొనితెచ్చుకున్నవారవడం తథ్యం.ఇందులో ఎలాంటి సందేహానికి తావులేదు.

ఏదిఎమైన ప్రస్తుత సమాజంలో ఈ అన్ లైన్ బెట్టింగ్ వ్యవహారం చాప కింద నీరులా విస్తరించడమే కాదు,ఓ నాగుపాములా జడలు విప్పి కోరలు చాచి నాట్యం చేస్తున్న ఈ అత్యంత అపాయకరమైన పరిస్థితుల నేపథ్యంలో నేటి యువత తల్లిదండ్రులు తమ పిల్లలను అత్యంత క్రమశిక్షణతో పెంచడమే కాదు వారికి చదువు,లోకజ్ఞానం తప్ప మరో దానిపై ద్యాస పెట్టకుండా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఒక గొప్ప గురుతర బాధ్యత ఇక వారి సురక్షితమైన హస్తాలలోనే వుంది అనే మాటలో ఏ మాత్రం అవాస్తవం లేదు.ఏమైనా ఈ మధ్యకాలంలో ఏ పత్రిక తిరిగేసిన ఏదో ఓక మూలాన ఈ బెట్టింగు జాడ్యం వల్ల యువత పాడైపోయిన,బ్రష్టు పట్టిన ఉదంతాలు వెలుగులోకి వచ్చిన వార్తలు మనకు తరచుగా తటస్థపడుతుండటం అనేది ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి ఏ మాత్రం ఆరోగ్యకరమైన పరిణామం కాదు అనే మాట నూటికి నూరుపాళ్ళు పచ్చి నిజం.అన్నింటికి మించి ఈ అన్ లైన్ బెట్టింగులకు నేటి యువతను ఆమడ దూరంలో పెడదాం!వారి ఉజ్వల భవిష్యత్ కు బంగారు బాటలు వేద్దాం! ఇక అన్ లైన్ బెట్టింగుకు శాశ్వతంగా చరమగీతం పాడేలా గట్టి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మాత్రం ముమ్మాటికీ నేటి యువత తల్లిదండ్రులదే.అందుకు పోలీస్ డిపార్ట్మెంట్ వారు సైతం ఈ అన్ లైన్ బెట్టింగు పీడ విరగడ అయ్యేలా తమ వంతుగా సహాయసహకారాలు అందిస్తే మాత్రం ఇక ఈ అన్ లైన్ బెట్టింగుకు చాలా సంపూర్ణ స్థాయిలో ఫుల్ స్టాప్ పడేందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు కాక తావు లేదు.జైహింద్! మేరా భారత్ మహాన్!

# దీపావళి మిఠాయి పేరు 'మోడీ లడ్డూ'

పాట్నా: ప్రధాని నరేంద్ర మోడీపై అభిమానంతో ఓ స్వీట్షాప్ వ్యాపారి తాను తయారుచేసే లడ్డూలకు ఏకంగా ఆయన పేరు పెట్టి విక్రయిస్తున్నారు. దాదాపు పదేళ్లుగా ఈ విక్రయాలు చేస్తుండటం గమనార్హం. బిహార్లోని సంజీవ్శర్మ ఓ స్వీట్షాప్ వ్యాపారి. ఆయనకు ప్రధాని మోడీ అంటే ఎంతో అభిమానం. దీంతో మోడీ మొదటిసారి ప్రధానిగా బాధ్యతలు తీసుకున్నప్పుడు రాయల్ లడ్డూలకు 'మోదీ లడ్డూ' అని పేరు పెట్టాడు. ఈ లడ్డూలతో సంజీవ్ శర్మకు మంచి పేరు వచ్చింది. అయితే ఈ దీపావళికి మోదీ లడ్డూలను మరింత ప్రత్యేకంగా చేయాలనుకున్నారు. అందుకనే దీపావళి సందర్భంగా తయారుచేసే లడ్డూలలో పవిత్రమైన గంగాజలాన్ని కలుపుతున్నట్లు ఆ వ్యాపారి ప్రకటించారు. మోడీ మొదటిసారి ప్రధాని అయినప్పుడు ఆయన గౌరవార్థం మోదీ లడ్డూలను తయారుచేశాం. ఈ లడ్డూలకు ఎంతో ప్రజాదరణ రావడంతో పాటు నాకు ఎంతో పేరు వచ్చింది. ఈ లడ్డూల తయారీలో దేశీయంగా తయారైన నెయ్యి, కుంకుమపువ్వు, బాదం, పిస్తాలను ఉపయోగిస్తాం. ప్రధాని మోదీ వారణాసి ఎంపీ. కాబట్టి ఈ దీపావళికి ప్రత్యేకంగా పవిత్రమైన గంగాజలంతో మోదీ లడ్డూలను తయారుచేస్తున్నాం. ఈ లడ్డూలతో గంగా, యమున, సరస్వతి నదుల నాగరికతను ప్రపంచ వ్యాప్తంగా గట్టిగా వ్యాప్తి చేయాలనేది నా ఉద్దేశం' అని సంజీవ్శర్మ పేర్కొన్నారు. ఈ లడ్డూలకు ఎంతో ప్రజాదరణ రావడంతో పాటు నాకు మంచి పేరు కూడా వచ్చిందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వారణాసి పార్లమెంట్ సభ్యులు కాబట్టి.. ఈ దీపావళికి ప్రత్యేకంగా పవిత్రమైన గంగాజలంతో మోడీ లడ్డూలను తయారు చేస్తున్నామని స్వీట్ షాప్ వ్యాపారి సంజీవ్ శర్మ పేర్కొన్నారు.





ఢిల్లీ: ఉక్రెయిన్, పశ్చిమాసియాలో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. ఆయా ప్రాంతాల్లో శాంతి స్థాపన దిశగా కృషి చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. భారత్- జర్మనీ 7వ 'ఇంటర్ గవర్నమెంటల్ కన్సల్టేషన్స్' చర్చల్లో భాగంగా భారత్ పర్యటనకు వచ్చిన జర్మన్ ఛాన్సలర్ ఒలాఫ్ స్కోల్జ్తో ఢిల్లీలో భేటీ సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్- రష్యా మధ్య సుదీర్ఘంగా యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో ఈ సమస్యకు పరిష్కారం దిశగా భారత్ చొరవ చూపాలని ఒలాఫ్

# ప్రపంచ శాంతికి భారత్ కట్టుబడి ఉంది

● యుద్ధాలతో సమస్యలు పరిష్కారం కావు ● యుద్ధాల వల్ల సమస్యలు పరిష్కారమవుతాయని భారత్ ఎప్పటికీ విశ్వసించదు ● భారతీయులకు వీసాలు 20వేల నుంచి 90 వేలకు పెంచిన జర్మనీ ● ప్రధాని నరేంద్ర మోడీ

విజ్ఞప్తి చేశారు. " ఉక్రెయిన్, పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయి. వీలైనంత త్వరగా వీటికి పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా కృషి చేసేందుకు భారత్ సిద్ధంగా ఉంది. యుద్ధాల వల్ల సమస్యలు పరిష్కారమవుతాయని భారత్ ఎప్పటికీ విశ్వసించదు" అని మోదీ పేర్కొన్నారు. మరోవైపు 20వ శతాబ్దంలో ఏర్పాటైన గ్లోబల్ ఫోరమ్లు 21 శతాబ్దపు సవాళ్లను పరిష్కరించడానికి సరిపోవని మోడీ అభిప్రాయపడ్డారు. ఐక్యరాజ్య సమితి భద్రతామండలితో సహా పలు అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రతిపాదనలతో స్కోల్జ్ కూడా ఏకీభవించారు. అంతకుముందు ఇంటర్ గవర్నమెంటల్ కన్సల్టేషన్స్ సదస్సును ప్రారంభించిన మోదీ.. ప్రపంచ వ్యాప్తంగా ఉద్రిక్తతలు, విభేదాలు ముసురుకున్నప్పటికీ భారత్, జర్మనీల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఇరుదేశాల అభివృద్ధికి బలమైన పునాదిగా మారిందని పేర్కొన్నారు. ఈ రెండు దేశాల మధ్య భాగస్వామ్యం కేవలం లావాదేవీలకే పరిమితం కాలేదని, రెండు బలమైన ప్రజాస్వామ్య దేశాల పరివర్తనకు నిదర్శనంగా నిలిచిందని చెప్పారు. జర్మనీ ప్రకటించిన 'ఫోకస్ ఆన్ ఇండియా'ను ప్రధాని మోడీ స్వాగతించారు. ఇరుదేశాల భాగస్వామ్యాన్ని మరింత విస్తృతం చేయాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

**వీసాలు పెంచిన జర్మనీ:** నైపుణ్యం కలిగిన భారత శ్రామిక శక్తి కోసం వీసాల సంఖ్యను పెంచేందుకు జర్మనీ నిర్ణయించింది. ఈ సంఖ్యను 20వేల నుంచి 90వేలకు పెంచిందని ప్రధాని మోడీ తాజాగా వెల్లడించారు. 18వ ఆసియా పసిఫిక్ కాన్ఫరెన్స్ ఆఫ్ జర్మన్ బిజినెస్లో ప్రధాని మాట్లాడుతూ.. రాబోయే 25ఏళ్లకు వికసిత్ భారత్ కోసం రోడ్మ్యాప్ రూపొందించామని ఈ సందర్భంగా తెలిపారు. "ఫోకస్ ఆన్ ఇండియా పేరిట జర్మనీ క్యాబినెట్ ఒక పత్రాన్ని విడుదల చేయడం ఆనందంగా ఉంది. నైపుణ్యం కలిగిన భారతీయ ఉద్యోగులకు వీసాల సంఖ్యను 20 వేల నుంచి 90 వేలకు పెంచాలని జర్మనీ నిర్ణయించింది. భారత శ్రామిక శక్తిపై జర్మనీ ఉంచిన విశ్వాసం అద్భుతం. ఈ నిర్ణయం ఆ దేశ వృద్ధికి దోహదం చేస్తుంది. భారత్ తయారీ కేంద్రంగా మారింది" అని ప్రధాని మోదీ అన్నారు. మూడురోజుల పర్యటనలో భాగంగా గురువారం జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్ భారత్కు వచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో సమావేశం నిర్వహించుకుంటున్నామని వ్యాఖ్యానించారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థిక వ్యవస్థ అని కొనియాడారు.

### ఢిల్లీలో గాలి కాలుష్యం వల్ల

# మార్నింగ్ వాక్ మానేశాం

● సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ● కేంద్రంతో పాటు పంజాబ్, హర్యానా సర్కార్ లకు సుప్రీంకోర్టు నోటీసులు ● కాలుష్య నియంత్రణ మండలికి అక్షింతలు వేసిన సుప్రీంకోర్టు




ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం కమ్మేయడంతో రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తుంది. ఎన్ని కఠిన చర్యలు తీసుకున్నప్పటికీ కాలుష్యం మాత్రం తగ్గిపోవడం లేదు. కాలానుగుణంగా పెరుగుతున్న కాలుష్యం అక్కడి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఇదే విషయంపై భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టులో విలేకరులతో సీజేఐ మాట్లాడుతూ.. పెరుగుతున్న వాయు కాలుష్యం వల్ల మార్నింగ్ వాక్కు వెళ్లడం కూడా మానేసినట్లు వెల్లడించారు. సాధారణంగా తాను ఉదయం 4 నుంచి 4.15 గంటల ప్రాంతంలో వాకింగ్కు వెళ్తానని చెప్పారు. ప్రస్తుతం బయటి వాతావరణంలో గాలి నాణ్యత బాగా క్షీణించినందున ఉదయాన్ని బయటకు వెళ్లకపోవడం మంచిదని తన వ్యక్తిగత డాక్టర్ సలహా ఇచ్చారని సీజేఐ డీవై చంద్రచూడ్ తెలిపారు. ఇంట్లో ఉండటం వల్ల శ్వాసకోశ వ్యాధులకు దూరంగా ఉండొచ్చని చెప్పినట్లు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు. ఇక, గడిచిన వారం రోజులుగా ఢిల్లీలో గాలి నాణ్యత దారుణంగా పడిపోయింది. దీంతో దేశంలోనే అత్యంత అధ్వానమైన గాలి నాణ్యతను ఢిల్లీలో నమోదు అయింది. రాష్ట్రాలు అవసరమైన కాలుష్య నిరోధక చర్యలను పాటించకపోవడంపై కేంద్ర ప్రభుత్వంతో పాటు పంజాబ్, హర్యానా సర్కార్ లకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఏ అమానుల్లా, జస్టిస్ ఏజీ మసీహ్లతో కూడిన సుప్రీం ధర్మాసనం పంజాబ్, హర్యానా రాష్ట్రాల ప్రభుత్వాలకు పంట వ్యర్థాలను కాల్చడాన్ని అరికట్టడానికి ఎలాంటి ప్రయత్నాలు చేస్తున్నాయని ప్రశ్నించింది. ఈ రెండు రాష్ట్రాల నుంచి వచ్చే విషపూరిత పొగలు తరచుగా ఢిల్లీలో గాలి నాణ్యత క్షీణించేలా చేస్తుందని మండిపడ్డారు. అలాగే, రాజధాని ఏరియాలో కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఏర్పాటైన సంస్థ తన టార్గెట్ ను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఎయిర్ క్వాలిటీ ప్యానెల్ కు సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసింది.

**బయట తిరగొద్దు – కేంద్ర ఆరోగ్యశాఖ హెచ్చరికలు జారీ**: దేశ రాజధానితో సహా వివిధ ప్రాంతాల్లో వాయు కాలుష్యం తీవ్రతరం అవుడడంతో వివిధ రాష్ట్రాల్లోని వైద్యారోగ్య శాఖలకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ పలు హెచ్చరికలు జారీ చేసింది. బహిరంగ ప్రదేశాల్లో ఉదయపు నడక, క్రీడలు వంటి వాటికి దూరంగా ఉండాలని పేర్కొంది. 'వాయు కాలుష్యం తీవ్రతరమై అనారోగ్య పరిస్థితులకు దారితీస్తోంది. కాబట్టి బహిరంగ ప్రదేశాల్లో క్రీడలు ఆడటం, ఉదయపు నడకకు వెళ్లడం వంటివి పరిమితం చేయాలి. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, పిల్లలు, వృద్ధులు, ట్రాఫిక్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ఈ ఆందోళనల దృష్ట్యా 'వాతావరణ మార్పు- మానవులపై ప్రభావం' జాతీయ కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు అవగాహన కలిగించాలి. వాయు కాలుష్య సంబంధిత వ్యాధులను ట్రాక్ చేసే నిఘా వ్యవస్థలతో భాగ స్వామ్యాన్ని పెంచాలి. పంట వ్యర్థాలను కాల్చడం, పండగ సమయంలో బాణాసంచా వినియోగం, వ్యక్తిగత వాహనాలపై ప్రయాణించడం, డీజిల్ ఆధారిత జనరేటర్లపై ఆధారపడటం వంటివి తగ్గించడం అతిముఖ్యమైన చర్యలు. వ్యక్తులు ప్రభుత్వ యాప్ ద్వారా గాలి నాణ్యతను పర్యవేక్షించాలి. ఇప్పటికే శ్వాసకోశ, హృదయ సంబంధ సమస్యలతో బాధపడుతున్నవారు కాలుష్యం ఎక్కువగా ఉండే సమయాల్లో బహిరంగ కార్యకలాపాలను తగ్గించాలి' అని ఆరోగ్యమంత్రిత్వ శాఖ పేర్కొంది.

# మోడీ నిర్ణయాలు అమోఘం

● 'కెనడాస్ వారెన్ బఫెట్' ప్రేమ్ వాట్సా ప్రశంసలు ● భారత్ లో 7 బిలియన్ల డాలర్ల పెట్టుబడి కలిగి ఉన్న వాట్సా ● పెట్టుబడులను రెట్టింపు చేయడానికి సిద్ధంగా ఉన్నా ● ఫెయిర్ఫాక్స్ సీఈవో ప్రేమ్ వాట్సా ప్రకటన



ఢిల్లీ: వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతదేశ ఆర్థిక వ్యవస్థపై ప్రపంచ పెట్టుబడిదారులకు విశ్వాసం పెరుగుతోంది. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీసుకుంటున్న చర్యలపై ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామికవేత్తలు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. ఈ క్రమంలోనే 'కెనడాస్ వారెన్ బఫెట్'గా పేరు తెచ్చుకున్న, ఫెయిర్ఫాక్స్ ఫైనాన్షియల్ హోల్డింగ్స్ సీఈఓ ప్రేమ్ వాట్సా ప్రధాని మోడీని అభినందించారు. భారతదేశం రెండంకెల ఆర్థిక వృద్ధిని సాధించగల సామర్థ్యంపై తన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి ఇది అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాద్లో జన్మించిన ప్రేమ్ వాట్సా, ఇప్పుడు టొరంటోలో 97 బిలియన్ డాలర్ల కంపెనీకి నాయకత్వం వహిస్తున్నారు. దక్షిణ కొరియా, జపాన్, చైనా వంటి దేశాలు చాలా కాలం పాటు ఈ ఘనతను సాధించాయని ఆయన గుర్తు చేశారు. ఇటీవల భారతదేశ పర్యటన సందర్భంగా, వాట్సా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా వంటి ఆయన కార్యక్రమాలను అత్యుత్తమమైనవిగా పేర్కొంటూ ప్రశంసించారు. మోదీ నాయకత్వంలో భారతదేశం 10% వార్షిక ఆర్థిక వృద్ధిని అందించగలదని ప్రేమ్ వాట్సా విశ్వాసం వ్యక్తం చేశారు. భారతదేశంలో తెలివైన, కష్టపడి పనిచేసే వ్యక్తులు పుష్కలంగా ఉన్నారని, ఈ లక్ష్యాన్ని సాధించడం సాధ్యమవుతుందని వాట్సా ఉద్ఘాటించారు. యుఎస్కి ఉన్నది ఉచిత సంస్థ. భారతదేశం దానిని స్పీడ్లో పొందుతోంది. మేక్ ఇన్ ఇండియా, స్టార్ట్అప్ ఇండియా ఈ కార్యక్రమాలన్నీ ప్రధానమంత్రిచే అత్యద్భుతమైనవి. మరియు ప్రధానమంత్రి 10% ఆర్థిక వృద్ధిని అందిస్తారని నేను భావిస్తున్నాను అని ఆయన ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. భారతదేశం కోసం తన 2047 లక్ష్యాలను చేరుకోవడానికి ప్రధానికి సహాయపడుతుంది. కొరియా, జపాన్, తైవాన్ దశాబ్దాలుగా చేశాయి. ఇక్కడ చాలా మంది తెలివైన, కష్టపడి పనిచేసే వ్యక్తులు ఉన్నారు. మోదీ నాయకత్వంలో ఎవరూ దానిని సాధించలేకపోవడానికి కారణం లేదన్నారు. భారతదేశంలో 7 బిలియన్ల డాలర్ల పెట్టుబడి పోర్ట్ఫోలియోను కలిగి ఉన్న వాట్సా, ఆ మొత్తాన్ని రెట్టింపు చేయడానికి కట్టుబడి, ప్రధాని మోదీ పట్ల తన అభిమానాన్ని వ్యక్తం చేశారు. తనను తాను అభిమానిగా అభివర్ణించుకున్నారు. మోదీ దేశంలో వ్యాపారాన్ని మరింత సులభతరం చేస్తారని నమ్ముతున్ననన్నారు. అధిక వృద్ధిని సాధించడానికి, వాట్సా భారతదేశంలో వ్యాపారాన్ని సులభతరం చేయడానికి ప్రాధాన్యత ఇవ్వడం శుభపరిణామం అన్నారు. హైదరాబాద్లో జన్మించిన ప్రేమ్ వాట్సా, ఐఐటీ-మద్రాస్ పూర్వ విద్యార్థి, కెనడాకు వలస వచ్చిన తర్వాత 1980లలో ఫెయిర్ఫాక్స్ను స్థాపించారు. కంపెనీ ఉత్తర అమెరికా, లాటిన్ అమెరికా, యూరప్, ఆసియా, పశ్చిమ ఆసియా అంతటా బహుళ బీమా వ్యాపారాలను కలిగి ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా స్థిరాస్తి, ప్రమాద బీమా కంపెనీలలో అతిపెద్ద పెట్టుబడిదారులలో ఒకటిగా నిలిచింది.

### మహారాష్ట్ర ఎన్నికల వేళ

# టెంపోలో 138 కోట్ల విలువైన బంగారం

● పూణె వద్ద పోలీసుల తనిఖీల్లో భారీ బంగారం పట్టివేత ● పోలీసులు, ఆదాయపు పన్ను అధికారుల సంయుక్త విచారణ ● పోలీసుల అదుపులో టెంపో డ్రైవర్



పుణె: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పూణె పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీల్లో రూ.138 కోట్ల విలువైన బంగారాన్ని గుర్తించారు. టెంపోలో ఈ బంగారం దొరికింది. బంగారాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు విచారణ ప్రారంభించారు. రాష్ట్రంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున జిల్లాల సరిహద్దుల్లో వాహనాలను తనిఖీ చేస్తున్నారు. చెక్పాయింట్లో తనిఖీ చేయగా ఈ బంగారం దొరికింది. ముంబై నుంచి టెంపో డ్రైవర్ బంగారాన్ని తీసుకెళ్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. 138 కోట్ల విలువైన బంగారం ఎవరిది? దీనిపై పోలీసులు, ఆదాయపన్ను శాఖ బృందాలు సంయుక్తంగా విచారణ జరుపుతున్నాయి.

**సతారా రోడ్డుపై పోలీసుల చర్య:** పూణె పోలీసులు సతారా రోడ్డులో పోలీసులు వాహనాలు చెక్ చేస్తున్నారు. ఓ వాహనం అనుమానాస్పదంగా కనిపించడంతో తనిఖీ నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉండగా.. రూ.138 కోట్ల విలువైన బంగారం రికవరీ కావడం కలకలం రేపింది. ఈ బంగారం ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరు తీసుకొచ్చారు? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇప్పుడు పూణె పోలీసులు దీనిపై విచారణ చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం 9 గంటల ప్రాంతంలో రూ.138 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు బయటపడ్డాయి. నగలు నింపిన తెల్లటి బ్యాగు కనిపించింది. బంగారాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నారు.

### జమ్మూ కశ్మీర్లో ఉగ్రవాద దాడులపై

# కేంద్ర ప్రభుత్వం జవాబు చెప్పాలి

● శాంతి భద్రతలను నెలకొల్పడంలో ఎన్డీఏ ప్రభుత్వం విఫలం ● ప్రజలు ప్రమాదపు నీడలో జీవిస్తున్నారు ● పిరికిపందల దాడిలో జవాన్ల వీరమరణం బాధాకరం ● ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ



ఢిల్లీ:జమ్మూకశ్మీర్లో జరిగిన ఉగ్రదాడులపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్నిటార్గెట్ చేశారు. కశ్మీర్లో శాంతి భద్రతలను నెలకొల్పడంలో ఎన్డీఏ ప్రభుత్వ విధానాలు విఫలమయ్యాయని ఆరోపించారు. ఉగ్రవాద కార్యకలాపాలు, సైనికులపై దాడులు, పౌరుల హత్యల కారణంగా ఈ రాష్ట్రం ప్రమాదపు నీడలో జీవిస్తోందని పేర్కొన్నారు. సైనిక వాహనంపై జరిగిన పిరికిపంద దాడిలో మన వీర జవాన్లు వీరమరణం పొందారనే వార్త చాలా బాధాకరం. ఈ దాడిలో ఇద్దరు కూలీలు కూడా ప్రాణాలు కోల్పోయారు. అమరవీరులకు నివాళులు అర్పిస్తున్నాను. మృతుల కుటుంబాలందరికీ నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను." అని ఆయన ట్వీట్లో రాసుకొచ్చారు. శాంతి భద్రతలను నెలకొల్పడంలో కేంద్రం విధానాలు పూర్తిగా విఫలమయ్యాయని రాహుల్ ఆరోపించారు. ఉగ్రవాద దాడుల కారణంగా రాష్ట్రం ముప్పులో ఉందని తెలిపారు. "ప్రభుత్వం తక్షణమే జవాబుదారీతనం వహించాలి. లోయలో శాంతిని పునరుద్ధరించాలి. సైన్యం, పౌరులకు భద్రత కల్పించాలి." అని పేర్కొన్నారు.


# బిన్ లాడెన్ అడ్డాలో ఉగ్రవాద శిబిరం



కరాచీ: ప్రపంచం ఆశ్చర్యపోయేలా పాకిస్థాన్ భారీ ఎత్తున ఉగ్రవాద సంస్థను అబోటా బాద్లో నడుపుతోంది. ఈ విషయాన్ని భారత ఇంటెలిజెన్స్ టీమ్ పసిగట్టింది. ఈ ఉగ్ర క్యాంప్ను ఏకంగా సైన్యంలోని కీలక జనరల్ దీన్ని పర్యవేక్షిస్తున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని ఓ జాతీయ ఆంగ్లపత్రిక కథనం ప్రచురించింది. నిషేధిత ఉగ్ర సంస్థలు లష్కరే తోయిబా, జైషే మహమ్మద్, హిజ్బుల్ ముజాహిద్దీన్లు కలిసి ఏకంగా పాక్ సైనిక స్థావరం పక్కనే ఓ మెగా టెర్రర్ క్యాంప్ను ఏర్పాటు చేశాయని తెలిపింది. ఇందులోకి అనుమతి లేకుండా బయటి వ్యక్తులు అడుగు పెట్టడం అంత ఈజీ కాదని చెప్పుకొచ్చింది. ఇక, పాక్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీకి చెందిన ఓ గుర్తు తెలియని జనరల్ ఈ టెర్రర్ క్యాంప్ ను పర్యవేక్షిస్తున్నారు. ఇక్కడ యువకులు, యువతులకు ఆయుధ వినియోగంతో పాటు ఇతర ఉగ్ర కార్యకలాపాల్లోనూ ట్రైనింగ్ ఇస్తున్నారు. గతంలో అబోటాబాద్లోని ఓ సేఫ్ హౌస్లోనే అల్ఖైదా ఉగ్ర సంస్థ నాయకుడు బిన్ లాడెన్ దాక్కొన్నాడు. 2011 మే నెలలో అమెరికా కమాండోలు రహస్యంగా హెలికాప్టర్లలో ఇక్కడికి చెరుకుని లాడెన్ను చంపివేయడంతో ప్రపంచం మొత్తం షాక్ అయింది. ఆ తర్వాత పాకిస్తాన్ ఆ ఇంటిని పూర్తిగా కూల్చివేసింది. అయితే, ఇప్పుడు అదే స్థలంలో కొత్తగా ఉగ్రవాద శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఈ ప్రదేశంపై మరింత స్పష్టత రావాల్సి ఉంది అని ఇండియన్ ఇంటెలిజెన్స్ వెల్లడించింది. టెర్రర్ చీఫ్లు హాఫీజ్ సయీద్, మసూద్ అజర్, సయ్యద్ సలాహుద్దీన్లు ఈ క్యాంప్ను సందర్శించినట్లు పేర్కొనింది. ఇది పాకిస్థాన్లోనే అతి పెద్ద టెర్రర్ క్యాంప్గా గూఢచారి అధికారులు భావిస్తున్నాయి. లష్కరే, జైషే, హిజ్బుల్ సంస్థలు సంయుక్తంగా ఇక్కడే నియామకాలు చేపడుతున్నట్లు సమాచారం. కొన్నాళ్లుగా జమ్మూ కశ్మీర్లో టెర్రరిస్టుల దాడులు పెరిగిపోవడంతో అబోటాబాద్లో ఉగ్ర శిబిరం విషయం బయటకు రావడం గమనార్హం.

# కమల గెలిస్తే చైనాకు పగ్గాలుండవ్

### రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ట్రంప్ సెటైర్లు



వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్నవేళ ఉపాధ్యక్షురాలు, కమలాహారిస్పైమాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వ్యక్తిగత విమర్శలకు దిగారు. ఆమె అధికారంలోకి వస్తే చైనా ఆడేసుకుంటుందని ఎద్దేవా చేశారు. ప్రచారంలో భాగంగా ట్రంప్ ఓ రేడియో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా హోస్ట్ మాట్లాడుతూ. "ఒకవేళ కమలాహారిస్ విజయం సాధిస్తే ఆమె చైనా అధినేత షీ జిన్పింగ్తో చర్చలు జరపాల్సి ఉంటుంది. అప్పుడు ఆమెతో జిన్పింగ్ ఎలా వ్యవహరిస్తారు?" అని ట్రంప్ను ప్రశ్నించారు. దీనికి మాజీ అధ్యక్షుడు బదులిస్తూ.. 'ఓ చిన్న పిల్ల మాదిరిగా ఆమెను చూస్తారు' అంటూ వ్యాఖ్యానించారు. "ఆమెను చిన్న పిల్లను చేసి చాక్లెట్లను లాగేసినట్లు మనదంతా దోచుకుంటారు. ఏం జరుగుతుందో కూడా ఆమెకు అర్థం కాదు. చెస్ను అప్పుడే మొదలుపెట్టిన ఆటగాడితో గ్రాండ్ మాస్టర్ ఆడితే ఎలా ఉంటుందో.. వారిద్దరి (కమలా హారిస్-జిన్పింగ్) చర్చలు కూడా అలాగే ఉంటాయి" అంటూ ట్రంప్ ఎద్దేవా చేశారు. ఆమెకు మరో నాలుగేళ్లు అధికారిమిస్తే ప్రజల జేబులన్నీ ఖాళీ చేస్తారంటూ దుయ్యబట్టారు.

# ట్రూడో 28లోగా రాజీనామా చేయాలి

### సొంత పార్టీ ఎంపీల అల్టిమేటం



అట్టావా: భారత్పై కయ్యానికి కాలు దువ్వుతున్న కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోకు సొంత పార్టీలోనే అసమ్మతి సెగ తగిలింది. ఆయన వెంటనే పదవికి రాజీనామా చేయాలని పలువురు లిబరల్ ఎంపీలు డిమాండ్ చేశారు. ఈ నెల 28లోగా దీనిపై నిర్ణయం తీసుకోవాలని అల్టిమేటం ఇచ్చారు. బుధవారం నిర్వహించిన పార్టీ అంతర్గత భేటీలో అసమ్మతి సభ్యులు గళం విప్పారు. నేరుగా ట్రూడోపై తమ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఏడాది జూన్, సెప్టెంబరుల్లో జరిగిన ప్రత్యేక ఎన్నికల్లో లిబరల్ పార్టీకి కంచుకోట వంటి రెండు నియోజకవర్గాలను కోల్పోయింది. ట్రూడో నాయకత్వంలో పార్టీ రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొనే అవకాశం ఉందని సర్వేలు కూడా సూచించాయి. ఈ పరిస్థితికి ట్రూడో వైఖరే కారణమని సమావేశంలో ఎంపీలు మండిపడ్డారు. ట్రూడో రాజీనామా చేయాలంటూ బ్రిటిష్ కొలంబియా ఎంపీ ప్యాట్రిక్ వీలర్ ప్రతిపాదించిన తీర్మానంపై మొత్తం 153 మంది లిబరల్ ఎంపీల్లో 24 మంది సంతకాలు చేశారని, ఈ నెల 28 వరకూ డెడ్లైన్ విధించినట్లు సీబీసీ న్యూస్ వర్గాలు తెలిపాయి. ఇది కొంతకాలంగా రగులుతున్న అంశమేనని, ఇప్పటికైనా వారు దీనిని బయటపెట్టడం అవసరమని ఇమిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ పేర్కొన్నారు.

# అమెరికాకు డొనాల్డ్ ట్రంప్ ముప్పు

### 23 మంది నోబెల్ బహుమతి గ్రహీతల లేఖలు



వాషింగ్టన్: అమెరికాలో అధ్యక్ష ఎన్నికలకు ముందు డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి, ఉపాధ్యక్షురాలు కమలా హారిస్కు 23 మంది నోబెల్ బహుమతి ఆర్థికవేత్తల మద్దతు లభించింది. ఆర్థిక వ్యవస్థపై కమలా హారిస్ విధానాలను 228పదాల లేఖలో ఆర్థికవేత్తలు ప్రశంసించారు. కమలావిధానాలు చాలా బాగున్నాయన్నారు. జూన్లో, 15మంది నోబెల్ బహుమతి ఆర్థికవేత్తలు అధ్యక్షుడు బిడెన్ను ప్రశంసించారు. ఈ ఏడాది నోబెల్ గ్రహీతలు సైమన్ జాన్సన్, మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన డారన్ అసెమోగ్లులు కూడా ఉన్నారు. ఆర్థిక విధానాలపై మనందరికీ భిన్నమైన అభిప్రాయాలు ఉన్నాయని ఆర్థికవేత్తలు లేఖలో రాశారు. అయితే ట్రంప్ కంటే కమలా హారిస్ ఆర్థిక ఎజెండా మెరుగ్గా ఉందని మేము నమ్ముతున్నామని. పేర్కొన్నారు.

# మస్క్-పుతిన్ మధ్య రహస్య సంబంధాలు



వాషింగ్టన్: ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ రష్యా అధ్యక్షుడు పుతిన్ తో టచ్లో ఉన్నారట. 2022 చివరి నుంచి ఈ సంబంధాలు కొనసాగిస్తున్నారని వాల్స్ట్రీట్ జర్నల్ కథనం వెల్లడించింది. వారిద్దరి మధ్య వ్యక్తిగత అంశాలతో పాటు అంతర్జాతీయ పరిస్థితులు చర్చకు వచ్చినట్లు పేర్కొంది. చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్కు అనుకూలంగా మస్క్తో పుతిన్ మాట్లాడినట్లు తెలుస్తోంది. తైవాన్ మీదుగా స్టార్లింక్ శాటిలైట్లను యాక్టివేట్ చేయొద్దని చెప్పినట్లు తెలిపింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల వేళ.. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్నకు మస్క్ మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ తరుణంలో ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఉక్రెయిన్-రష్యా యుద్ధం వేళ.. స్టార్లింక్ టర్మినల్స్ను రష్యాకు మస్క్ విక్రయించాడంటూ విమర్శలు వ్యక్తమయ్యాయి. అయితే అవన్నీ తప్పుడు ఆరోపణలని ఈ టెస్లా సీఈఓ తోసిపుచ్చారు. అయితే రష్యా అధ్యక్షుడితో సంబంధాలు దేశ భద్రతాపరమైన సమస్యలు లేవనెత్తొచ్చని పలువురు ఆందోళన వ్యక్తంచేశారు. ఈ కుబేరుడికి చెందిన స్పేస్ ఎక్స్ సహా పలు సంస్థలు యూఎస్ మిలటరీ, ప్రభుత్వ ఏజెన్సీలతో విస్తృతమైన వ్యాపార లావాదేవీలు కలిగిఉండటమే అందుకు కారణం. ఇదిలాఉంటే.. ట్రంప్-పుతిన్ల మధ్య బంధం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. గతంలోనూ పలుమార్లు రష్యా అధినేతను ఈ రిపబ్లికన్ నేత బహిరంగంగానే ప్రశంసించిన సందర్భాలున్నాయి. అదీగాకుండా..ట్రంప్ అత్యంత రహస్యంగా పుతిన్తో ఫోన్ కాల్ మాట్లాడినట్లు జర్నలిస్ట్ బాబ్ వుడ్వర్డ్ తన పుస్తకంలో పేర్కొన్న సంగతి తెలిసిందే. ఆ కాల్స్ మాట్లాడేటప్పుడు గదిలో ఎవరూ ఉండొద్దని తన వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించినట్లు ఆ పాత్రికేయుడు పేర్కొన్నారు. 2021లో ట్రంప్ అధ్యక్ష పదవి నుంచి దిగిపోయిన నాటినుంచి వీరిద్దరూ కనీసం 7 సార్లు రహస్యంగా మాట్లాడుకున్నట్లు రచయిత తన పుస్తకంలో తెలిపారు. పుతిన్ తో సంబంధాల గురించి వార్తలను ట్రంప్ ఎప్పటికప్పుడు తోసిపుచ్చుతుంటారు. ట్రంప్నకు మస్క్ మద్దతివ్వడమే కాకుండా పెద్ద మొత్తంలో విరాళాలు అందజేస్తున్నారు. ట్రంప్ తరఫున ప్రచార కార్యక్రమాల నిర్వహణ కోసం తాజాగా మస్క్ మరో రూ.470 కోట్లు అందజేసినట్లుగా ఫెడరల్ ఎలక్షన్ కమిషన్ వెల్లడించినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. అంతేగాకుండా.. ట్రంప్నకు మద్దతిచ్చే వారికి రోజు 1 మిలియన్ డాలర్లు (రూ.8 కోట్లు) పంచేస్తానని మస్క్ ఇటీవల ప్రకటించారు. అయితే ఆ చర్య ఓటర్లను ప్రభావితం చేసే అవకాశం ఉందా? అనే కోణంలో న్యాయశాఖ పరిశీలిస్తోంది. ఇది చట్టవిరుద్ధమని తేలితే.. ఈ ప్రపంచ కుబేరుడికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష పడొచ్చని న్యాయ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# తమిళనాడులో పెరిగిన రాజకీయ వేడి

● 2026 ఎన్నికలకు సమాయత్తమవుతున్న డీఎంకే ● హ్యాట్రిక్ విజయం కోసం స్టాలిన్ సన్నాహాలు ● టీవీకే అరంగేట్రంతో మారుతున్న పరిణామాలు ● డీఎంకేకి తలనొప్పిగా మారిన విజయ్ పార్టీ ● బలం పుంజుకునేందుకు బీజేపీ ప్రయత్నాలు



చెన్నై: తమిళ స్టార్ హీరో దళపతి విజయ్తో అధికార డీఎంకే పార్టీకి కొత్త చిక్కులు ఎదురవుతున్నాయి. 2026లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఇప్పటి నుంచే సీఎం స్టాలిన్ పార్టీ సమాయత్తం అవుతోంది. సోమవారం చెన్నైలో సీఎం స్టాలిన్ అధ్యక్షతన నియోజకవర్గం పరిశీలకులతో కీలక సమావేశం జరగబోతోంది. 2019, 2024 లోక్సభ ఎన్నికల్లో డీఎంకే ఘన విజయం సాధించింది. 2021 జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. డీఎంకే ఇప్పటికే అసెంబ్లీ ఎలక్షన్ కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేసింది. దీంట్లో డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్తో పాటు సీనియర్ లీడర్లు కేఎన్ నెహ్రూ, తంగం తెన్నెరసు, ఈవీ వేలు ఉన్నారు. సీఎం స్టాలిన్ కూడా రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల్లో ఎన్నికల సన్నద్ధతను కూడా సమీక్షిస్తున్నారు. తమ పార్టీ తమిళగ వెట్రి కజగం (టీవీకే)ని ప్రారంభించిన సూపర్ స్టార్ విజయ్ తమిళనాడు రాజకీయాల్లోకి ప్రవేశించడం డీఎంకే ఎన్నికల సన్నాహాల్లో ముందస్తుగా ప్రారంభించడానికి ఒక ప్రధాన కారణమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. టీవీకే 2026 ఎన్నికల్లో అరంగ్రేటం చేయబోతోంది. తమిళనాడులో శివాజీ గణేషన్, విజయ్ కాంత్, కమల్ హాసన్ లాంటివారు రాజకీయంగా తమ ముద్ర వేశారు. అయితే, విజయ్ పార్టీ ఏ మేరకు సత్తా చాటుతుందో చూడాలి. మరోవైపు మూడోసారి కేంద్రంలో అధికారం దక్కించుకున్న బీజేపీ తమిళనాడులో బలం పుంజుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇప్పటికే కలిసి వచ్చే వారితో ప్రయత్నాలు చేస్తున్న బీజేపీ.. కేంద్రం అండతో దూకుడు పెంచేందుకు సన్నాహాలు చేస్తోంది. ఎలాగైనా ఉనికిని చాటుకునేందుకు బీజేపీ సర్వశక్తులు ఒడ్డుతుండడంతో తమిళ రాజకీయాలు ఎన్నికలకు చాలా ముందే వేడెక్కాయి.



# అతి భారీ వర్షాలు కురిసే అవకాశం

● శ్రీకాకుళంలో ఓ మోస్తరు వర్షాలు ● పలు రైళ్లు రద్దు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: దానా తుపాను కారణంగా ఏపీ, తమిళనాడు, ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు వణికిపోయాయి. గురువారం అది తీవ్రంగా మారింది. అర్ధరాత్రి దాటిన తర్వాత లేదా రేపు తెల్లవారుజామున కానీ ఒడిశాలోని పూరి, పశ్చిమ బెంగాల్‌లోని సాగర్ ద్వీపానికి మధ్యలో బిత్తర్‌కనిక, ధమ్రా (ఒడిశా)కు సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ అంచనా వేసింది. ఆ సమయంలో గంటకు 120 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, తుపాను ప్రభావం దాదాపు 36 గంటలు ఉంటుందని అంచనా వేశారు. అయితే ప్రస్తుతం అది వాయువ్య దిశగా గంటకు 13 కి.మీ వేగంతో పారాదీప్ 80 కి.మీ. దూరంలో కదులుతోంది. ఇది పూరీ సాగర్ ద్వీపం మధ్యలో తీరం దాటనున్నది. దీని ప్రభావం పశ్చిమబెంగాల్, ఒరిస్సా రాష్ట్రాల మీద అధికంగా ఉంటుంది. ఏపీపై తక్కువగా ఉంటుంది. ఒక్క శ్రీకాకుళం జిల్లాలో ప్రభావం చూపుతుంది. అయితే ఇప్పటికే ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాల్లో రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో కృష్ణపట్నం, నిజాంపట్నం, మచిలీపట్టణం, కాకినాడ, గంగవరం, విశాఖపట్టణం, కళింగపట్టణం పోర్టుకు రెండో నంబర్ ప్రమాద హెచ్చరిక జారీచేశారు. సముద్రం అలజడిగా ఉండడంతో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు.

# యేటా రూ.2,684.75 కోట్ల భారం

● 48 గంటల్లోనే లబ్దిదారుల ఖాతాలోకి నేరుగా రాయితీ సొమ్ము ● మార్చి 31 , జూలై 31, నవంబరు 30 లోపు- మూడు దఫాల్లో ● ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నెం.1967 ● రాష్ట్ర ఆహార & పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధిః రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ఈ దీపావళి నుండే మూడు ఉచిత గ్యాస్ సిలిండ్లను పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని, సంబందిత మార్గదర్శకాలను, విధి విధానాలను నిర్ధేశిస్తూ నేడే ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేస్తున్నట్లు రాష్ట్ర ఆహార & పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నాల్గోబ్లాక్ ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ నెల 31న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు లాంచనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. వెంటనే ప్రతి ఇంటికీ మొదటి గ్యాస్ సిలిండర్ డెలివరీ చేయడం జరుగుతుందన్నారు.

**అర్హతలివే:** ఉచిత గ్యాస్ సిలిండర్ పొందాలంటే అర్హతలు ఉండాలని అన్నారు. వాటిని ఆయన వివరించారు. ఎల్.పి.జి.కనెక్షన్ తప్పనిసరిగా ఉండాలి. తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. అర్హతలలో ఆధార్ కార్డు కూడా తప్పనిసరిగా ఉండాలి. ప్రపభుత్వంపై రూ. 2684.75 కోట్ల భారం రాష్ట్రంలో 1.55 కోట్ల గ్యాస్ కనెక్షన్లు, 1.47 రేషన్ కార్డులు ఉన్నాయని మనోహర్ చెప్పారు. వీరిలో అర్హులైన అందరికీ ఈ పథకం వర్తింప చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం అమలుకై ప్రతి ఏడాది ప్రభుత్వం పై రూ.2,684.75 కోట్ల మేర భారం పడుతుందన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులను రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కుంటున్నా సరే, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

**బుకింగ్ ఎప్పుడంటే:** ఈ పథకం అమల్లో భాగంగా ఈ నెల 29 నుండి గ్యాస్ బుకింగ్స్ ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. గ్యాస్ బుకింగ్ చేసుకోగానే ఒక ఎస్.ఎం.ఎస్. సంబందిత లబ్దిదారుని ఫోన్ నెంబరుకు వెళుతుందని, గ్యాస్ బుక్ చేసుకున్న 24 గంటల్లో పట్టణ ప్రాంతాల్లో, 48 గంటల్లో గ్రామీణా ప్రాంతాల్లో గ్యాస్ సిలిండ్లను డెలివరీ చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా గ్యాస్ సిలిండర్ డెలివరీ చేసిన 48 గంటల్లోనే డి.బి.టి. విధానం ద్వారా లబ్దిదారుల ఖాతాలోని నేరుగా రాయితీ సొమ్ము జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

**ఎప్పుడెప్పుడు ఇస్తారంటే** ఈ పథకం అమలుకై ఏడాదిని మూడు బ్లాక్ పీడియడ్లుగా పరిగణించడం జరుగుతుందని, మొదటి బ్లాక్ పీడియడ్ ఏప్రిల్ 1 నుండి జూలై 31 వరకు, రెండో బ్లాక్ పీడియడ్ ను ఆగస్టు 1 నుండి నవంబరు 31 వరకు మరియు మూడో బ్లాక్ పీడియడ్ ను డిశంబరు 1 నుండి మార్చి 31 వరకు పరిగణించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పథకం అమల్లో లబ్దిదారులకు ఏమన్నా సమస్యలు ఎదురైతే టోల్ ఫ్రీ నెం.1967 కు ఫోన్ చేసి ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వం అందజేసే మూడు ఉచిత సిలిండర్లలో మొదటి సిలిండర్ మార్చి 31 లోపు రెండోది జూలై 31 లోపు మూడోది నవంబరు 30 లోపు ఎప్పుడైనా పొందవచ్చు ఈ పథకం అమలుకు సంబందించి ఇప్పటికే మూడు ఆయిల్ కంపెనీలతో మాట్లాడం జరిగిందని, ఆయిల్ కంపెనీలు, ప్రభుత్వం వద్ద ఉన్న డాటాను బేరీజుకు వేసుకుని రెండింటిని అనుసంధాపరుస్తామన్నారు. ఈ పథకం అమలుకై ఆయిల్ కంపెనీలకు అడ్వాన్సుగా రూ.894.92 కోట్లను ఈ నెల 29 న చెక్కు రూపేణా చెల్లించడం జరుగుతుందన్నారు.



# కుటుంబ వ్యవహారం రాష్ట్ర సమస్యగా మారిపోయింది





ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: జగన్-షర్మిల ఆస్తుల వ్యవహారం రాష్ట్ర సమస్యగా మార్చేస్తున్నారు. స్వంత వ్యవహారంపై అటు అధికారపార్టీ ఇటు ప్రతిపక్ష పార్టీ పరస్పర ఆరోపణలు చేసుకున్నుంటున్నాయి. ఒక దిన పత్రిక రాజేసిన అగ్గి ఇరు పార్టీల నడుమ రగులుకుంటోంది. రాష్ట్రంలో ఎన్నో సమస్యలుండగా జగన్,షర్మిల ఆస్తుల గొడవను ప్రధాన శీర్షికగా ప్రచురించి కొత్త, చెత్త చర్చకు తావు ఇచ్చారు. దీనిపై అధికార పార్టీకి చెందిన నాయకులు మంత్రులు పదే పదే విమర్శలు చేస్తుంటే గురువారం మాజీ ముఖ్యమంత్రి జగన్ దీనిపై స్పందించారు. ఇలాంటి గొడవలు ఎవరి ఇంట్లోనైనా సహజమేనని అధికార పార్టీ నాయకుల ఇళ్ళలో ఇలాంటివి లేవా? వారు ఎంతమందికి ఎన్ని ఆస్తులు పంచారని ప్రశ్నించారు. అదే సమయంలో తమ కుటుంబ వ్యవహారాన్ని తెరపైకి తీసుకు వచ్చి రాష్ట్ర సమస్యలను పక్కదారిపట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. దీనికి ప్రతిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, తల్లి,చెల్లితో గొడవ అయితే మమ్మల్ని లాగుతున్నారని జగన్‌ను ప్రశ్నించారు. తండ్రి సంపాదించిన ఆస్తి ఆయన భార్యకు రాదా? ఇన్ని లక్షల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయి? ఇలాంటి వాళ్లతో రాజకీయం చేయాలంటే సిగ్గుగా ఉందని వ్యాఖ్యానించారు. చిల్లర రాజకీయాలు ఇకనైనా మానుకోవాలని చంద్రబాబు హితవు పలికారు. విలువలు లేని మనుషులు సమాజానికి చేటు ఐదేళ్లు నన్ను ఇంట్లో నుంచి బయటికి రానివ్వలేదని అన్నారు. ఇప్పుడు మిమ్మల్ని ఆపాలంటే నిమిషం పట్టదని హెచ్చరించారు. మొత్తానికి వైఎస్ కుటుంబ ఆస్తుల వ్యవహారం రోడ్డుకెక్కింది ఇది ఎప్పటికి సమసిపోతుందో, ప్రజాసమస్యలు ఎన్నడు గుర్తోస్తాయో.

# తానేటి వనిత అక్క అంటూ..10 లక్షలు దోపిడీ

● గత సర్కార్ హయంలో వైసీపీ నేతల నిర్వాకం ● రిగ్గింగ్ ను అడ్డుకున్న టీడీపీ నేతలపై రౌడీషీట్ ● ఉద్యోగాలను తొలగించి రోడ్డున పడేసిందంటూ పలువురు ఏఎన్ఎంలు మొర ● అక్రమ కేసులు తొలగించాలని పలువురు టీడీపీ కార్యకర్తలు విన్నపం

ఓంగోలుః తానేటి వనిత తనకు అక్క అవుతుందని చెప్పి సబ్ రిజిస్ట్రర్ యూనియన్ ప్రెసిడెంట్ తనకు బావ అవుతాడని చెప్పి కొవ్వూరు సబ్ రిజిస్ట్రర్ ఆఫీసునందు లేఖరుగా పనిచేస్తున్న దాసరి స్టాలిన్ తమ కూతుర్లకు చెందాల్సిన ఆస్థిని రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తానని తమ వద్ద రూ. 10 లక్షలు తీసుకుని మోసం చేశాడని.. ఇంటికి వెళ్లి అడిగితే చంపేస్తామని బెదిరిస్తున్నాడని ఏలూరు జిల్లా ఏలూరుకు చెందిన బలే నరసరాజు టీడీపీ కేంద్రకార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలు మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డిలకు అర్జీ ఇచ్చి వాపోయారు. బాధితుల నుండి అర్జీలు స్వీకరించిన నేతలు అధికారులతో ఫోన్లలో మాట్లాడి వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

2024 ఎన్నికల్లో వైసీపీ నాయకులు రిగ్గింగ్ కు పాల్పడుతుంటే అడ్డుకున్నందుకు తమను పోలీసులు స్టేషన్ కు పిలిచి తమ మీద రౌడీ షీట్ ఓపెన్ చేశారని.. దయచేసి తమపై పెట్టిన రౌడీషీట్ ను తొలగించాని దర్శినియోజకవర్గం బొట్లపాలెం గ్రామానికి చెందిన బత్తిన శ్రీకాంత్, బొట్ల వెంకటేశ్వరరావు, బత్తిన వెంకట నరేంద్ర బాబు, రాఘవలు విజ్ఞప్తి చేశారు.

ఏపీ గ్రామ వార్డు సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ ఉద్యోగులు విజ్ఞప్తి చేస్తూ.. గత ప్రభుత్వంలో ఎన్నోసార్లు అర్జీ ఇచ్చినా తమ సమస్యలను పట్టించుకోలేదని.. ప్రమోషన్లతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని వారు మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు వినతి ఇచ్చి అభ్యర్థించారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి.. రాజశేఖర్ రెడ్డి, నిరంజన్ రెడ్డిలు తన వద్ద రూ. 12 లక్షల తీసుకుని మోసం చేశారని.. డబ్బులు అడిగితే కులం పేరుతో తిడుతున్నారని.. కొడుతున్నారని.. తనకు ఆడపిల్లలు ఉన్నారని.. దయచేసి డబ్బులు ఇప్పించి ఆదుకోవాలని అనంతపురం జిల్లా రాప్తాడు మండలం పుల్లలరేవు గ్రామానికి చెందిన పి.సి పెద్దన్న వాపోయాడు. అధికారులే రికార్డులు తారుమారు చేస్తూ తమకు అన్యాయం చేస్తున్నారని..తన తండ్రి పేరుమీద ఉన్న పొలాన్ని వేరోకరికి కట్టబెట్టేందుకు తన తండ్రి ఫోటో తీసి మరోకరి ఫోటోతో పాసుపుస్తకాలు సృష్టించారని.. దీనిపై విచారించి తమకు న్యాయం చేయాలని. తప్పుడు పనులు చేస్తున్న అధికారులను ఉద్యోగాలనుండి తొలగించాలని ప్రకాశం జిల్లా కనిగిరి మండలం వంగపాడు గ్రామానికి చెందిన కాకర్ల కొండయ్య, కాకర్ల శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన దివ్యాంగుల పించన్లను వెంటనే పునరుద్ధరించాలని, ప్రభుత్వం, ఆప్కాస్ ద్వారా ఏ నియామకాలు చేపట్టినా కూడా దివ్యాంగులకు రోస్టర్ పాటించాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్లుగా పనిచేస్తున్న దివ్యాంగులను రెగ్యులర్ చేయాలని%ఔ% 2019 కంటే ముందు వివాహమైన దివ్యాంగులకు వివాహ ప్రోత్సాహం అందించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సభ్యులు నేతలను వేడుకున్నారు. తన భర్త చనిపోయిన సమయంలో తన ఇంట్లోని పాస్ పుస్తకాలు కొట్టేసి తన పొలాన్ని తన మర్ధి ఆక్రమించి మరోకరికి కౌలువుకు ఇచ్చాడని.. దానిపై ప్రశ్నిస్తే తనను చంపేందుకు యత్నిస్తున్నారని.. తనకు న్యాయం చేయాలని నెల్లూరు జిల్లా వింజమూరు మండలం నందిగుంట్ట గ్రామానికి చెందిన షేక్ షాహిన్ నేడు నేతలను కలిసి అభ్యర్థించారు. ప్రకాశం జిల్లా సంతనూతలపాడు మండలం గుమ్మళంపాడు గ్రామానికి చెందిన సర్పంచ్



సుబ్బారావు విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో బీసీలకు ప్రభుత్వం ఇండ్ల స్థలం కేటాయించిందని అక్కడ కరెంట్ సప్లైని ఏర్పాటు చేయాలని మంత్రికి విన్నవించారు. గత 22 సంవత్సరాలనుండి ఏఎన్ఎమ్ లుగా పనిచేస్తున్న తమను గత ప్రభుత్వం అన్యాయంగా తొలగించింది. తొలగింప పడిన వారందరూ దళిత బడుగు బలహీన వర్గాల వారే. గత ప్రభుత్వంలో న్యాయం కోసం ఎన్ని సార్లు తిరిగినా పట్టించుకోలేదు. దీనిపై కోర్టుకు వెళ్లడం జరిగింది అని మొరపెట్టుకుంటూ.. దయచేసి వైసీపీ ప్రభుత్వం తొలగించిన 203 మందికి ఏఎన్ఎమ్ ఉద్యోగాలు కల్పించాలని వారు వేడుకున్నారు. విజయనగరం జిల్లా గరివిడి మండలం కోసూరు గ్రామానికి చెందిన అప్పల నాయుడు విజ్ఞప్తి చేస్తూ.. వారసత్వంగా వచ్చిన భూమిని వైసీపీ నేతలు అక్రమంగా ఆక్రమించుకోని వారి పేరుపైకి మార్చుకోవడమే కాకుండా తమపై అక్రమ కేసులు బనాయించారని.. దానిపై విచారించి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. విజయనగరం జిల్లా గరివిడి మండలం కోసూరు గ్రామానికి చెందిన సూర్యనారాయణ విజ్ఞప్తి చేస్తూ.. వైసీపీ నేతలు తనపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని.. తాను గుండె ఆపరేషన్ చేసుకు ఉన్న ఇడిచిపెట్టలేదని.. దయచేసి తనపై అక్రమకేసులను పరిశీలించి వాటిని తొలగించి తనపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందిపెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. ఏపీ జెన్ కో, ఏపీ ట్రాన్స్ కో, మరియు డిస్కాంల్లో అనేక సంవత్సరాలుగా 25 వేల మంది కాంట్రాక్టు కార్మికులమైన తాము చాలీ చాలని జీతంతో పనిచేస్తున్నామని తమ సమస్యలను పరిష్కరించి తమను పర్మినెంట్ చేయాలని వారు నేడు ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్ట్ ముంపునకు గురి అగుచున్న పట్టా భూమికి కొత్తగా అవార్డు నోటిఫికేషన్ ఇచి నష్టపరిహారం ఇప్పించవలసిందిగా చింతూరు మండలం చింతూరుకు చెందిన సోమక నారాయణరావు విజ్ఞప్తి చేశాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్ట్ & క్రాఫ్ట్ నిరుద్యోగ ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేస్తూ.. పాఠశాల విద్య ఉన్నత పాఠశాలల్లో డ్రాయింగ్ మరియు క్రాఫ్ట్ మరియు మ్యూజిక్ ఉపాధ్యాయుల నియామకంను 2024 డీఎస్సీ ద్వారా చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

# 21వ అఖిల భారత జాతీయ పశు గణన కార్యక్రమం -2024

● తిరుపతి జిల్లా కార్యక్రమంలో పాల్గొన్న పశు సంవర్ధక శాఖ కార్యదర్శి ఎంఎం నాయక్
● 25 అక్టోబర్ నుండి 28ఫిబ్రవరి 2025 వరకు నిర్వహణ ● పశు గణన సర్వే కు వచ్చే ఎన్యూమరేటర్ కు ప్రజలు సహకరించాలి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధిః 21వ అఖిల భారత జాతీయ పశు గణన కార్యక్రమం -2024 ను తిరుపతి జిల్లాలో పశు సంవర్ధక శాఖ కార్యదర్శి ఎంఎం నాయక్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తో కలిసి ప్రారంభించి పశు గణన సర్వే కు వచ్చే ఎన్యూమరేటర్ కు ప్రజలు పూర్తి సమాచారం అందించి సహకరించాలని, పశు గణన సర్వే పక్కాగా నిర్వహించాలని వారు సంయుక్తంగా పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం రామచంద్రా పురం మండలం, చిగురువాడ గ్రామం, సౌత్ కండ్రిగ నందు ఏర్పాటు చేసిన 21వ అఖిల భారత జాతీయ పశు గణన కార్యక్రమం - 2024 కార్యక్రమంలో రాష్ట్ర పశు సంవర్ధక శాఖ కార్యదర్శి, జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. చిగురువాడ సౌత్ కండ్రిగ లో ఏర్పాటు చేసిన 21వ అఖిల భారత పశుగణన 2024 కార్యక్రమం నేటి శుక్రవారం 25 అక్టోబర్ నుండి 28ఫిబ్రవరి 2025 వరకు చేపడుతున్న నేపథ్యంలో రాష్ట్ర పశు సంవర్ధక శాఖ కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయం ఎంత ముఖ్యమో పశు సంపద కూడా అంతే ముఖ్యం అని, అందుకే పాడి- పంట అని అంటారు అని అన్నారు. పాడి పశువులు, పెంపుడు జంతువులు మన దైనందిన జీవితంలో ఒక భాగం అయ్యాయని తెలిపారు. రాబోయే కాలంలో పశు సంపద ఎంతగా ప్రోత్సహిస్తే మనకు అంత అదనపు ఆదాయం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం దేశం మొత్తం మీద జరుగుతున్న పశు గణన అని, 16 రకాల జంతువులను గణన చేయనున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 వేల మంది పశు సంవర్ధకా శాఖ సిబ్బంది ఉన్నారని, ఈ సర్వే లో రాష్ట్ర వ్యాప్తంగా 5500 మంది ఎన్యూమరేటర్లు, 1200 సూపర్వైజర్లు పాల్గొంటున్నారని తెలిపారు. గత పశు గణనలో తెలిసిందేమంటే పాడి పశువుల శాతం పెరిగిందని తెలిపారు. ఈ పదు గణన సర్వే పక్కాగా పటిష్టంగా నిర్వహించాలని అన్నారు. సదరు పశు సంపద గణాంకాలతో సమీక్షించుకుని తదనుగుణంగా రాష్ట్ర పశు సంవర్ధక ప్రణాలికలు రూపొందించడానికి ఈ సమాచారం ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు. పలు చోట్ల మంత్రి కూడా పాల్గొంటున్నారని పేర్కొన్నారు. పశు సంవర్ధక శాఖలోని సిబ్బంది గ్రామాల్లో పాడి రైతులకు చెందిన పశువులకు పుట్టినప్పటి నుండి వాటికి క్యాలెండర్ టైం లైన్ మేరకు పక్కాగా వాక్సినేషన్ చేస్తే వాటికి ఎలాంటి రోగాలు రాకుండా కాపాడుకోవచ్చని అన్నారు. ఆరోగ్యకరమైన పశు సంపద ఎంతో అవసరం అని అన్నారు. పాడి రైతులకు అవసరమైన అన్ని సేవలు ఎప్పటికప్పుడు గ్రామాల్లో అందుబాటులో ఉండి అందించాలని సూచించారు. కృత్రిమ గర్భ ధారణకు సీమెన్ అందుబాటులో ఉన్నదని అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. డీ-వార్మింగ్ పక్కాగా చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం పశు అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 21వ అఖిల భారత పశుగణన 2024



కార్యక్రమం నేటి నుండి అనగా ఈనెల 25 అక్టోబర్ నుండి 28ఫిబ్రవరి 2025 వరకు చేపడుతున్న నేపథ్యంలో వచ్చే విషయ సేకరణ దారుడికి పశువుల సమగ్ర సమాచారం అందించి సహకరించాలని, తద్వారా పశు గణన రంగ పథకాల రూపకల్పనలో సదరు సమాచారం ఎంతగానో ఉపయోగ పడుతుంది అని తెలిపారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ సెక్రటరీ గారితో కలిసి ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందనీ, నేటి నుండి దేశ వ్యాప్తంగా 21వ అఖిల భారత పశు గణన 2024 అన్ని గ్రామాలలో ప్రారంభం అయిందని అన్నారు. ప్రతి కుటుంబంలో ఉన్న పశువులు ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, పౌల్ట్రీ తదితర పశు సంపద కు సంబంధించిన వివరాలు సేకరించడానికి శాఖ తరపున ఒక ఎన్యుమరేటర్ వస్తారని, వివరాల సేకరణ అనంతరం సదరు ఇంటి గోడపై స్టికర్ మార్కింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. వీధిలో తిరుగుతున్న పశువులు, కుక్కలు తదితర పశువుల వివరాలు కూడా సేకరిస్తారని తెలిపారు. ఈ సర్వే కొరకు జిల్లాలో 472 మంది ఎన్యుమరేటర్ లను, 77 మంది సూపర్వైజర్లను నియమించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలుచోట్ల మంత్రులు, ఎంపీ లు, ఎమ్మెల్యే లు తదితర ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొంటున్నారని అన్నారు. ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జన గణన చేస్తారు అనేది మీకు తెలిసిందే అని తెలుపుతూ, అదే విధంగా ఐదు సంవత్సరాలకు ఒకసారి మన ఇంటి వద్ద పెంచుకునే కోళ్ళు,ఆవులు, గేదెలు పశువులు వాటి వివరాలు ఎన్యూమరేటర్ ఇంటింటికీ తిరిగి పశు గణన వివరాలను యాప్ నందు నమోదు చేస్తారని తెలిపారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే ఈ సర్వే ద్వారా పశు సంపద పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాడి పశువుల సంక్షేమం కోసం అనేక పథకాల రూపకల్పనకు ఎంతగానో ఉపకరిస్తుందని ఎస్వీ పశు వైద్య కళాశాల రిజిస్ట్రార్ రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్ పెంపుడు జంతువులు కోళ్లు, గేదెలు, ఆవులు తదితర వివరాలు పూర్తి సమాచారం సేకరిస్తారు

# వైఎస్ ఆస్తులకు జగన్ గార్డియన్ మాత్రమే



● వైఎస్ బతికి ఉన్నంత వరకు ఏ ఆస్తి పంపకం జరగలేదు ● న్యాయంగా రావాల్సిన వాటాలేవీ ఇంత వరకు నాకు రాలేదు
● కంపెనీల్లో వచ్చిన డివిడెంట్ రూ.200 కోట్లు ఇచ్చారేకాని నాపై ప్రేమతో ఇవ్వలేదు ● అమ్మ కూడా జగన్ తీరును వ్యతిరేకించారు ● అమ్మను కూడా అనేక రీతిల్లో అవమానించాడు
● అభిమానులు వాస్తవాలు తెలుసుకోవాలి ● దివంగత వైఎస్ అభిమానులకు షర్మిల బహిరంగ లేఖ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధిః ఏపీలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ తన చెల్లి వైఎస్ షర్మిల, తల్లి వైఎస్ విజయమ్మపై జాతీయ కంపెనీల లా ట్రైబ్యునల్ ను ఆశ్రయించిన తర్వాత చోటు చేసుకుంటున్న పరిణామాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. ఇప్పటికే షర్మిల, విజయమ్మపై పిటిషన్ దాఖలు చేసిన జగన్.. అదే సమయంలో తన సాక్షి మీడియా ద్వారా ప్రసారం చేస్తున్న కథనాలు చర్చనీయాంశంగా మారాయి. వీటిపై ఇవాళ పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల స్పందిస్తూ దివంగత వైఎస్ అభిమానులకు బహిరంగ లేఖ రాశారు. "ప్రేమతో రూ 200 కోట్లు ఇచ్చాను, నీకు కృతజ్ఞత లేదు - షర్మిలకు జగన్ లేఖ..!!" నాన్న మ్రాటల్లో షర్మిల- వాళ్లందరికీ తెలుసు తల్లి విజయమ్మ, తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గురించి ఓ పుస్తకం రాశారని, అందులో తండ్రి గురించి ప్రత్యేకంగా ఒక మాట రాశారని షర్మిల తెలిపారు. రాజశేఖర్ రెడ్డి గారికి లోకం అంతా ఒకెత్తయితే తన బిడ్డ షర్మిల ఒకెత్తు అని రాశారని గుర్తుచేశారు. నాన్నకు తనంటే ప్రాణమని, నాన్న తనన ఎప్పుడూ ఆడపిల్ల కదా అని చిన్న చేసో, తక్కువ చేసో చూడలేదన్నారు. తంరబ్రతికి ఉన్నన్ని రోజులు నలుగురు మనవళ్లు, మనవరాళ్ల తనకు సమానం అనే వారన్నారు.

**ఆస్తుల వ్యవహారాలన్నీ కేవీపీ, వైవీ సుబ్బారెడ్డి, సాయిరెడ్డి, భారతికీలకు తెలుసు.** తాను స్థాపించిన అన్ని సంస్థలు, వ్యాపారాల్లో సమాన వాటా కూడా ఉండాలనే వారన్నారు. అవి జగన్ మోహన్ రెడ్డి సొంతం కాదన్నారు. ఆయన గార్డియన్ మాత్రమేనని కూడా తెలిపారు. వైఎస్ ఉద్దేశం కేవీపీ, వైవీ సుబ్బారెడ్డి, సాయిరెడ్డి, భారతికీ తెలుసన్నారు. వైఎస్ ఆస్తులు పంచలేదు-జగన్ ఆస్తుల్లో వాటా అడగట్లేదు "జగన్ ఏంటీ చిల్లర రాజకీయం-తల్లి,చెల్లిని కోర్టుకీడ్చడంపై చంద్రబాబు ఫైర్..!" రాజశేఖర్ రెడ్డి బ్రతికి ఉన్నంత వరకు ఏ ఒక్క ఆస్తి పంపకం జరగలేదని, వైఎస్ఆర్ హఠాత్తుగా మరణించారని, ఆ తర్వాత కూడా ఏ ఆస్తి పంపకాలు జరగలేదని షర్మిల తెలిపారు..

**రూ.200 కోట్లు కంపెనీల్లో వచ్చిన లాభాలే**

అప్పుడు 200 కోట్లు ఇచ్చామని చెప్తున్నది ఇందులో భాగంగానే అన్నారు.

కంపెనీల్లోని డివిడెండ్ లో సగం వాటా తనకు ఇవ్వడమే ఈ 200 కోట్లు అన్నారు. వాళ్ళు చేసింది ఉపకారం కాదన్నారు. ప్రేమతో ఇచ్చింది అంతకంటే కాదని, తనకు సమాన వాటా ఉంది కాబట్టి డివిడెండ్ లో సగం వాటా ఇవ్వడం జరిగిందన్నారు. అది కూడా అప్పుగా చూపించమన్నారన్నారు. అధికారం వచ్చాక మారిపోయిన జగన్ 2019లో జగన్ సీఎం అయ్యారని, ఆ తర్వాతా గుర్తుపట్టలేనంతగా మారిపోయారని షర్మిల తెలిపారు. చిన్నచూపు చూడటమే కాకుండా సిఎం అయిన నెలరోజులకే విడిపోదాం అని ఇజ్రాయిల్ పర్యటనలో ప్రతిపాదన పెట్టారన్నారు. ఇందుకు అమ్మా, తాను వద్దు అని చెప్పామన్నారు. లేదు ససేమిరా విడిపోవాల్సిందే అని పట్టుబట్టాడన్నారు. తర్వాత రోజుల్లో ఆస్తులు పంచుకుందామని విజయవాడకు రమ్మన్నారని, విజయవాడకు వచ్చాక, భారతి సిమెంట్స్, సాక్షిలో తనకు ఎక్కువ వాటా కావాలని అడిగాడన్నారు. తాను 60 తీసుకుంటా, నీకు 40 ఇస్తా అని చెప్పాడన్నారు. అది అమ్మకు కూడా భావ్యం అనిపించలేదన్నారు. ఆస్తుల్లో ఎక్కడ తేడా కొట్టిందంటే ? సగం కంటే ఎక్కువ కావాలని గట్టిగా అనుకుంటే 5 శాతం ఎక్కువ తీసుకో లేదా 10 శాతం ఎక్కువ తీసుకో కానీ 20 శాతం ఎక్కువ కావాలని అడగడమంటే అన్యాయం అనిపిస్తుంది అని అమ్మ చెప్పిందని షర్మిల గుర్తుచేశారు. అయినా ఇంతే అని బుల్డోజ్ చేశారని, తర్వాత అర్ధగంటలో ఈ ఆస్తులు నీకు, ఈ ఆస్తులు నాకు అని తేలిపోయిందన్నారు. దీని ప్రకారం సాక్షిలో 40 శాతం, భారతి సిమెంట్స్ లో వాళ్లకు చెందిన 49 శాతంలో 40 శాతం, సరస్వతి పవర్ లో 100 శాతం, యలహంక ప్రాపర్టీలో 100 శాతం, వైఎస్ఆర్ నివసించిన ఇల్లు, ఇంకా కొన్ని ఆస్తులు తన భాగానికి వచ్చిందని షర్మిల తెలిపారు. ఎంవోయూపై అందుకే సంతకం పెట్టా ఆ కొద్ది వారాల్లోనే %మీఖ% తయారయ్యిందని, అంతకు ముందు మాట్లాడుకున్న దాని ప్రకారం సరస్వతి సిమెంట్స్ షేర్స్, యలహంక ప్రాపర్టీ అటాచ్ కాలేదు కాబట్టి అది వెంటనే రాసిస్తామని, మిగతా ఆస్తులు కేసుల వ్యవహారం పూర్తి అయిన తర్వాత బదిలీ చేస్తామని, ఒప్పందం జరిగి సంతకాలు పెట్టినట్లు షర్మిల తెలిపారు. తన వాటా తనకు ఇస్తున్నాడు తప్పితే ప్రేమ అభిమానాలతో కాదనేది వాస్తవమైనా, జగన్ ది పైచేయిగా ఉన్నది కాబట్టి వాళ్ళు రాసినదానిపై అమ్మ తనను సంతకం పెట్టమని కోరిందన్నారు. కేసుల్లో లేని సరస్వతి, యలహంక ప్రాపర్టీలను, %మీఖ% మీద సంతకం పెట్టిన 2019 లోనే ఇవ్వాల్సి ఉండగా.. ఈ రోజు వరకు ఇవ్వాలన్న ఉద్దేశ్యం వాళ్లకు లేదని తెలిపారు. అమ్మ ఒత్తిడి మేరకు, క్లాసిక్, సండూరు హోల్డ్ చేస్తున్న 52 శాతం సరస్వతి షేర్స్ నీ 2021 లో కొనుక్కోవడానికి అంగీకరించారని, ఇక తర్వాత రోజుల్లో వాళ్ళ వ్యక్తిగత షేర్లు కూడా అమ్మకు గిఫ్ట్ ఇచ్చారన్నారు. అదే 2021లో తాను రాజకీయాల్లో అడుగుపెట్టడం, మొదట తెలంగాణలో, ఆ తర్వాత కాలంలో ఆంధ్రకు రావడం జరిగిందన్నారు. తనకు ఇష్టం లేకుండా రాజకీయాల్లోకి వచ్చానని, తనను తొక్కడానికి జగన్ చెయ్యని ప్రయత్నం లేదన్నారు కాంగ్రెస్ లో చేరగానే తిట్టడం మొదలుపెట్టేశారు ఆంధ్రలో కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రచారం చేస్తే, నన్ను అన్ని రకాలుగా అవమానించడమే కాకుండా, సోషల్ మీడియాలో ఉచ్చం, నీచం లేకుండా, పెళ్లి అయ్యి పిల్లలు ఉన్న దాన్ని అనే ఇంగితం కూడా లేకుండా, వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారన్నారు. తననే కాదు, వైఎస్ఆర్ తమ్ముడు వివేకానంద రెడ్డి పర్సనల్ ఫోటోలు సాక్షి మీడియాలో అసభ్యకరంగా ప్రచురించి అతి దారుణంగా వ్యవహరించారన్నారు. ఆంధ్ర ఎన్నికల్లో జగన్ ఓడిపోయాక.. ఆ ఓటమికి తానే కారణం అని వాళ్ళు బలంగా నమ్మారని, కాబట్టి తమకు విరోధం వద్దని, సెటిల్ చేసుకుందామని, బంధువులను తన దగ్గరకు పంపించారని తెలిపారు.

**ఓడిపోయిన తరువాత రాజీకి మనుషులను పంపారు.**

ఓడిపోయాక సెటిల్మెంట్ కు మనుషుల్ని పంపారు మాకు విరోధం వద్దు అంటూనే సెటిల్మెంట్ చేసుకోవడానికి కండీషన్ పెట్టారని షర్మిల తెలిపారు. తాను జగన్ మీద, భారతి రెడ్డి మీద, అవినాష్ రెడ్డి మీద పబ్లిక్ ఫ్లాట్ ఫాంలో మాట్లాడకూడదనేది ఆ కండిషన్ సారాంశం అన్నారు. ఆ కండిషన్ తన వృత్తి ధర్మానికి వ్యతిరేకం కాబట్టి తనకు సమ్మతం అనిపించలేదన్నారు. బంధువులు ఎంత ఒత్తిడి చేసినా తాను ఒప్పుకోలేదన్నారు. తాను ఒప్పుకోలేదు కాబట్టే సెటిల్ మెంట్ జరగలేదన్నారు. అందుకే సెటిల్మెంట్ చేసుకోలేదు సెటిల్ మెంట్ కి ఒప్పుకోలేదని మళ్ళీ కక్ష్య కట్టి, తన మీద, అమ్మ మీద ఎన్సీఎల్టీలో మోసం చేసి షేర్లు తీసుకున్నామని కేసు వేశారని, పబ్లిక్ లో గత కొన్ని రోజులుగా అమ్మ మీద కేసు వేసిన దుర్మార్గుడు అనే అపకీర్తి ఇప్పుడు వస్తుందని గమనించి.. తన బెయిల్ రద్దుకు కుట్ర చేస్తున్నారనే అభియోగం మోపుతున్నారన్నారు. నిజానికి బెయిల్ రద్దు అయ్యే సీన్ లేదు. ఎందుకంటే సరస్వతి షేర్స్ అటాచ్ అవ్వలేదు. కంపెనీల్లో ఈడీ అటాచ్ చేసింది షేర్లు కాదు. 32 కోట్లు విలువ జేసే భూములు మాత్రమే. షేర్స్ ట్రాన్స్ఫర్ కి, ఆయన బెయిల్ రద్దు కి ఎటువంటి సంబంధం లేదు. వైఎస్ పరువు తీయకూడదనే మౌనంగా ఉన్నాం ఎన్సీఎల్టీలో జగన్ కేసు అమ్మ మీద కాబట్టి, ఈ విషయం బయటకు వస్తే, వైఎస్సార్ కుటుంబం అప్రతిష్టపాలయితే, యావత్ ప్రపంచం నాలుగు రకాలుగా మాట్లాడితే, అమ్మ ఎంతగానో క్షోభపడుతుందని, ఇది తమలో తామే విషాన్ని గొంతులో దాచుకున్నట్టు దాచుకున్నామని షర్మిల తెలిపారు.

**నాలుగు గోడల మధ్య ఉండాల్సిన ఎంఓయు జగన్‌వల్లనే బయటకు వచ్చింది.**

చంద్రబాబు చేతిలో బాణం కావాల్సిన అవసరం వైఎస్సార్ బిడ్డకు లేదన్నారు. జగన్ ఎవరి కొంగు చాటున ఉండి, ఆస్తి, అధికారం కోసం ఇదంతా చేస్తున్నారో ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు. అభిమానుల కోసమే వాస్తవాలు చెప్తున్నా అమ్మ, తాను మోసం చేస్తున్నామని గాని, లేక ఆస్తికోసం అత్యాశ పడుతున్నామని గాని, వైఎస్సార్ అభిమానులు భావించకూడదని.. వాస్తవాలు అన్ని మీ ముందు పెడుతున్నట్లు షర్మిల తెలిపారు. ఎంఓయూ తన చేతుల్లో 5 ఏళ్లు ఉన్నా...దాంట్లో తనకు ఒక్క ఆస్తి కూడా ఇవ్వకపోయినా ఏ ఒక్క మీడియా కి కానీ, కోర్టుకి కానీ, తనకు తానుగా కానీ బయటపెట్టలేదన్నారు. అవకాశం, అవసరం ఉన్నా ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు పడినా కుటుంబ గౌరవం, వైఎస్ పరువు కోసం ఎక్కడా 5 ఏళ్ళు ఎంఓయూ బయట పెట్టలేదన్నారు. నాలుగు గోడల మధ్య ఉండాల్సిన ఎంవోయూ బయటకు వచ్చిందన్నా పరస్పరం రాసుకున్న లెటర్లు బయటకు వచ్చాయన్నా.. ఎన్సీఎల్టీ లో తల్లి మీద కేసు వేసి సొంత అమ్మకే బ్రతుకు మీద అసహ్యం కలిగించి, వైఎస్సార్ అభిమానులను ఎనలేని మానసిక క్షోభకు గురిచేసింది ఎవరో మీకు తెలుసంటూ ముగించారు.

## నా బిడ్డల్ని కూడా పక్కన పెట్టి పార్టీకి పని చేశా

ఇప్పటికీ అమ్మ వెయ్యి సార్లు వీళ్ళను అడిగి ఉంటుందని, వందల కొద్దీ లేఖలు రాసి ఉంటుందని షర్మిల తెలిపారు. అయినా తన బిడ్డలకు చెందాల్సిన ఆస్తుల్లో ఒక్కటి కూడా ఇవ్వలేదన్నారు. వైఎస్ మరణం తర్వాత..10 ఏళ్లు జగన్ ఇబ్బందులు పడితే, అవి తన ఇబ్బందులు అనుకొని సాయం చేశానన్నారు. తోడబుట్టిన వాడికోసం నా బిడ్డలను సైతం పక్కనపెట్టి ఆయన్ను, ఆయన పార్టీని ఏ స్వార్థం లేకుండా భుజాల మీద మోశానన్నారు. ఆ 10 ఏళ్లు తన అవసరం ఉంది అనుకున్నారో, ఏమో బాగానే చూశారన్నారు. పెద్ద కూతురు అన్నారని, ఆ 10 ఏళ్లు వైఎస్సారర్ ఊహించినట్లే .. గ్రాండ్ చిల్డ్రన్ నలుగురు సమానం అన్నట్లుగానే వ్యవహరించారన్నారు.

## ఆస్తులపై నాకు మోజు లేదు

ఈ రోజు వరకు తనకు న్యాయంగా రావాల్సిన ఒక్క ఆస్తి కూడా తన చేతుల్లో లేదన్నారు. స్వార్జితం అని జగన్ చెప్పుకుంటున్న ఆస్తులు అన్ని కుటుంబ ఆస్తులే అన్నారు. రాజశేఖర్ రెడ్డి బ్రతికి ఉన్నప్పుడే ఆస్తులు పంపిణీ చేశారనేది అవాస్తవం అన్నారు. తాను జగన్ ఆస్తుల్లో వాటా అడుగుతున్నాను అనేది హాస్యాస్పదం అన్నారు. ఆస్తులపై మోజు లేదు-బిడ్డల కోసమే తనకంటూ వ్యక్తిగతంగా ఈ ఆస్తులపై మోజు లేదని, వీళ్ళు పెట్టిన హింసలకు ఈ ఆస్తులు కావాలని కోరిక కూడా లేదని షర్మిల తెలిపారు. కేవలం తన బిడ్డలకు ఈ ఆస్తులు చెందాలి అనేది రాజశేఖర్ రెడ్డి అభిమతం గనుక, ఈ రోజు వరకు కూడా అమ్మైనా, తానైనా తపన పడుతున్నామన్నారు.

## సొంత తల్లిని కోర్టుకు ఈడ్చిన ఘనత జగన్‌దే

ఓ కుమారుడు తన తల్లికి తీసుకురాకూడని పరిస్థితి ఇది అన్నారు. విలువలు, కుటుంబం కోసం పాటుపడే రాజశేఖర రెడ్డి గారి కుమారుడే సొంత తల్లిని కోర్టుకి ఈడ్చడం, ఆ తల్లికి ఎంత అవమానం.? అందుకే స్వర్గంలో క్షోభిస్తున్న నాన్న కోసం, తన పక్కనే నిలబడి మాటల్లేని వేదన నిండిన అమ్మను మరింత బాధపెట్టకూడదని, అన్యాయంగా తమపై కేసు సంగతి ఎక్కడా బయట పెట్టలేదన్నారు. జగన్ కేసు వేశారని అప్పుడే తెలిసింది కానీ కేసు వేసిన నెల రోజులకు ఈ విషయం వెలుగులోకి వచ్చిందని షర్మిల తెలిపారు. దీని వెనుక జగన్ కారణం అని ఎందుకు అనుకోకూడదని ప్రశ్నించారు. దుర్మార్గంగా తల్లిని కోర్టుకు ఈడ్చిన జగన్ కు, తమను మోసం చేసిన వాళ్ళుగా చిత్రీకరించడంలోనే ప్రయోజనం ఉంది కదా అని అడిగారు. తాను జగన్ కు ఓ లెటర్ రాస్తే.. అది టీడీపీ హ్యాండిల్ లో పోస్ట్ అయితే... తనకు ఏం సంబంధం అన్నారు. తానైతే బైబిల్ మీద ప్రమాణం చేయగలని, తాను గాని, తన మనుషులు గాని బయట పెట్టలేదని ప్రమాణం చేయగలమన్నారు.



# కాలుష్య కాసారంగా మారిన హస్తినాపురి

- రోజు రోజుకీ పెరుగుతున్న కాలుష్యం
- బైటకు వచ్చేందుకు భయపడుతున్న జనం





దేశ రాజధాని ఢిల్లీ సహా వివిధ ప్రాంతాల్లో గాలి కాలుష్యం బాగా క్షీణించింది. ఈ క్రమంలో శీతాకాలం, పండుగలు వస్తుండటంతో వివిధ రాష్ట్రాల్లోని వైద్యారోగ్య శాఖలకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ హెచ్చరికలను జారీ చేసింది. బహిరంగ ప్రదేశాల్లో మార్నింగ్ వాక్, క్రీడలు లాంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపింది. వాయు కాలుష్యం తీవ్రతరమై అనారోగ్య పరిస్థితులకు దారి తీస్తోందని వెల్లడించింది. కాబట్టి బహిరంగ ప్రదేశాల్లో క్రీడలు ఆడటం, ఉదయపు నడకకు వెళ్లడం వంటివి పరిమితం చేయాలన్నారు.

అలాగే, గర్భిణీ స్త్రీలు, పిల్లలు, వృద్ధులు, ట్రాఫిక్ అధికారులు అలర్టుగా ఉండాలని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఈ వాతావరణ మార్పు-మానవులపై తీవ్ర ప్రభావం చూపిస్తాయన్నారు. ప్రజలకు అవగాహన కల్పించేలా జాతీయ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచనలు జారీ చేసింది. గాలి కాలుష్య సంబంధిత వ్యాధులను ట్రాక్ చేసే నిఘా వ్యవస్థలతో భాగస్వామ్యాన్ని పెంచాలని పేర్కొనింది. అలాగే, పంట వ్యర్థాలను కాల్చడం, పండగ సమయంలో బాణాసంచా వినియోగం, వ్యక్తిగత వాహనాలపై ప్రయాణం, డీజిల్ ఆధారిత జనరేటర్లపై ఆధారపడటం లాంటివి తగ్గించాలని చెప్పుకొచ్చింది. వ్యక్తులు ప్రభుత్వ యాప్ ద్వారా గాలి నాణ్యతను పర్యవేక్షించాలి అని సూచనలు చేసింది. ఇప్పటికే శ్వాసకోశ, హృదయ సంబంధ సమస్యలతో బాధపడుతున్నవారు కాలుష్యం ఎక్కువగా ఉండే సమయాల్లో బయట తిరగడం తగ్గించాలని కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ వెల్లడించింది.

## కాలుష్యం నుండి రక్షించుకునేందుకు కొన్ని చిట్కాలు



హానికరమైన కాలుష్య స్థాయిల కారణంగా సిజెఐ చంద్రచూడ్ వలె బహిరంగ వ్యాయామానికి దూరంగా ఉండటం మంచిది. ఎన్95 మాస్క్‌లను ధరించండి: మీరు తప్పనిసరిగా బయటికి వెళ్లినట్లయితే, ఎన్ 95 మాస్క్‌ని ఉపయోగించడం వలన హానికరమైన కాలుష్య కారకాలను ఫిల్టర్ చేయడంలో సహాయపడుతుంది. మీ ఆహారంలో కాలుష్య నిరోధక ఆహారాలను చేర్చండి: విటమిన్ సి మరియు ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు వంటి యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలు శరీరంపై కాలుష్య ప్రభావాలను ఎదుర్కోవడంలో సహాయపడవచ్చు. పసుపు, అల్లం, వెల్లుల్లి, గింజలు వంటి ఆహారాలు, నారింజ, నిమ్మకాయలు వంటి సిట్రస్ పండ్లు తీసుకోవడం వలన రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్య తీవ్రత మరోసారి ప్రమాదస్థాయికి చేరుకుంది. మొత్తంగా సెంట్రల్ సొల్యూషన్ కంట్రోల్ బోర్డు గణాంకాల ప్రకారం నగరంలో వాయు నాణ్యత సూచీ 346గా నమోదయింది. లోధీ రోడ్డు, జహంగీర్ పురి, ఆర్‌కె పురం, ఐజిఐ ఎయిర్‌పోర్టు టి3వద్ద పొగమంచు తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. గురువారం ఉదయం 351గా ఉండిన వాయు నాణ్యత సూచీ.. శుక్రవారం ఉదయానికి ఏకంగా 471కు పెరిగిపోయింది. ఢిల్లీ నగర శివారుల్లోని ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలోని సెక్టార్ 62, సెక్టార్ 1, సెక్టార్ 116 వద్ద గాలి నాణ్యత పరిస్థితి తీవ్రంగా ఉన్నట్లు అధికారులు వ్లెడించారు. అనవసరమైన నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.'శ్వాసకోశ సమస్యలతో ఇబ్బంది పడే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.చాలా మంది దగ్గు, జలుబు,



కళ్లనుంచి నీరు కారడం,కళ్లు మండడం వంటి సమస్యలతో బాధపడతున్నారు' అని ఓ వైద్యుడు చెప్పారు.

ఈ పరిస్థితుల నేపథ్యంలో రాజధానిలో అయిదు రోజుల పాటు నిర్మాణ కార్యకలాపాలు చేపట్టరాదని ఢిల్లీ పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ ఆదేశాలు జారీ చేశారు. వాహనాలనుంచి వచ్చే కాలుష్యాన్ని తగ్గించేందుకు నగరంలో రెడ్ సిగ్నల్ పడగానే వాహనాల ఇంజిన్‌ను అపేసే కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే కాలుష్యాన్ని వెదజల్లే పాతకాలపు వాహనాలు, కమర్షియల్ వాహనాలపైనా నిషేధం విధించారు. దీంతో పాటుగా వెయ్యి సిఎన్‌జి బస్సులను ప్రవేశపెట్టేందుకు యత్నాలు చేస్తున్నారు. మరో వైపు ప్రభుత్వ, ప్రైవేటు ప్రాథమిక పాఠశాలలకు ఇదివరకే రెండు రోజులు సెలవులు ప్రకటించారు. అయితే వాయుకాలుష్యం బెడద ఒక్క ఢిల్లీ నగరానికి పరిమితం కాలేదు. పొరుగు రాష్ట్రాలయిన హర్యానా, రాజస్థాన్, యుపిలలోని పలు నగరాల్లో పరిస్థితి కూడా ఇదే సమస్యను ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా హర్యానాలోని గుర్‌గ్రామ్,ఫరీదా బాద్, కురుక్షేత్ర, భివానీ, కర్నాల్, యుపిలోని ఘజియాబాద్, భాగ్‌పత్, మీరట్, నోయిడా, గ్రేటర్ నోయిడా, రాజస్థాన్‌లోని భివాడి, హనుమాన్ ఘర్, శ్రీగంగానగర్ లాంటి పట్టణాలు వాయు కాలుష్యం సమస్యతో సతమతమవుతున్నాయి.

మేము కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లుతున్నాం. ఈ అంశంలో కేంద్రం ఎలాంటి యంత్రాంగాన్ని ఏర్పాటు చేయలేదు. పర్యావరణ పరిరక్షణ చట్టం శక్తిలేని చట్టంగా మార్చారు. శిక్ష నుంచి విముక్తి పొందటం కోసం సెక్షన్ 15 తీసుకువచ్చారు. పెనాల్టీ విధింటం కూడా కేంద్ర పభుత్వానికి సాధ్యం కావటం లేదు" సుప్రీంకోర్టు అహనం వ్యక్తం చేసింది. పంజాబ్, హర్యానా రెండు రాష్ట్రాల కార్యదర్శి (పర్యావరణ), అదనపు ప్రధాన కార్యదర్శి (వ్యవసాయం)కి షోకాజ్ నోటీసులు అందజేశామని ఏఎస్‌జీ తెలిపారు. 10 రోజుల్లో, సెక్షన్ 15 పూర్తిగా అమలు చేయబడుతుందని అన్నారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రం పర్యావరణాన్ని పరిరక్షించడానికి సిద్ధంగా ఉంటే.. సెక్షన్ 15కి సవరణకు ముందే చర్యలు తీసుకునేవాళ్లు. కానీ, ఇదంతా రాజకీయం కోసమే చేస్తున్నారు తప్ప మరేమీ చేసిందేమీ లేదని సుప్రీం కోర్టు పేర్కొంది.

## ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాలకు దూరంగా ఉండండి

ఇండోర్‌లో ఎయిర్ ప్యూరిఫైయర్‌లను ఉపయోగించండి: వీలైతే, ఇండోర్ పొల్యూషన్ స్థాయిలను తగ్గించడానికి, ముఖ్యంగా బెడ్‌రూమ్‌లు మరియు లివింగ్ స్పేస్‌ల కోసం ఎయిర్ ప్యూరిఫైయర్‌లను ఉపయోగించడం ఉత్తమం. ఈ దశలు ఢిల్లీ యొక్క పొగమంచు యొక్క హానికరమైన ప్రభావాల నుండి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడతాయి.

## పరిమితుల కంటే 80 రెట్లు ఎక్కువ

ఢిల్లీలో విష వాయువుల గాఢత ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిమితుల కంటే 80 రెట్లు ఎక్కువగా ఉండడంతో వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలుష్యం కారణంగా ఢిల్లీలో దగ్గు, జలుబు, గొంతు ఇన్ఫెక్షన్లు, కంటి దురదతో ఆస్పత్రులకు వచ్చేవారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ సీజనులో ఇలా కాలుష్య తీవ్రత పెరగం ఇదే తొలిసారి. దీంతో ఢిల్లీ ఎన్‌సిఆర్ ప్రాంతాన్ని అతి తీవ్ర కాలుష్య జోన్‌గా గుర్తించారు. రెండు వారాల పాటు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశముందని శాస్త్రవేత్తలు హెచ్చరించారు. చుట్టుపక్కల రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలబెట్టడం, అత్యంత ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఈ కాలుష్యానికి కారణమయ్యాయి.

## కాలుష్యంపై ఢిల్లీ సర్కారు చర్యలేవీ?

, "ఢిల్లీలో గత 10 సంవత్సరాలుగా ఆప్ ప్రభుత్వానికి కాలుష్యాన్ని తగ్గించే ఉద్దేశ్యం లేదుకాలుష్యం మళ్లీ హానికరంగా మారుతోంది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బిజెపి ఎంపి మనోజ్ తివారీ అన్నారు. . 4-5 నెలల తర్వాత ఎన్నికలు ఉన్నాయి, బీజేపీకి అవకాశం ఇవ్వాలని నేను ప్రజలను అభ్యర్థిస్తున్నాను... సమస్య వచ్చినప్పుడు ఆప్ ప్రభుత్వం మేల్కొంటుంది. సమస్య ఉత్పన్నమయ్యే ముందు వారు మేల్కొన్న రోజు ఢిల్లీ సమస్యలు పరిష్కారమవుతాయి అని అన్నారు. పెరుగుతున్న కాలుష్య స్థాయిలు ఆందోళన కలిగిస్తున్నాయి. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రకారంఏక్యూఐ 'పూర్' కేటగిరీ కింద గుర్తించబడినప్పుడు ఎక్కువ కాలం ఎక్స్‌పోజర్ అయినప్పుడు చాలా మందికి శ్వాస తీసుకోవడంలో అసౌకర్యాన్ని కలిగిస్తుంది, అయితే 'వెరీ పూర్' కేటగిరీలో ఉన్నప్పుడు దీర్ఘకాలం ఎక్స్‌పోజర్‌లో శ్వాసకోశ అనారోగ్యానికి కారణం కావచ్చు.

## సుప్రీం అసహనం




ఢిల్లీలో కాలుష్యం పెరిగి గాలి నాణ్యత క్షీణించటంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఢిల్లీలో కాలుష్యానికి దారితీసే పొరుగు రాష్ట్రాల్లో భారీగా పంట వ్యర్థాలను తగులబెట్టటంపై సుప్రీం కోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ చట్టాన్ని సవరణల ద్వారా పళ్లు లేని చట్టంగా మార్చడంపై కేంద్రాన్ని నిలదీసింది. కేంద్రం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ (ఏఎస్‌జీ) ఐశ్వర్య భాటి స్పందిస్తూ.. 10 రోజుల్లో నిబంధనలను ఖరారు చేస్తామని, చట్టం అమలులోకి వస్తుందని కోర్టుకు తెలిపారు.

## వాకింగ్ మానేసా

కాలానుగుణంగా పెరుగుతున్న కాలుష్యం అక్కడి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తుందపి భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టులో విలేకరులతో సీజేఐ మాట్లాడుతూ.. పెరుగుతున్న వాయు కాలుష్యం వల్ల మార్నింగ్ వాక్‌కు వెళ్లడం కూడా మానేసినట్లు వెల్లడించారు. సాధారణంగా తాను ఉదయం 4 నుంచి 4.15 గంటల ప్రాంతంలో వాకింగ్‌కు వెళ్తానని చెప్పారు.





# జైస్వాల్ అరుదైన ఘనత

టీమిండియా యువ బ్యాటర్ యశస్వీ జైస్వాల్ అరుదైన ఘనత సాధించాడు. దిగ్గజ క్రికెటర్లు సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లికే సాధ్యం కానీ ఘనత అందుకున్నాడు. 23 ఏళ్ల వయస్సులోపు ఓ క్యాలెండర్ ఇయర్‌లో టెస్టుల్లో 1000ం పరుగులు సాధించిన తొలి భారత క్రికెటర్‌గా జైస్వాల్ చరిత్రకెక్కాడు. పుణె వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో ఈ అరుదైన రికార్డు నెలకొల్పాడు. ఈ ఏడాది 10 టెస్టులు ఆడిన యశస్వీ జైస్వాల్ 59.23 సగటు, 75.88 స్ట్రైక్‌రేటుతో 1007 పరుగులు చేశాడు. రెండు సెంచరీలు, ఆరు అర్ధసెంచరీలు బాదాడు. 2024లో అత్యధిక పరుగులు సాధించిన రెండో బ్యాటర్‌గా జో రూట్ (1305) తర్వాతి స్థానంలో నిలిచాడు. ఈ క్రమంలో జైస్వాల్ మరో ప్రపంచ రికార్డు సాధించాడు. 23 ఏళ్ల వయస్సులోపు 1000ం పరుగులు చేసిన అయిదో బ్యాటర్‌గా వరల్డ్ రికార్డులకెక్కాడు. నయా ఫ్యాబ్-4: దిగ్గజాల వారసులు వచ్చేశారు!"నయా ఫ్యాబ్-4: దిగ్గజాల వారసులు వచ్చేశారు. ఈ ఘనతను జైస్వాల్ కంటే ముందు ఇప్పటివరకు నలుగురు మాత్రమే సాధించారు. 1958లో గార్ఫీల్డ్ సోబెర్స్ 1193 పరుగులు చేశాడు. 2003లో గ్రేమ్ స్మిత్ 1198 పరుగులు, 2005లో ఏబీ డివిలియర్స్ 1008 పరుగులు, 2006లో అలెస్టర్ కుక్ 1013 పరుగులు చేశారు. కాగా, ఈ ఏడాది న్యూజిలాండ్‌తో మూడో టెస్టుతో పాటు ఆస్ట్రేలియా పర్యటనలో జైస్వాల్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది.

# అదరగొట్టిన అమ్మాయిలు

● పడగొట్టిన రాధ, సైమా ● తొలి వన్డేలో భారత్ గెలుపు ● 59 పరుగులతో కివీస్ ఓటమి










అహ్మదాబాద్: బౌలర్లు, ఫీల్డర్లు రాణించడంతో.. న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీసలో భారత మహిళల జట్టు బోణీ చేసింది. తేజల్ హసాబ్నిస్ (42), దీప్తి శర్మ (41) బ్యాట్‌తో ఆదుకోగా.. రాధా యాదవ్ (3/35), సైమా ఠాకూర్ (2/26) ప్రత్యర్థిని కట్టడి చేశారు. దీంతో గురువారం జరిగిన మొదటి మ్యాచ్‌లో భారత్ 59 పరుగుల తేడాతో కివీసపై విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 44.3 ఓవర్లలో 227 పరుగులకు ఆలౌటైంది. కెర్ సిస్టర్స్ అమేలియా 4 వికెట్లు, జెస్ 3 వికెట్లు పడగొట్టారు. తాత్కాలిక కెప్టెన్ స్మృతి మంధాన (5), షఫాలీ వర్మ (33), హేమలత (3), యాస్తిక (37) అవుట్ కావడంతో.. భారత్ 91/4తో ఇబ్బందుల్లో పడింది.

ఈ దశలో తొలి మ్యాచ్ ఆడుతున్న తేజల్, జెమీమా రోడ్రిగ్స్ (35) ఐదో వికెట్‌కు 61 పరుగుల భాగస్వామ్యంతో ఆదుకొనే ప్రయత్నం చేశారు. అనంతరం ఛేదనలో న్యూజిలాండ్ 40.4 ఓవర్లలో 168 పరుగులకు ఆలౌటైంది. బ్రూక్ (39), మ్యాడీ గ్రీన్ (31) ఐదో వికెట్‌కు 49 పరుగులు జోడించారు. ఈ మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన సైమా.. తాను వేసిన మూడో బంతికే సుజి బేట్స్ (1)ను క్యాచవుట్ చేసింది. భారత్: 44.3 ఓవర్లలో 227 ఆలౌట్ (తేజల్ 42, దీప్తి 41బీ అమేలియా 4/42, జస్ 3/49). కివీస్: 40.4 ఓవర్లలో 168 ఆలౌట్ (బ్రూక్ 39, గ్రీన్ 31బీ రాధ 3/35)

# టెన్నిస్ క్వీన్‌కు అరుదైన గౌరవం

## 'హాల్ ఆఫ్ ఫేమ్'కు షరపోవా

● 37 ఏళ్ల వయసులో మరియా షరపోవా టెన్నిస్ చరిత్రలో చెరగని ముద్ర వేసింది ● తాజాగా ఆమె ఖాతాలో మరో ఘనత వచ్చి చేరింది



మాస్కో: మాజీ ప్రపంచ నంబర్ వన్, 5 సార్లు గ్రాండ్ స్లామ్ విజేత మారియా షరపోవా అరుదైన ఘనత అందుకుంది. టెన్నిస్ హాల్ ఆఫ్ ఫేమ్ క్లాస్ 2025కి షరపోవా ఎంపికైంది. షరపోవాతో పాటుగా అమెరికాకు చెందిన లెజెండరీ ట్విన్ బ్రదర్స్ బాబ్ బ్రయాన్, మైక్ బ్రయాన్ కూడా హాల్ ఆఫ్ ఫేమ్‌లో స్థానం సంపాదించుకున్నారు. ప్రతిష్టాత్మకమైన ఈ వేడుకను వచ్చే ఏడాది ఆగస్టు 23న జరపనున్నారు. టెన్నిస్ క్రీడలో విశేష సేవలు అందించిన వారిని దీనికి ఎంపిక చేస్తారు.

# హాకీకి రాణి వీడ్కోలు





న్యూఢిల్లీ: భారత మహిళల హాకీ జట్టు మాజీ కెప్టెన్ రాణీ రాంపాల్ (29) సుదీర్ఘ కెరీర్‌కు వీడ్కోలు పలికింది. హరియాణాలోని కుగ్రామానికి చెందిన ఓ రిక్షా కార్మికుడి కూతురైన రాణి.. హాకీలో అత్యున్నత స్థాయికి చేరుకొని ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది. గాయాల కారణంగా ఆటకు దూరమైన రాంపాల్ ఆ తర్వాత జట్టులో సుస్థిర స్థానాన్ని సాధించలేక పోయింది. ఈ క్రమంలో 16 ఏళ్ల కెరీర్‌కు వీడ్కోలు పలుకుతున్నట్టు ఆమె ప్రకటించింది. 2021 టోక్యో విశ్వ క్రీడల్లో రాణి సారథ్యంలోని భారత్ నాలుగో స్థానంతో అత్యుత్తమ ప్రదర్శన చేసింది. రాంపాల్ గౌరవార్థం ఆమె ధరించిన '28' నెంబర్ జెర్సీకి కూడా రిటైర్మెంట్ ఇస్తున్నట్టు హాకీ ఇండియా తెలిపింది. బహుమతిగా ఆమెకు రూ. 10 లక్షల నజరానాను అందజేసింది. 14 ఏళ్ల పిన్నవయసులో 2008లో అంతర్జాతీయ అరంగేట్రం చేసింది. 254 మ్యాచ్‌ల్లో 205 గోల్స్ సాధించింది. 2020లో ప్రభుత్వం ఖేల్‌రత్న అవార్డుతోపాటు పద్మశ్రీతో సత్కరించింది.

# టీమిండియాకు గుడ్‌న్యూస్..

## మహ్మద్ షమివచ్చేస్తున్నాడు!




స్టార్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమి తిరిగి టీమిండియాలోకి ఎంట్రీ ఇవ్వనున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో అంతర్జాతీయ క్రికెట్‌లో పునరాగమనం చేయనున్నాడు. వన్డే వరల్డ్ కప్ అనంతరం గాయంతో ఆటకు దూరమైన షమి తాజాగా పూర్తి ఫిటెనెస్ సాధించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అతను బోర్డర్ గవాస్కర్ సిరీస్‌కు ముందు రెండు రంజీ ట్రోఫీ మ్యాచ్‌లు కూడా ఆడే అవకాశం ఉందని సమాచారం. కర్ణాటక, మధ్యప్రదేశ్‌తో జరిగే రంజీ మ్యాచ్‌ల్లో షమి బరిలోకి దిగనున్నాడని బెంగాల్ టీమ్ మేనేజ్మెంట్ పేర్కొంది. నవంబర్ 6 నుంచి కర్ణాటక, నవంబర్ 13 నుంచి మధ్యప్రదేశ్‌తో బెంగాల్ తలపడనుంది. కేరళతో జరిగే మ్యాచ్‌కు అందుబాటులోకి రాలేదని, కానీ తర్వాత జరిగే రెండు మ్యాచ్‌లకు షమి అందుబాటులోకి వస్తాడని బెంగాల్ జట్టు ప్రధాన కోచ్ లక్ష్మీ రతన్ శుక్లా జాతీయ మీడియాతో పేర్కొన్నాడు. "టీమిండియాకు షమి ఎంతో విలువైన ఆటగాడు. బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో జట్టు షమి చాలా కీలకం. ఆస్ట్రేలియా పర్యటనకు ముందు రెండు రంజీ ట్రోఫీ మ్యాచ్‌లు ఆడాలని షమి భావిస్తున్నాడు. ఆసీస్ సిరీస్‌కు ముంగిట ఈ మ్యాచ్‌లు షమికి మేలు చేస్తాయి" అని శుక్లా అన్నాడు. షమి ఫిటెనెస్ గురించి ఇటీవల గందరగోళం ఏర్పడిన విషయం తెలిసిందే. తన మోకాలికి వాపు వచ్చిందని ప్రచారం చేస్తున్న మీడియాపై షమి మండిపడ్డాడు. అయితే ఆ సంఘటన జరిగిన రెండు వారాల తర్వాత షమి పూర్తిగా కోలేదని రోహిత్ చెప్పడం చర్చనీయాంశంగా మారింది. షమి మోకాలికి వాపు వచ్చిందని, దాంతో చికిత్స తిరిగి ప్రారంభించాల్సి వస్తుందని రోహిత్ అన్నాడు. రిస్క్ తీసుకోమని, ఆస్ట్రేలియా పర్యటనకు షమి దూరమైనట్లే అని రోహిత్ తెలిపాడు. కాగా, 2023 వన్డే వరల్డ్ కప్ అనంతరం చీలమండల గాయంతో షమి జట్టుకు దూరమైన సంగతి తెలిసిందే. పెయిన్ కిల్లర్స్ వాడుతూ వన్డే ప్రపంచకప్ ఆడిన షమి తర్వాత శస్త్రచికిత్స చేయించుకున్నాడు. అనంతరం ఎన్సీఏలో పునరాగమనం కోసం ప్రయత్నిస్తున్నాడు. నవంబర్ 22 నుంచి భారత్-ఆస్ట్రేలియా అయిదు టెస్టుల సిరీస్ ప్రారంభం కానుంది. పెర్త్ వేదికగా తొలి టెస్టు నవంబర్ 22-26 వరకు జరగనుంది. అలాగే అడిలైడ్ వేదికగా పింక్ బాల్ టెస్టు డిసెంబర్ 6-10 వరకు, బ్రిస్బేన్ వేదికగా డిసెంబర్ 14-18 వరకు మూడో టెస్టు, డిసెంబర్ 26-30 వరకు బాక్సింగ్ డే టెస్టు, సిడ్నీ వేదికగా జనవరి 3 నుంచి 7 వరకు ఆఖరి టెస్టు జరగనుంది.

# బెడిసికొట్టిన గంభీర్ వ్యూహం

## కుప్పకూలిన భారత్



న్యూజిలాండ్‌తో టెస్ట్ సిరీస్‌లో టీమిండియా బ్యాటింగ్ వైఫల్యం కొనసాగుతోంది. తొలి టెస్ట్‌లో చెత్త బ్యాటింగ్‌తో 46 పరుగులకే కుప్పకూలిన రోహిత్ సేన.. రెండో టెస్ట్‌లోనూ అదే తడ'బ్యాటు'కొనసాగించింది. పుణె వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో మరోసారి పేలవ బ్యాటింగ్‌తో 156 పరుగులకే కుప్పకూలింది. తొలి టెస్ట్ పరాజయంతో స్పిన్ అస్త్రాన్ని నమ్ముకున్న టీమిండియా.. బొక్కబోర్లా పడింది. ప్రత్యర్థి స్పిన్నర్ల ధాటికి విలవిలలాడింది. 'ఎవడు తీసుకున్న గోతిలో వాడే పడినట్లు' ఉంది టీమిండియా పరిస్థితి. స్పిన్ బౌలింగ్‌తో న్యూజిలాండ్ పతనాన్ని శాసించాలనుకున్న టీమిండియా.. అదే స్పిన్‌కు చేతులెత్తేసింది. ఇన్నింగ్స్ ఆరంభంలోనే కెప్టెన్ రోహిత్ శర్మ(0) డకౌటవ్వగా.. రెండో రోజు ఇతర ఆటగాళ్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. 16/1 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను కొనసాగించిన భారత్.. స్వల్ప వ్యవధిలోనే శుభ్‌మన్ గిల్(30), విరాట్ కోహ్లీ(1), యశస్వి జైస్వాల్, రిషభ్ పంత్(18), సర్ఫరాజ్ ఖాన్(11),రవిచంద్రన్ అశ్విన్(4), రవీంద్ర జడేజా(38), ఆకాశ్‌దీప్(6), జస్‌ప్రీత్ బుమ్రా(0)ల వికెట్లు కోల్పోయింది. జడేజాకు ఒక లైఫ్ లభించినా సద్వినియోగం చేసుకోలేకపోయాడు. మిచెల్ సాంట్నర్(7/53) స్టన్నింగ్ బౌలింగ్‌తో టీమిండియా పతనాన్ని శాసించాడు. గ్లేన్ ఫిలిప్స్ 2 వికెట్లు తీయగా.. టీమ్ సౌథీ ఓ వికెట్ పడగొట్టాడు. న్యూజిలాండ్‌కు 103 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. రెండో రోజు టీమిండియా 140 పరుగులు చేసి చివరి 9 వికెట్లు కోల్పోయింది. భారత బ్యాటర్లలో ఏ ఒక్కరు కూడా స్పిన్‌కు తగ్గట్లు ఆడే ప్రయత్నం చేయలేకపోయారు. ముఖ్యంగా భారత బ్యాటర్లలో ఓపిక సహించింది. చెత్త షాట్లతో వికెట్లు పారేసుకున్నారు. రెండో రోజు ఆట ఫస్ట్ సెషన్‌లోనే టీమిండియా 6 వికెట్లు కోల్పోయింది. యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ రెండో వికెట్‌కు నమోదు చేసిన 49 పరుగుల భాగస్వామ్యమే అత్యధికం. ఆ తర్వాత మరే బ్యాటర్ కూడా కనీసం 30 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పలేకపోయారు. దాంతో టీమిండియా బ్యాటర్లపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇంత పేలవ ఆటతీరుపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత రెండు, మూడేళ్లుగా స్పిన్ ఆడటంలో టీమిండియా బ్యాటర్లు తడబడుతున్నారు. ఈ విషయం తెలిసి కూడా గౌతమ్ గంభీర్.. స్పిన్ అస్త్రాన్ని ఎంచుకోవడం ఏందనే విమర్శలు వినిపిస్తున్నాయి.



# కేఎల్ రాహుల్ బిగ్ ట్విస్ట్

● లక్నో సూపర్ జెయింట్స్‌ను వీడాలని యోచన?
● లక్నో రిటెన్షన్‌పై కెప్టెన్ నిర్ణయమూ తీసుకోలేదని సమాచారం
● ఇటీవల యాజమాన్యంతో జరిగిన సమావేశంలో ఏదీ చెప్పని రాహుల్
● రిటెన్షన్ జాబితా ప్రకటించడానికి తెరపైకి ఆసక్తికర కథనం

ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు స్టార్ ప్లేయర్ కేఎల్ రాహుల్ ట్విస్ట్ ఇవ్వబోతున్నట్టు తెలుస్తోంది. తాను కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న లక్నో సూపర్ జెయింట్స్ టీమ్‌తో కొనసాగడంపై ఇంకా ఏ నిర్ణయమూ తీసుకోలేదని సమాచారం. లక్నో రిటెన్షన్ ఆఫర్‌పై అతడు ఏమీ చెప్పలేదని కథనాలు వెలువడుతున్నాయి. కేఎల్ రాహుల్ ఇటీవల లక్నో జట్టు యజమానులతో సమావేశమయ్యాడని, అయితే కొనసాగించాలని ఫ్రాంచైజీ ఎంచుకున్నప్పటికీ అంగీకరించాలా? వద్దా? అనే దానిపై అతడు ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని 'ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్ఫో' కథనం పేర్కొంది. రిటెన్షన్ ఆటగాళ్ల జాబితాను ప్రకటించేందుకు ఇంకా వారం రోజుల సమయం కూడా లేకపోవడంతో రాహుల్ తుది నిర్ణయం ఏంటనేది ఆసక్తికరంగా మారిందని తెలిపింది. నిజానికి కేఎల్ రాహుల్‌ను పక్కన పెట్టేందుకు లక్నో సూపర్ జెయింట్స్ సిద్ధమైందంటూ గత కొంత కాలంగా ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఈ మేరకు ప్రధాన కోచ్ జస్టిన్ లాంగర్, మెంటార్ జహీర్ ఖాన్ ఉమ్మడి నిర్ణయానికి వచ్చారంటూ వార్తలు వచ్చాయి. రిటెన్షన్ ఆటగాళ్ల జాబితాలో రాహుల్ పేరుని తొలగించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నాయి. అయితే తాజా కథనం అందుకు పూర్తి విరుద్ధంగా ఉంది. కాగా కేఎల్ రాహుల్ ఎక్కువ సమయం క్రీజులో గడుపుతున్నాడని, అది లక్నో విజయావకాశాలను దెబ్బతీస్తోందని కోచ్ లాంగర్, జహీర్ ఖాన్ విశ్లేషణ చేసినట్టు 'టైమ్స్ ఆఫ్ ఇండియా' కథనం పేర్కొంది. ఈ కారణంగానే అతడిని పక్కన పెట్టాలని యోచిస్తున్నట్టు తెలిపింది. మరోవైపు రాహుల్ ప్రదర్శన కూడా నిరాశాజనకంగా ఉంది. ముఖ్యంగా స్ట్రైక్ రేట్ చర్చనీయాంశంగా మారింది. 2019 సీజన్ నుంచి 2024 వరకు ఒక్కసారి కూడా 140 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేయలేదు. 2024 సీజన్‌లో 45 సగటు, 134 స్ట్రైక్ రేట్ బ్యాటింగ్ చేశాడు.

# భారత్ గడ్డపై నయా రికార్డు

## 55 ఏళ్లలో తొలిసారి!



పుణె వేదికగా భారత్ - న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న రెండో టెస్టు ఆసక్తికరంగా సాగుతోంది. సొంతగడ్డపై పుష్కర కాలం నుంచి సిరీస్ కోల్పోని టీమిండియా కివీస్ ముందు తడబడుతోంది. ఓవర్‌నైట్ స్కోరు 16/1తో శుక్రవారం ఆట ఆరంభించిన రోహిత్ సేన 156 పరుగులకే ఆలౌటైంది. మిచెల్ శాంట్నర్ ఏడు వికెట్లతో చెలరేగాడు. గ్లెన్ ఫిలిప్స్ రెండు వికెట్లు తీశాడు. రవీంద్ర జడేజా (38బీ 46 బంతుల్లో, 3 ఫోర్లు, 2 సిక్సర్లు) టాప్ స్కోరర్. జైస్వాల్ (30బీ 60 బంతుల్లో, 4 ఫోర్లు), శుభ్‌మన్ గిల్ (30బీ 72 బంతుల్లో, 2 ఫోర్లు,1 సిక్సర్), వాషింగ్టన్ సుందర్ (18 నాటౌట్‌బీ 21 బంతుల్లో, 2 ఫోర్లు, 1 సిక్సర్) పరుగులు చేశారు. రెండో రోజు ఆట ఆరంభం నుంచే టీమిండియా క్రమంగా వికెట్లు కోల్పోయింది. శుభ్‌మన్ గిల్‌ను శాంట్నర్ వికెట్ల ముందు దొరకబుచ్చుకొని వికెట్ల వేట మొదలుపెట్టాడు. తన తర్వాతి ఓవర్‌లోనే విరాట్ కోహ్లిని ఫుల్ టాస్‌కు క్లీన్ బౌల్డ్ చేశాడు. గ్లెన్ ఫిలిప్స్ ప్రమాదకర ఎడమచేతి వాటం బ్యాటర్లు జైస్వాల్, పంత్‌ను పెవిలియన్‌కు చేర్చాడు. దీంతో ఇవాళ మొదటి సెషన్‌లో భారత్ 91 పరుగులే చేసి ఆరు వికెట్లు కోల్పోయింది. రెండో సెషన్‌లో జడేజా, సుందర్ దూకుడుగా ఆడటంతో న్యూజిలాండ్‌కు ఆధిక్యం కాస్త తగ్గింది. న్యూజిలాండ్, భారత్ తొలి ఇన్నింగ్స్‌ల్లో స్పిన్నర్లే 19 వికెట్లు పడగొట్టారు. కివీస్ మొదటి ఇన్నింగ్స్‌లో వాషింగ్టన్ సుందర్ ఏడు వికెట్లు తీయగా, అశ్విన్ మూడు వికెట్లు తీశాడు. ఈ క్రమంలో అరుదైన రికార్డు నమోదైంది. 55 ఏళ్ల తర్వాత భారత్‌గడ్డపై ఓ టెస్టు తొలి రెండు ఇన్నింగ్స్‌ల్లో స్పిన్నర్లే 19 వికెట్లు పడగొట్టడం ఇదే ప్రథమం. 1969లో నాగ్‌పూర్ వేదికగా భారత్ వర్సెస్ న్యూజిలాండ్ మ్యాచ్‌లోనూ తొలి రెండు ఇన్నింగ్స్‌ల్లో స్పిన్నర్లు 19 వికెట్లు తీశారు. ఇక ఓవరాల్‌గా భారత్ గడ్డపై తొలి రెండు ఇన్నింగ్స్‌ల్లో స్పిన్నర్లు అత్యధిక వికెట్లు తీయడం ఇది మూడోసారి. 1952లో కాన్పూర్‌లో జరిగిన భారత్ వర్సెస్ ఇంగ్లండ్ టెస్టులో మొదటి రెండు ఇన్నింగ్స్‌లో స్పిన్నర్లే 20 వికెట్లు పడగొట్టారు. కాగా, బెంగళూరు వేదికగా తొలి టెస్టు పిచ్‌ను పేస్‌కు అనుకూలించేలా సిద్ధం చేయడంతో టీమిండియాకు ప్రతికూల ఫలితం వచ్చిందని.. పుణె వికెట్‌ను స్పిన్నర్లకు కలిసొచ్చేలా సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో పుణె టెస్టులో భారత్-కివీస్ స్పిన్నర్లు రికార్డు వికెట్లతో చెలరేగుతున్నారు.

# ఆసక్తికరంగా పుణే టెస్టు

● పుణే టెస్టులో కివీస్ ఆధిక్యం 301 పరుగులు... టీమిండియా రేపు ఏం చేస్తుందో ● ఓటమి ప్రమాదంలో టీమిండియా

● రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్లకు 198 పరుగులు చేసిన కివీస్

ఇటీవల బంగ్లాదేశ్ తో టెస్టు సిరీస్ లో ఘనంగా గెలిచిన టీమిండియా... ఇప్పుడు న్యూజిలాండ్ తో సిరీస్ లో అష్టకష్టాలు పడుతోంది. ఇప్పటికే తొలి టెస్టు ఓడిపోయిన ఆతిథ్య జట్టు, తాజాగా రెండో టెస్టులోనూ ఓటమి ప్రమాదంలో పడింది. ఇవాళ ఆటకు రెండో రోజు కాగా... న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్ లో 5 వికెట్లకు 198 పరుగులు చేసింది. తద్వారా తన ఆధిక్యాన్ని 301 పరుగులకు పెంచుకుంది. రేపు మరో 100కి పైగా పరుగులు చేసి... టీమిండియా ముందు 400కి పైగా లక్ష్యాన్ని నిర్దేశిస్తే... కివీస్ విజయం పెద్ద కష్టమేమీ కాదు. అలా కాకూడదంటే... రేపు తొలి సెషన్ లోనే కివీస్ ను టీమిండియా ఆలౌట్ చేయాలి. అప్పుడు కూడా లక్ష్యఛేదన కొంచెం కష్టమైన విషయమే!

సూర్య
cinema@suryaa.com
విజయవాడ
శనివారం
26 అక్టోబర్ 2024


సూర్య సినిమా

# 28న ఘనంగా ఏఎన్ఆర్ అవార్డు వేడుక

## మెగాస్టార్ చిరంజీవికి అవార్డును అందజేయనున్న బిగ్ బి అమితాబ్ బచ్చన్

లెజెండరీ అక్కినేని నాగేశ్వరరావు గారి శత జయంతి గత నెల (సెప్టెంబర్ 20)న అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా భారత ప్రభుత్వం ఏఎన్ఆర్ స్మారక ప్రత్యేక పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేసింది. అక్కినేని కుటుంబం, అనేక మంది గౌరవనీయ అతిథులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో లెజెండరీ ఏఎన్ఆర్ గురించి తమ జ్ఞాపకాలను పంచుకున్నారు. ఏఎన్ఆర్ లెగసీకి తగిన ట్రిబ్యూట్ గా, ఇండియన్ సినిమాకి చేసిన అసాధారణ సేవలకు గుర్తింపుగా పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత శ్రీ చిరంజీవి గారికి ప్రతిష్టాత్మక ఏఎన్ఆర్ అవార్డును ప్రదానం చేయనున్నట్లు అక్కినేని కుటుంబం ప్రకటించింది. ఈ నెల 28వ తేదీన జరగనున్న ఈ అవార్డు ప్రదానోత్సవానికి సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు. ఏఎన్ఆర్ అవార్డు వేడుకకు ఆహ్వానించేందుకు నాగార్జున లాంఛనంగా చిరంజీవిని కలిశారు. పద్మవిభూషణ్‌ను అందుకున్న రెండవ తెలుగు వ్యక్తి చిరంజీవి, 2011లో ఏఎన్ఆర్‌గారే తొలిసారిగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును ఇండియన్ సినిమా డోయన్, పద్మవిభూషణ్ అమితాబ్ బచ్చన్, చిరంజీవికి అందజేయనున్నారు.



## దైవసన్నిధిలో 'కన్నప్ప'



ప్రముఖ నటుడు మోహన్ బాబు, విష్ణు మంచు, దర్శకుడు ముఖేష్ కుమార్, నటుడు అర్పిత్ రంకాతో కలిసి కేదార్‌నాథ్, బద్రీనాథ్ రిషికేశ్‌లో ఆధ్యాత్మిక తీర్థయాత్రకు బయలుదేరారు. ఈ బృందం దైవిక ఆశీర్వా దం కోసం ఈ పవిత్ర యాత్రను చేపట్టింది. పన్నెండు జ్యోతిర్లింగాలలో ఒకటైన కేదార్ నాథ్‌ను కన్నప్ప టీం సందర్శించింది. ఆపై బద్రీనాథ్‌లో ప్రార్థనలు కూడా చేశారు. రిషికేశ్ సందర్శనతో వారి ప్రయాణం ముగిసింది. అనంతరం విష్ణు మంచు మాట్లాడుతూ.. 'కేదార్ నాథ్, బద్రీనాథ్, రిషికేష్‌కు రావడం ఆనందంగా ఉంది. పరమ శివుడి పరమ భక్తుడి కథగా కన్నప్ప చిత్రం విడు దలకు ముందే మొత్తం 12 జ్యోతిర్లింగాలను సందర్శించాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. మా ఎపిక్ యాక్షన్ చిత్రం విడుదల కోసం మేము ఎదురు చూస్తున్నాము' అని అన్నారు. విష్ణు మంచు కన్నప్ప ఫస్ట్‌లుక్, టీజర్ అభిమాను లలో ఉత్సాహాన్ని నింపిన సంగతి తెలిసిందే. ది లార్డ్ ఆఫ్ ది రింగ్స్ వంటి ఇతిహాసాల స్ఫూర్తితో, ప్రముఖ హాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ షెల్డన్ చౌ చే న్యూజిలాం డ్‌లోని సుందరమైన ప్రకృతి దృశ్యాలలో చిత్రీకరించబడిన ఈ చిత్రం విజువల్ వండర్‌గా రాబోతోంది.

## 'బఘీర' సెకండ్ సింగిల్ లవ్ మెలోడీ



ఉగ్రమ్ ఫేమ్ రోరింగ్ స్టార్ శ్రీమురళి ఎక్సయిటింగ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బఘీర'తో అలరించబో తున్నారు. ప్రశాంత్ నీల్ ఈ చిత్రానికి కథ అందించారు. డాక్టర్ సూరి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ హొంబలే ఫిలింస్ బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ నిర్మించిన ఈ మూవీ అక్టోబర్ 31న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఫస్ట్ సింగిల్, ట్రైలర్ ఇప్పటికే సంచలనాన్ని సృష్టించాయి. ఇప్పుడు సెకండ్ సింగిల్- పరిచయమేలే రిలీజ్ చేశారు మేకర్స్. ఈ పాట శ్రీమురళి, రుక్మిణి వసంత్ ప్రేమకథని ప్రజెంట్ చేసింది. బి అజనీష్ లోక్‌నాథ్ స్వరపరి చిన ఈ హార్ట్ టచ్చింగ్ నెంబర్, రెండు పాత్రల మధ్య కెమిస్ట్రీని అందంగా చూపించింది.


## డిఫరెంట్ కాన్సెప్ట్‌తో 'జాతర'



ప్రస్తుతం కొత్త తరం ఇండస్ట్రీలోకి వచ్చి బాక్సాఫీస్ వద్ద మ్యాజిక్‌ను క్రియేట్ చేస్తున్నారు. మల్టీ టాలెంట్‌తో వస్తున్న యూత్ ఇండస్ట్రీలోకి కొత్త మేకింగ్, టేకింగ్‌ను తీసుకొస్తున్నారు. దర్శకత్వం, రచయిత, హీరోగా తమ తమ టాలెంట్‌లను చాటుకుంటున్న ఈ క్రమంలో 'జాతర' అనే చిత్రంతో మరో కొత్త టీం ఇండస్ట్రీలోకి రాబోతోంది. గల్లా మంజునాథ్ సమర్పణలో మూవీటెక్ ఎల్‌ఎల్‌సితో కలిసి రాధాకృష్ణ ప్రొడక్షన్ కంపెనీ పతాకంపై రాధాకృష్ణారెడ్డి, శివశంకర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. సతీష్ బాబు రాటకొండ నటిస్తూ, దర్శకత్వం వహించిన జాతర చిత్రానికి సంబంధించి ఇది వరకు రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకుంది. ఇంత వరకు ఎవ్వరూ టచ్ చేయని పాయింట్‌తో రగ్డ్‌గా, ఇంటెన్స్ డ్రామాతో జాతర చిత్రం రాబోతోంది. చిత్తూరు జిల్లా బ్యాక్ డ్రాప్‌లో జరిగే జాతర నేపథ్యంలో ఈ సినిమా నవంబర్ 8న థియేటర్లోకి రాబోతోంది.

## డిసెంబర్ 20న 'శారీ'

డిఫరెంట్ కంటెంట్‌లతో, నిజజీవిత సంఘటనల ఆధారంగా కొత్త వారితో ప్రయోగాలు చేయడంలో ముందుండే రామ్ గోపాల్ వర్మ లేటెస్ట్ థ్రిల్లర్ మూవీ 'శారీ'. ఆర్జీవీ డెన్ ద్వారా వెలుగు చూస్తున్న'టూ మచ్ లవ్ కెన్ బి స్కేరీ' అనే లాగ్ లైన్ తో పలు నిజజీవిత సంఘటనల మేళవింపుతో ఓ సైకలాజికల్ థ్రిల్లర్ గా రూపొందింది. ఈ చిత్రం గిరి కృష్ణకమల్ దర్శకత్వంలో రామ్‌గోపాల్ వర్మ - ఆర్వీ ప్రొడక్షన్స్ బ్యానర్లో ప్రముఖ బిజినెస్ మాన్ రవి వర్మ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇందులో భయానక ప్రేమికుడిగా సత్య యాదు నటిస్తూండగా, అమ్మాయి పాత్రలో ఆరాధ్య దేవి నటిస్తోంది. కాగా ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, హిందీ, తమిళ్ మరియు మలయాళ భాషల్లో డిసెంబర్ 20న విడుదల కానుంది. 'శారీ' చిత్రం ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో వెంకట సాయి ఫిలిమ్స్ ద్వారా తెలుగులో విడుదల చేయడానికి ప్రముఖ పంపిణీ దారుడు ముత్యాల రాందాస్ మంచి ఫాన్సీ రేట్ తో థియేట్రికల్ హక్కులు సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ - "ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా భయానకమైన రిలేషన్స్ కి తెరలు లేపుతుంది. సోషల్ మీడియా అనేది జనానికి మేలు చేయకపోగా 'యాంటీ సోషల్ మీడియా'గా మారుతోంది"అన్నారు.





## స్క్రీన్ మీద చూడని ఒక అద్భుతం కంగువ

స్టార్ హీరో సూర్య నటిస్తున్న మూవీ 'కంగువ'. ఈ చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కంగువ' సినిమాను హ్యూజ్ బడ్జెట్ తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాను నైజాం ఏరియాలో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేయబోతున్నారు. 'కంగువ' సినిమా నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. హైదరాబాద్‌లో ఈ సినిమా ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో సూర్య మాట్లాడుతూ - 'కంగువ'ను రిలీజ్ చేస్తున్న మైత్రీ వారికి, మాతో అసోసియేట్ అయిన యూవీ సంస్థకు అందరికీ థ్యాంక్స్. నా రక్తం మీ రక్తం వేరు కాదు. మనమంతా ఒక్కటే. నాపై మీరు చూపిస్తున్న ప్రేమకు కళ్లు చెమ్మగిల్లుతున్నాయి. నా సినిమా థియేట్రికల్ రిలీజ్ కు వచ్చి రెండేళ్లు దాటింది. అయినా సూర్య సన్నాఫ్ కృష్ణన్ సినిమా రీ రిలీజ్ అయినప్పుడు మీరు చూపించిన రెస్పాన్స్ కు ఎంతో భావోద్వేగానికి గురయ్యాను. నాపై చూపిస్తున్న ప్రేమకు కృతజ్ఞతగా మీకు గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలనే 'కంగువ' లాంటి గొప్ప సినిమా చేశాను. అందుకే రెండున్నరేళ్ల టైమ్ తీసుకుని మీరు ఇప్పటిదాకా స్క్రీన్ మీద చూడని ఒక అరుదైన మూవీని చేశాం. దర్శకుడు శివ వల్లే ఇది సాధ్యమైంది. ఆయన ఎంతో ప్యాషన్ తో 'కంగువ'ను తెరకెక్కించాడు. ఈ సినిమా షూటింగ్ ను ప్రతి రోజూ ఎంజాయ్ చేశాను. నా ఫ్రెండ్ రాక్ స్టార్ దేవికి, నా సినిమాటోగ్రాఫర్ వెట్రికి థ్యాంక్స్. 'కంగువ' లాంటి సినిమాలు చేసేందుకు దర్శకుడు రాజమౌళి స్ఫూర్తినిచ్చారు. ఆయన తన చిత్రాలతో మాకు దారి చూపించారు. కంగువ స్ట్రైట్ తెలుగు సినిమా. ఇండియన్ సినిమా. నవంబర్ 14న మన స్పెషల్ ఫిల్మ్ 'కంగువ' చూసేందుకు థియేటర్స్ కు వెళ్లండి. ఇది ఒక ఫైటర్ సినిమా కాదు ఒక వారియర్ మూవీ. తన వాళ్ల కోసం, తను నమ్మిన ధర్మం కోసం పోరాడే వారియర్ మూవీ. నా లైఫ్‌లో మీరు నా వారియర్స్. నా అభిమానులైన మీరు మీ జీవితాల్లో ఒక వారియర్ లా పోరాడి అనుకున్నది సాధించాలి, గొప్ప స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నా. బాలకృష్ణ అన్ స్టాపబుల్ షోలో పాల్గొనడం మర్చిపోలేని ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. ఆయన సమయపాలన, హార్డ్ వర్క్, ప్యాషన్ చూశాక అందుకే అంత గొప్ప స్థాయికి వెళ్లారనిపించింది. 27 ఏళ్ల నట ప్రయాణంలో నన్నెంతో ఆదరించారు. ట్రేడ్ లో ఒక మార్కెట్ ఇచ్చారు. ఇప్పుడు సినిమాను మరింత ముందుకు తీసుకెళ్లడం నా బాధ్యతగా భావించా. కంగువ లాంటి ప్రయత్నం చేశాను. నటుడిగా కమల్ హాసన్ ని చూసి ఇన్స్ పైర్ అవుతుంటా. మంచి సినిమాలు సమాజంలో ఎంతో మార్పు తీసుకొస్తాయి. నా కాక కాక సినిమా చూసి ఒకరు ఐపీఎస్ ఆఫీసర్ అయ్యారు. జైభీమ్ సినిమా తర్వాత తమిళనాడులో 3 లక్షల మందికి ఇంటి పట్టాలు వచ్చాయి. కంగువ కోసం ప్రతి రోజూ 3 వేల మంది వర్క్ చేశారు. ప్రతి ఒక్కరూ కష్టపడటం వల్లే ఇంత గొప్ప సినిమా తయారైంది అన్నారు.


## "క" లో ఒక కొత్త ప్రపంచాన్ని చూస్తారు - హీరో కిరణ్ అబ్బవరం

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా "క" ట్రైలర్ రిలీజైంది. ఈ ట్రైలర్ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ ఎలిమెంట్స్ తో ఆకట్టుకుంటోంది. ఈ సినిమాలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్ టైన్ మెంట్స్ తో బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో నిర్మిస్తున్నారు. 31న దీపావళి పండుగ సందర్భంగా తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ




అవుతోంది. తాజాగా "క" సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ -మా "క" సినిమా ట్రైలర్ రిలీజ్ కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. చాలా టైమ్ మీతో స్పెండ్ చేసే అవకాశం కలిగింది. నా ఫ్యాన్స్, మూవీ లవర్స్ ఈవెంట్‌కు రావడం హ్యాపీగా ఉంది. మీ అందరి సపోర్ట్ తోనే నేను ఈ స్టేజీ మీద ఉన్నాను. మిమ్మల్ని ఎంటర్ టైన్ చేసే సినిమాలు మరిన్ని చేస్తాను. నేను చాలా మొండివాడిని. ఇబ్బందులు వచ్చినా మంచి సినిమాలు చేయాలనే నా ప్రయత్నం ఆపను. కిరణ్ అబ్బవరం పని అయిపోయింది అన్నవాళ్లతోనే బాగా చేశాడు అనిపించుకుంటా. చాలా కొత్త కంటెంట్ తో "క" సినిమా చేశాను. నా సినిమాలు బాగా లేదు అని గతంలో చెప్పిన వాళ్లే ఫస్ట్ డే "క" సినిమా చూడాలని కోరుకుంటున్నా. మా సినిమాలో సీజీ వర్క్ కు చాలా ఇంపార్టెన్స్ ఉంది. మంచి క్వాలిటీతో ఆ వర్క్ చేసేందుకు మా డైరెక్టర్ సందీప్ ఈ ఈవెంట్ కు రాలేకపోయారు. మ్యూజిక్ చేసిన సామ్ సీఎస్ కి థ్యాంక్స్. మంచి మ్యూజిక్ ఇచ్చారు. "క" సినిమా ఇంత బాగా రావడానికి మెయిన్ రీజన్ మా ప్రొడ్యూసర్ చింతా గోపాలకృష్ణ రెడ్డి. ఆయన నాకు మా టీమ్ కు ఎంతో సపోర్ట్ ఇచ్చారు. మనం మంచి సినిమా చేశామంటూ ఎంకరేజ్ చేస్తున్నారు. తెలుగు ప్రేక్షకులకు నేనుప్రామిస్ చేస్తున్నా దీపావళి పండుగకు మీ ఫ్యామిలీతో కలిసి థియేటర్ కు వెళ్లండి, "క" సినిమా చూడండి. మిమ్మల్ని తప్పకుండా ఎంటర్ టైన్ చేస్తుంది అన్నారు..

## ఉప్పెన భామను అక్కడైనా ఆదరిస్తారా?



మెగా హీరో వైష్ణవ్ తేజ్‌తో కలిసి ఉప్పెన సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి శెట్టి. మొదటి సినిమాతోనే వంద కోట్ల వసూళ్లు దక్కించుకోవడంతో పాటు, ఒక్కసారిగా స్టార్‌డం దక్కించుకున్న అరుదైన హీరోయిన్స్ జాబితాలో ఈ అమ్మడు చేరింది. బేబమ్మ అంటూ తెలుగు ప్రేక్షకులు కృతి శెట్టిని నెత్తిన పెట్టుకున్నారు. తక్కువ సమయంలోనే అతి ఎక్కువ సినిమాల్లో నటించే అవకాశాలు ఈ అమ్మడికి దక్కినాయి. మొదటి రెండు మూడు సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో కృతి శెట్టి సినిమాల ఎంపిక విషయంలో అజాగ్రత్త వహించినట్లుగా ఉంది. అందుకే ఆ తర్వాత చేసిన సినిమాలన్నీ ఫ్లాప్‌గా మిగిలాయి. వరుసగా నాలుగు, అయిదు తెలుగు సినిమాలు ఫ్లాప్ అవ్వడంతో టాలీవుడ్ నుంచి ఆఫర్లు పూర్తిగా తగ్గి పోయాయి. ఒకానొక సమయంలో ఈ అమ్మడు ఇతర భాషల్లో అయినా ఆఫర్లు దక్కించుకునేనా, పూర్తిగా కెరీర్‌కి ఫుల్ స్టాప్ పడ్డట్లేనా అనుకుంటున్న సమయంలో అనూహ్యంగా మలయాళం, తమిళ్ నుంచి ఆఫర్లు వచ్చాయి. మలయాళంలో ఈ అమ్మడు చేసిన ఏఆర్‌ఎం సినిమా మంచి ఫలితాన్ని సొంతం చేసుకుంది. ప్రస్తుతం తమిళంలో ఒకటి కాదు రెండు కాదు ఏకంగా మూడు సినిమాలు చేస్తోంది. ఆ మూడు సినిమాలకు మూడు మంచి బజ్ ఉన్న సినిమాలే కావడంతో తమిళనాట ఈమెకు మంచి రోజులు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. కోలీవుడ్ లో ప్రస్తుతం చేస్తున్న మూడు సినిమాల్లో ఒకటి ప్రదీప్ రంగనాథ్ తో చేస్తున్న ఎల్‌ఐకే కాగా మరోటి జయం రవి హీరోగా నటిస్తున్న సినిమా ఒకటి. ఈ రెండు సినిమాలు మంచి క్రేజీ ప్రాజెక్ట్ లు అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అంతే కాకుండా మరో సినిమా సైతం కోలీవుడ్ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. మూడు సినిమాలకు మూడు హిట్ అయితే కచ్చితంగా కృతి శెట్టికి రాబోయే అయిదు సంవత్సరాలు బిజీగా ఉండే విధంగా ఆఫర్లు వస్తాయి. తమిళ్ లో ప్రస్తుతం చేస్తున్న సినిమాలు హిట్ అయితే ఏమైనా టాలీవుడ్ ఫిల్మ్ మేకర్స్ నుంచి మళ్ళీ పిలుపు వస్తుందేమో చూడాలి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.